V6 NEWS

www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# విశ్వంభర

అక్షరం సాక్షిగా..

శుక్రవారం
22-11-2024

సంపుటి : 01 | సంచిక : 200 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్



డా॥ కాచం సత్యనారాయణ
CMD

# సమాచార హక్కు... ఏదీ దిక్కు?

ప్రభుత్వ పాలనలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంపొందించడంతో పాటు ప్రజలకు ప్రశ్నించే తత్వాన్ని నేర్పింది సమాచార హక్కు చట్టం. వ్యవస్థను గాడిలో పెట్టేందుకు మార్గదర్శిగా నిలిచింది. గ్రామపంచాయతీ మొదలుకొని పార్లమెంట్ వరకు ఒక్క దరఖాస్తుతో కావాల్సిన సమాచారం పొందే హక్కును కల్పించింది. కానీ గొప్ప లక్ష్యంతో తీసుకువచ్చిన ఈ చట్టం ప్రభుత్వాలు, అధికారుల నిర్లక్ష్యం వల్ల నీరు గారిపోతోంది. తెలంగాణ ఏర్పడ్డాక గత బీఆర్ఎస్ ప్రభుత్వం అంతులేని నిర్లక్ష్యాన్నిప్రదర్శించింది.2017 సెప్టెంబరు 13న కమిషన్ ఏర్పాటు చేసిన తగినంతమంది కమిషనర్లను ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం చేసింది. ఏర్పాటైన కమిషన్ కూడా కేసుల పరిష్కారం నామమాత్రంగానే చేసింది. నాడు నియమించిన ఐదుగురు కమీషనర్లు కూడా 2023 ఫిబ్రవరి 24న పదవీ విరమణ చేయడంతో గత 21 నెలల నుంచి కమిషన్ ఖాళీగా ఉంది. తెలంగాణలో కొత్తగా ఏర్పడ్డ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కమిషనర్ల నియామకంలో జాప్యం చేస్తోంది. ఈవిషయంపై ఓ స్వచ్ఛంద పిల్ వేయంగా హైకోర్టు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో రేవంత్ ప్రభుత్వం ఈ ఏడాది జూన్ 12న ప్రభుత్వం మరోసారి నోటిఫికేషన్ ఇచ్చి.. జూన్ 29వ తేదీని ఆఖరు తేదీగా ప్రకటించింది. ఇది జరిగి ఐదు నెలలు దాటుతున్నా.. ఇప్పటివరకూ దరఖాస్తుల పరిశీలనే జరగలేదు. కమిషనర్లు లేకపోవడంతో వేల సంఖ్యలో ఫిర్యాదులు పరిష్కారానికి నోచుకోవడంలేదు. ఈనేపథ్యంలో తెలంగాణలో సమాచార హక్కు చట్టం తీరుతెన్నులపై విశ్వంభర ప్రత్యేక కథనం..

**21 నెలలుగా కమిషన్ ఖాళీ**

- పట్టించుకోని పాలకులు
- పేరుకుపోతున్న అప్పీళ్లు
- రాష్ట్రంలో ఆర్టీఐ చట్టానికి గ్రహణం



**(పోతుగంటి వెంకటరమణ)**

సామాన్య ప్రజలకు సాధికారత కల్పించేందుకు తీసుకొచ్చిన విప్లవాత్మక చట్టాల్లో సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ)-2005 కూడా ఒకటి. 'హమారాపైసా హమారా హిసాబ్' అంటూ రాజస్థాన్ లో పురుడు పోసుకున్న నినాదం మహోద్యమమై సమాచార హక్కు చట్టంగా రూపాంతరం చెంది ప్రస్తుతం దేశవ్యాప్తమైంది. పాలనలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంపొందించడంతో పాటు ప్రజలకు ప్రశ్నించే తత్వాన్ని నేర్పింది. వ్యవస్థను గాడిలో పెట్టేందుకు మార్గదర్శిగా నిలిచింది. గ్రామపంచాయతీ మొదలుకొని పార్లమెంట్ వరకు ఒక్క దరఖాస్తుతో కావాల్సిన సమాచారం పొందే హక్కును కల్పించింది.తమ హక్కులను కాపాడుకునేందుకు చాలా మంది అణగారిన వర్గాల

మిగతా12లో...



## ఇది ఏకత్వానికి ప్రతీక

- తెలుగునేలపై కోటిదీపోత్సవం ఆనందదాయకం
- ఇందులో పాల్గొనడం సంతోషంగా ఉంది
- రాష్ట్రపతి ద్రౌపదీముర్ము

2



# తిరిగి మన మూలాల్లోకి వెళ్దాం

**వేష, భాషలను, సంస్కృతిని కాపాడుకుందాం**


- ప్రకృతితో స్నేహపూర్వకంగా ఉండాలి
- కుటుంబ వ్యవస్థ హిందూ ధర్మానికి మూలం
- లోక్ మంథన్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు

**విశ్వంభర, హైదరాబాద్:** భారతీయులందరూ తిరిగి తమ మూలాల్లోకి వెళ్లాలని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు. మన భాష, మన వేషధారణ, మన సంస్కృతిని మరిచిపోయామని, తిరిగి ప్రతి ఒక్కరూ మన సంప్రదాయానికి రావాల్సిన అవసరం వుందని నొక్కి చెప్పారు. భారతీయ సనాతన ధర్మం ఎంతో గొప్పదని, మనతో పాటు జంతు జాలాలను కూడా బతికించుకునే సంస్కృతి మనదని కొనియాడారు. భాగ్యనగరం

మిగతా2లో...

## వికృతులను సరిచేసేది సంస్కృతే

- భిన్నత్వంలో ఏకత్వమే మన దేశ గొప్పదనం
- తెలంగాణ సర్వ సంస్కృతుల ఖజానా... సర్వ సంస్కృతుల నజరానా
- లోక్ మంథన్ కు తెలంగాణ వేదిక కావడం సంతోషదాయకం
- రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



2

## రాజకీయాలకు లోక్ మంథన్ అతీతం

- ఇది సంస్కృతికి సంబంధించినది
- ప్రారంభించనున్న రాష్ట్రపతి ముర్ము
- పాల్గొననున్న ఆర్ఎస్ఎస్ చీఫ్ భాగవత్
- ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పిలుపు



2

## వరంగా మారాల్సిన మూసీ శాపంగా మారకూడదు

**సీఎం రేవంత్‌రెడ్డి**



2

## లగచర్ల ఘటనపై రెండు వారాల్లో నివేదిక ఇవ్వండి

సీఎస్, డీజీపీలకు జాతీయ మానవహక్కుల కమిషన్ నోటీసులు



2

## డిసెంబర్ 9 నుంచి తెలంగాణ అసెంబ్లీ

- పలు చట్టాల ఆమోదానికి యోచన
- మంత్రివర్గ విస్తరణపైనా దృష్టి



2

## నెతన్యాహుపై ఐసీసీ అరెస్టు వారెంట్!

2

- గాజాలో యుద్ధ నేరాలకు పాల్పడినట్లు ఆరోపణ
- ఖండించిన ఇజ్రాయెల్ ప్రధాని

మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి

## 29న దీక్షా దివస్

**రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని కేటీఆర్ పిలుపు**

**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ఈ నెల 29వ తేదీన దీక్షాదివాస్ ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర సాధనలో అత్యంత కీలకమైన ఘట్టంగా దీక్షా దివస్ నిలుస్తుందన్నారు. 2009 నవంబర్ 29వ తేదీన కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతో మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి స్వరాష్ట్ర సాధనకు బలమైన పునాదులు

మిగతా2లో...







# నష్టాలతో ముగిసిన ఈక్విటీలు!

**భారీగా పతనమైన అదానీ గ్రూపు స్టాక్స్**

**ముంబయి:** గౌతం అదానీతోపాటు అదానీ గ్రూప్ సంస్థలపై అమెరికాలో కేసు నమోదు కావడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాలతో ముగిశాయి. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 421.80 పాయింట్లు (0.54 శాతం) నష్టపోయి 77,156.80 పాయింట్ల వద్ద స్థిర పడింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 76,802.73 – 77,711.11 పాయింట్ల మధ్య తచ్చాడింది. మరోవైపు ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 168.80 పాయింట్లు (0.72 శాతం) పతనమై 23,349.90 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్ 23,263.15 పాయింట్ల నుంచి 25,507.30 పాయింట్ల మధ్య సాగింది. ఇక అదానీ గ్రూప్ స్టాక్స్ భారీగా పతనం అయ్యాయి. అదానీ గ్రూప్ ఛైర్మన్

మిగతా2లో...

## అదానీకో న్యాయం.. ఆడబిడ్డకో న్యాయమా?

**ఎమ్మెల్సీ కవిత ట్వీట్**



2



## నేటి చికెన్ ధరలు

| ఫామ్ ధర | రిటైల్ |
|---|---|
| ₹ 105 | ₹ 127 |
| **స్కిన్** | **స్కిన్ లెస్** |
| ₹ 184 | ₹ 210 |

## పట్టణాల్లో పరిశ్రమలకు ప్రోత్సాహకాలు



- అండగా ఎంఎస్ఎమ్ఈ నూతన విధానం
- మంత్రి శ్రీధర్‌బాబు
- శంషాబాద్ ఏరోస్పేస్ పార్క్‌లో కర్మాగారం నిర్మాణానికి శంకుస్థాపన

2

## ఇది యుద్ధాల శకం కాదు..

గయానా పార్లమెంటులో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగం

2

## వరంగా మారాల్సిన మూసీ శాపంగా మారకూడదు

**విశ్వంభర, హైదరాబాద్:** నదులు కనుమరుగయ్యేలా చేస్తే మనిషి మనుగడే ప్రశ్నార్థకమవుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రజారోగ్యం, పటిష్ఠ ఆర్థిక పర్యావరణ కోణాల్లో ప్రపంచస్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చెందాల్సిన హైదరాబాద్‌కు మూసీ ఒక వరం కావాలి. కానీ శాపంగా మిగిలిపోకూడదని సీఎం సోషల్‌మీడియా వేదికగా స్పందించారు. మూసీ ప్రక్షాళన చేయాలన్నదే.. ప్రజా ప్రభుత్వ సంకల్పం అని ఆయన పేర్కొన్నారు. ఇది ఈ తరానికే కాదు.. భావితరాలకు మేలు చేసే నిర్ణయమని ఆ పోస్టులో పేర్కొన్నారు. ఈ నిర్ణయానికి అండగా నిలిచే ప్రతి వ్యక్తికి, వ్యవస్థకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మూసీ ప్రక్షాళన విషయంలో ప్రభుత్వం పట్టుదలగా ఉన్న నేపథ్యంలో విపక్షాలు, కొన్ని వర్గాల నుంచి భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. ఈ తరుణంలో సీఎం రేవంత్‌రెడ్డి సోషల్‌మీడియాలో తనదైన శైలిలో స్పందించారు.

## ఇది యుద్ధాల శకం కాదు..

**జార్జ్‌టౌన్:** గయానా పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ అక్కడి పార్లమెంటులో ప్రసంగించారు. భారత్- గయానాల మధ్య బలమైన బంధముందన్న ఆయన.. రెండు దేశాలూ ఒకే విధమైన ప్రజాస్వామ్య విలువలను పంచుకుంటాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల గురించి ప్రస్తావిస్తూ ఇది యుద్ధాల శకం కాదని ఉద్ఘాటించారు. ఇది ఘర్షణలకు సమయం కాదని, సంఘర్షణలను సృష్టించే వారిని గుర్తించే సమయమన్నారు. బుధవారం ఆ దేశాధ్యక్షుడు మహమ్మద్ ఇర్ఫాన్ అలీతో సమావేశమైన మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. రెండు దేశాల మధ్య 10 రంగాల్లో ఒప్పందాలు కుదిరాయి. హైడ్రో కార్బన్స్, డిజిటల్ పేమెంట్స్ వ్యవస్థలు, రక్షణ, వాణిజ్యం, ఇంధనం, ఫార్మా, వ్యవసాయం వంటి రంగాల్లో పరస్పరం సహకరించుకోవాలని నిర్ణయించాయి. భారత ప్రధాని గయానాలో పర్యటించడం 56ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి.

## డిసెంబర్ 9 నుంచి తెలంగాణ అసెంబ్లీ

**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలపై స్పష్టత వచ్చింది. డిసెంబర్ 9వ తేదీ నుంచి శాసనసభ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. సమావేశాల్లో పలు కీలక చట్టాల ఆమోదానికి రేవంత్ సర్కారు ప్లాన్ చేస్తోంది. ఆర్ఓఆర్ చట్టాన్ని ఆమోదించాలని చూస్తోంది. రైతు, కులగణన సర్వేపై కూడా సమావేశాల్లో చర్చించే అవకాశం కనిపిస్తోంది. అసెంబ్లీ సమావేశాలతో పాటు మంత్రివర్గ విస్తరణ మీద కూడా ప్రభుత్వం ఫోకస్ పెట్టిందని తెలుస్తోంది.

**త్వరలో సర్పంచ్ ఎన్నికలు**

డిసెంబర్ 7వ తేదీతో రేవంత్ సర్కార్ ఏడాది కాలం పూర్తి చేసుకోనుంది. దీంతో మంత్రివర్గ విస్తరణ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిసింది. అయితే మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల తర్వాతే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని వినిపిస్తోంది. కానీ ఆలోపే మంత్రివర్గాన్ని విస్తరించేందుకు కసరత్తు జరుగుతోందని కూడా సమాచారం అందుతోంది. మరోవైపు పంచాయతీ ఎన్నికలపై కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తోందని తెలుస్తోంది. త్వరలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తున్నట్లు సమచారం.

**పెన్షన్ పెంపుపై నిర్ణయం..**

పంచాయతీ ఎన్నికలకు ముందే ఆసరా పెన్షన్, రైతు భరోసా పథకం కింద ఇచ్చే మొత్తాన్ని పెంచేందుకు సర్కారు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఎన్నికలకుముందు పెన్షన్, రైతు భరోసాను పెంచితే ప్రభుత్వానికి మంచి పేరుతో పాటు పార్టీకి ఉపయోగం ఉంటుందని భావిస్తున్నారట. అసెంబ్లీ సమావేశాలు, పంచాయతీ ఎన్నికల మీద దృష్టి పెట్టిన సీఎం రేవంత్.. ఇంకోవైపు ప్రతిపక్షాలను కూడా టార్గెట్ చేయాలని అనుకుంటున్నట్లు వినికిడి. ఇందులో భాగంగానే కొండపోచమ్మ సాగర్ దగ్గరలోని మాజీ మంత్రి హరీశ్ రావు ఫామ్‌హౌస్‌పై విచారణ జరిపించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

## నెతన్యాహుపై ఐసీసీ అరెస్టు వారెంట్!

**జెరూసలెం:** ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహుపై ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు అరెస్టు వారెంట్ జారీ చేసింది. ఆయనతోపాటు మాజీ రక్షణశాఖ మంత్రి యోఆవ్ గల్లాంట్‌పైనా ఇవి జారీ అయ్యాయి. గాజాలో యుద్ధ నేరాలు, మానవత్వానికి వ్యతిరేక చర్యల ఆరోపణలపై.. ఈ ఇద్దరిపై ఐసీసీ అరెస్టు వారెంట్ జారీ చేసింది.ప్రధాని నెతన్యాహుతోపాటు మాజీ మంత్రి గల్లాంట్‌లు.. గాజాలో హత్యలు, హింస, అమానవీయ చర్యలతోపాటు ఆకలిచావుల వంటి యుద్ధ నేరాలకు పాల్పడినట్లు ఐసీసీ ఆరోపించింది. అక్కడి పౌరులకు ఆహారం, నీరు, ఔషధాల సరఫరాపై ఆంక్షలు విధించారని పేర్కొంది. తద్వారా మానవ సంక్షోభం తీవ్రమవడంతోపాటు మరణాలకు దారితీసిందని తెలిపింది. ఎంతోమంది చిన్నారులు బాధితులుగా మారారని, అక్కడి పౌరులను లక్ష్యంగా చేసుకున్నారనేందుకు తగినన్ని ఆధారాలు గుర్తించామని ఐసీసీ తెలిపింది.

**ఖండించిన నెతన్యాహు**

తనపై ఐసీసీ అరెస్టు వారెంటు జారీ చేయడాన్ని నెతన్యాహు ఖండించారు. అవి అసంబద్ధమైన, తప్పుడు చర్యలని, వాటిని తిరస్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. గాజాలో ఇజ్రాయెల్ యుద్ధం చేస్తోంది తప్ప మరేమీ లేదన్నారు.

## ఇది ఏకత్వానికి ప్రతీక

**విశ్వంభర, హైదరాబాద్:** అందరూ ఒక్కటై దీపాలు వెలిగించడం ఏకత్వాన్ని సూచిస్తుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. హైదరాబాద్‌లో అత్యంత వైభవంగా జరుగుతున్న కోటిదీపోత్సవానికి గురువారం ఆమె విశిష్ట అతిథిగా హాజరై ప్రసంగించారు. దీపాలతో ప్రతి కార్యక్రమాన్ని ప్రారంభించడం మన సంప్రదాయమని పేర్కొన్నారు. కోటి దీపోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కార్తీక మాసంలో అందరూ శివున్ని కొలుస్తారన్నారు. అసత్యంపై సత్యం గెలిచిన పండగ ఇది అని.. తెలుగు నేలపై కార్తీక మాసం వేళ కోటి దీపోత్సవం చేయడం ఎంతో ఆనందమని హర్షం వ్యక్తం చేశారు. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ కళ్యాణం, పూరీ జగన్నాథుని పూజలో పాల్గొనడం తన అదృష్టమని రాష్ట్రపతి స్పష్టం చేశారు.అంతకు ముందు కోటి దీపోత్సవానికి విశిష్ట అతిథిగా హాజరైన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొన్నారు. వారితో పాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రి సీతక్క కోటి దీపోత్సవంలో పాల్గొన్నారు. కోటి దీపోత్సవ వేడుకలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దీప ప్రజ్వలన చేశారు. కోటి దీపోత్సవంలో పూరీ జగన్నాథునికి రాష్ట్రపతి ముర్ము ప్రత్యేక పూజలు చేశారు. యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామికి రాష్ట్రపతి పట్టువస్త్రాలు సమర్పించారు. తొలి కార్తీక దీపాన్ని రాష్ట్రపతి వెలిగించారు.

## 29న దీక్షా దివస్

(మొదటి పేజీ తరువాయి)

వేసిందని తెలిపారు. ఈ దీక్ష యావత్ భారతదేశ రాజకీయ వ్యవస్థను కదిలించిందని, తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం స్వయంగా ప్రకటన చేసేలా చేసిందన్నారు. దశాబ్దాల తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చిందని చెప్పారు. కాగా ఈ నెల 29న కరీంనగర్‌లో జరిగే దీక్షా దివస్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొననున్నారు.

# తిరిగి మన మూలాల్లోకి వెళ్దాం





(మొదటి పేజీ తరువాయి)

వేదికగా నాలుగు రోజుల పాటు శిల్పారామంలో జరగనున్న లోకమంథన్ భాగ్యనగర్ -2024 ఎగ్జిబిషన్‌ను వెంకయ్యనాయుడు గురువారం ప్రారంభించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**మాతృభాష తర్వాతే ఏ భాషైనా..**

ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ... పాశ్చాత్యులు భారతీయుల మనస్సులను కూడా దోచుకెళ్లారని, అందుకే ఇప్పుడు మనలో మార్పులు వచ్చాయని, మన సంస్కృతిని, మన భాషను, మన సాహిత్యాన్ని, మన సంగీతాన్ని, మన మాటలను, మన వాయిద్యాలను మరిచిపోయి, ఇంగ్లిష్ వైపు వెళ్లిపోయామన్నారు. తిరిగి భారతీయ మూలాలకు వెళ్లి, భారతీయ భాషలను ప్రోత్సహించాలని, ముందుకు మాతృభాష వైపు మళ్లాలని, ఆ తర్వాత ఏ భాష వైపు అయినా మళ్లాలన్నారు. తాము ఏ భాషకీ వ్యతిరేకం కాదని, కానీ.. అసలు భాషైన అమ్మ భాషను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. భాగ్యనగరం వేదికగా జరుగుతున్న లోకమంథన్ కార్యక్రమానికి హైదరాబాద్ వాసులు, చుట్టుపక్కల జిల్లాల వాసులందరూ తరలివచ్చి, మన మూలాలను తెలుసుకోవాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్, మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ కూడా మాతృభాషలోనే చదువుకున్నారని, స్వయంగా తాను కూడా ఓ వీధి బడిలో చదువుకున్నానని వెంకయ్య నాయుడు తెలిపారు. అలాగే ప్రధాని నరేంద్ర మోదీ తన చదువుకునే సమయంలో కాన్వెంట్ మోహమే చూడలేదని, అయినా గొప్ప వ్యక్తి అయ్యారన్నారు. తాను ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించినా సరే... తన వేషధారణలో మార్పు చేయలేదని ప్రకటించారు. అందుకే మన మాతృభాషను, మన సంస్కృతిని ఆచరించడంలో, హిందువునని ప్రకటించడంలో, మన మన ప్రాంతం చెప్పే సమయంలో సిగ్గు పడొద్దని, అత్యంత గర్వంగా ప్రకటించుకోవాలని సూచించారు.మనకు పురాతనంగా వస్తున్న సంప్రదాయాలను ఆచరించాలని అన్నారు.

**ప్రకృతి..సంస్కృతితోనే జీవితాలు బాగుంటాయి**

ప్రకృతితో అందరూ స్నేహపూర్వకంగా వుండాలని, సంస్కృతిని కూడా ఆచరిస్తూ పోతే... అందరి జీవితాలు బాగుంటాయన్నారు. చిన్నతనం నుంచే పిల్లలను కష్టపడే తత్వం నేర్పించాలని, శారీరక శ్రమ చేయాలన్నారు. యోగ ద్వారా యోగ్యులవుతారని అన్నారు. యువకులందరూ శారీరకంగా బలిష్ఠంగా వుంటేనే మానసికంగా దృఢంగా వుంటారన్నారు. హిందూ సంప్రదాయానికి కుటుంబ వ్యవస్థే కీలకమని వెంకయ్యనాయుడు అన్నారు. కుటుంబ వ్యవస్థను పటిష్ఠంగా వుంచుకోవాలన్నారు. కుటుంబంలో వుండే పెద్దవారితో సమయం గడపాలని సూచించారు. కుటుంబ వ్యవస్థ భారతీయతకే ప్రత్యేకత అని, అప్పుడే ప్రపంచానికి ఆదర్శంగా ఉంటామని వెంకయ్య నాయుడు అన్నారు.

# వికృతులను సరిచేసేది సంస్కృతే

**విశ్వంభర, హైదరాబాద్:** సమాజంలో నేడు వ్యాప్తి చెందుతున్న వికృతులకు సంస్కృతి, జీవన విధానం ధ్వంసం కావడమే మూల కారణమని తెలంగాణ సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సంస్కృతి అంటే ఓ జీవన విధానమని, కానీ.. అది నేడు ధ్వంసమైందన్నారు. అయితే... వీటిని సైన్స్ అస్సలు కాపాడలేదని, సంస్కృతే సమాజాన్ని కాపాడుతుందని స్పష్టం చేశారు. మనమందరమూ తిరిగి నైతిక విలువలను, సంస్కృతిని, సంప్రదాయాలను తిరిగి సంపాదించుకోవాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ వేదికగా నాలుగు రోజుల పాటు శిల్పారామంలో జరగనున్న లోకమంథన్ -2024 ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ... భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ గొప్పతనమని , దీనిని భావితరాలకు అందించాలన్నారు. దీనికి తగ్గట్టుగా లోకమంథన్ పనిచేస్తోందని ప్రశంసించారు. దేశంలో ఆచార సంప్రదాయాలు, కళారూపాలు, యాసలు భిన్నంగా వున్నా... వీటన్నింటిలో ఉండే సూత్రం మాత్రం భారతీయ ఏకాత్మతా భావమని వివరించారు. తెలంగాణకు సుసంపన్న చరిత్ర, సంస్కృతి ఉన్నాయని, ఇక్కడ కళలు, శిల్పసంపదలు కూడా ఉన్నాయన్నారు. వీటన్నింటితో పాటు జైన, బౌద్ధ మతాలు కూడా విలసిల్లాయన్నారు. తెలంగాణ సర్వ సంస్కృతుల ఖజానా అని, సర్వ సంస్కృతుల నజారానా, ఉత్తర దక్షిణ సంస్కృతుల సంగమ స్థలం అని అభివర్ణించారు. హైదరాబాద్ లో భిన్నత్వంలో ఏకత్వం వుంటుందని, అందరూ కలిసి జీవిస్తారని తెలిపారు. వివిధ ప్రాంతాల పర్వదినాలను కూడా ఇక్కడ నిర్వహిస్తామని తెలిపారు. ఇలా భారతీయ ఏకత్వ సూత్రాన్ని పంచడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. మరోవైపు భరతనాట్యం, కూచిపూడి, పేరిణి, యక్షగానం, మోహినీ అట్టం లాంటి నాట్య కళలను కూడా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.వీటితో పాటు జానపద, గిరిజన, శాస్త్రీయ సంగీతం, హైదరాబాద్ దక్కనీ కళారూపాలను కూడా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. వీటి ద్వారా భారతీయ సంస్కృతి విశిష్టతను చాటి చెబుతున్నామని పేర్కొన్నారు. ఇంత మంది కళాకారులను, కళారూపాలను, వివిధ సంస్కృతులను, సంప్రదాయాలను ఒకచోట చేర్చి, లోక్ మంథన్ జరుగుతోందన్నారు. ఇందుకు తెలంగాణ రాష్ట్రం వేదిక కావడం తమకు ఎంతో ఆనందంగా ఉందని మంత్రి జూపల్లి తెలిపారు.

# నష్టాలతో ముగిసిన ఈక్విటీలు!

(మొదటి పేజీ తరువాయి)

గౌతం అదానీ, గ్రూప్ ఇతర ఎగ్జిక్యూటివ్‌లు భారతీయ అధికారులకు 250 మిలియన్ డాలర్ల ముడుపులు ఇచ్చారని ఆరోపిస్తూ అమెరికా కోర్టులో కేసు నమోదైంది. దీంతో నిఫ్టీ-50లో 37 స్టాక్స్ నష్టాలతో ముగిశాయి. అదానీ ఎంటర్ ప్రైజెస్, అదానీ పోర్ట్స్, ఎస్బీఐ లైఫ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ), ఎన్టీపీసీ స్టాక్స్ 23.44 శాతం వరకూ నష్టపోయాయి. మరోవైపు, పవర్ గ్రిడ్, అల్ట్రాటెక్ సిమెంట్, హిందాల్కో, అపోలో హాస్పిటల్స్, గ్రాసిమ్ తదితర 13 స్టాక్స్ 3.25 శాతం వరకు లాభ పడ్డాయి. బ్రాడర్ మార్కెట్లు – నిఫ్టీ స్మాల్ క్యాప్-100 0.30 శాతం, నిఫ్టీ మిడ్ క్యాప్ -100 0.46 శాతం నష్టాలతో ముగిశాయి. ఐటీ, రియాల్టీ, ప్రైవేట్ బ్యాంకు మినహా నిఫ్టీలోని అన్ని సెక్టార్ ఇండెక్సులు నష్టాలతో ముగిశాయి. నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంకు, నిఫ్టీ మీడియా, నిఫ్టీ మెటల్ సెక్టార్లు రెండు శాతానికి పైగా నష్టపోయాయి. బీఎస్ఈ-30లోని అదానీ పోర్ట్స్, ఎస్బీఐ, ఎన్టీపీసీ, ఐటీసీ సహా 20 స్టాక్స్ నష్టాలతో ముగిశాయి. డీ-మార్ట్, టాటా కన్జూమర్ ప్రొడక్ట్స్, ఏషియన్ పెయింట్స్, ఇంద్రప్రస్థ గ్యాస్, బంధన్ బ్యాంకు, ఇండస్‌ఇండ్ బ్యాంకు స్టాక్స్ 52 వారాల దిగువకు పడిపోయాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు మరో దఫా అమ్మకాలకు దిగడం కూడా దేశీయ స్టాక్ మార్కెట్ల పతనానికి కారణం అని చెబుతున్నారు.

**గౌతం అదానీపై ఇవీ అమెరికా కోర్టు అభియోగాలు..!**

తన సౌర విద్యుత్ ప్రాజెక్టులను ఆమోదించేందుకు గౌతం అదానీ సారథ్యంలోని అదానీ గ్రూప్ సంస్థల ఎగ్జిక్యూటివ్‌లు భారత్ లోని రాష్ట్రాల అధికారులకు ముడుపులు ఇవ్వజూపారని ఆరోపణలు వచ్చాయి. గౌతం అదానీ, ఆయన మేనల్లుడు సాగర్ అదానీ సహా మరో ఏడుగురు అదానీ గ్రూప్ ఎగ్జిక్యూటివ్‌లు వివిధ రాష్ట్రాల అధికారులకు సుమారు రూ.2,200 కోట్లు (265 మిలియన్ డాలర్లు) లంచాలు ఇవ్వజూపారని అమెరికా కోర్టులో కేసు నమోదైంది. వివిధ రాష్ట్రాల్లో గుర్తు తెలియని అధికారులకు ముడుపులు ఇవ్వజూపారని ఆరోపణలు ఉన్నాయి. ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్ర ప్రభుత్వాలకు అత్యంత ఖర్చుతో కూడుకున్న సౌర విద్యుత్ అంటగట్టేందుకు అదానీ గ్రూప్ ప్రతినిధులు ప్రయత్నించారని యూఎస్‌లో దాఖలైన కేసు అభియోగాలు. 20 ఏండ్లలో 200 కోట్ల డాలర్ల లాభాలు గడించాలని అదానీ గ్రూప్ లక్ష్యంగా పెట్టుకున్నదని అభియోగాల సారాంశం. సోలార్ సెల్ అండ్ మాడ్యులర్ ప్లాంట్ల నుంచి స్థానికంగా తయారయ్యే 8,000 మెగావాట్ల విద్యుత్ కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్, ఒడిశా ప్రభుత్వాలను కోరింది అదానీ గ్రూప్. 2021లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 7000 మెగావాట్ల విద్యుత్ కొనుగోలుకు ఒప్పందం కుదుర్చుకుంటే, ఒడిశా 500 మెగావాట్ల విద్యుత్ కొనుగోలుకు ఒప్పందం కుదుర్చుకున్నది. ఈ రెండు రాష్ట్రాలతోపాటు తమిళనాడు, ఛత్తీస్ గఢ్ ప్రభుత్వాలతోనూ 2021 జూన్ నుంచి 2021 డిసెంబర్ మధ్య సౌర విద్యుత్ కొనుగోళ్లకు ఒప్పందాలు కుదిరాయి. అలాగే ఢిల్లీ కేంద్రంగా పని చేస్తున్న అజూర్ పవర్ మీద అభియోగాలు నమోదయ్యాయి. అమెరికాలోని న్యూయార్క్ కోర్టులో యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్, యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ వేర్వేరుగా కేసులు నమోదు చేశాయి.

## అదానీకో న్యాయం.. ఆడబిడ్డకో న్యాయమా?

**విశ్వంభర, హైదరాబాద్ :** అదానీ వ్యవహారంపై బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవిత సంచలన ట్వీట్ చేశారు. బీజేపీ, ప్రధాని మోదీపై కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. జైలు నుంచి విడుదల అయ్యాక తొలిసారి కవిత రాజకీయ వ్యాఖ్యలు చేశారు. ఎన్ని సార్లు ఎన్ని ఆరోపణలు వచ్చినా ప్రధాని అదానీ వైపేనా..? అని కవిత ప్రశ్నించారు. అఖండ భారతంలో అదానికో న్యాయం.. ఆడబిడ్డకో న్యాయమా అని ప్రశ్నించారు కవిత. ఆధారాలు లేకున్నా ఆడబిడ్డను కాబట్టి అరెస్ట్ చేయడం ఈజీ. ఆధారాలు ఉన్నా అదానీని అరెస్ట్ చేయడం మాత్రం కష్టమా అని కవిత ప్రధానిని ప్రశ్నించారు.

## వ్యవసాయ రంగం బలోపేతానికి ఆదర్శ రైతుల నియామకం

**సానుకూలంగా స్పందించిన మంత్రి**

**విశ్వంభర, హైదరాబాద్:** రాష్ట్రంలో రైతాంగం ప్రయోజనాల దృష్ట్యా ఇప్పటికే విత్తన చట్టం, గూడ్స్ అండ్ సర్వీసు టాక్స్ - జీఎస్టీ అంశాలు కేంద్రం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సచివాలయంలో వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ కమిటీ ఛైర్మన్ ఎం.కోదండరెడ్డి, సభ్యులు మంత్రిని కలిశారు. కీలక వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా గ్రామాల్లో ఆదర్శ రైతుల నియామకం అంశం పరిశీలించాలని కోదండరెడ్డి మంత్రి తుమ్మల వద్ద ప్రస్తావించారు. అనూహ్య వాతావరణ మార్పులతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో కూలీల కొరత నేపథ్యంలో వ్యవసాయ పనుల కోసం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అనుసంధానం చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, యాంత్రీకరణ పథకం త్వరలో పునరుద్ధరించేందుకు ప్రభుత్వం, వ్యవసాయ శాఖ చర్యలు తీసుకుంటుందని, యంత్రాలు, పనిముట్లపై జీఎస్టీ ఎత్తివేసేలా కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించాలని సూచించారు. ఆయా అంశాలపై మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ విషయాలన్నింటిపై కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి ఓ కీలక నిర్ణయం తీసుకుంటామని కోదండరెడ్డి బృందానికి మంత్రి హామీ ఇచ్చారు.

## రాజకీయాలకు లోక్ మంథన్ అతీతం

**విశ్వంభర, హైదరాబాద్:** భాగ్యనగర్ వేదికగా నాలుగు రోజుల పాటు జరగనున్న లోక్ మంథన్ రాజకీయాలకు అతీతంగా జరుగుతోందని ఆహ్వాన కమిటీ ఛైర్మన్ , కేంద్ర మంత్రి,కిషన్ రెడ్డి తెలిపారు. ఇది భారతీయ సంస్కృతికి సంబంధించిన కార్యక్రమమని, దేశానికి ఉపయోగపడేదని అన్నారు. లోక్‌మంథన్ కార్యక్రమాన్ని శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభిస్తారని ప్రకటించారు. అలాగే మూడు రోజుల పాటు ఆర్ఎస్ఎస్ సరసంఘచాలక్ మోహన్ భాగవత్ కూడా పాల్గొంటారని, కుటుంబ వ్యవస్థ, దాని ప్రాధాన్యత, సామాజిక సమరసత, స్వదేశీ తదితర అంశాలపై వారు మార్గదర్శనం చేస్తారని తెలిపారు.లోక్ మంథన్ భాగ్యనగర్ 2024 ఎగ్జిబిషన్ కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో ఎవ్వరు కూడా ప్లాస్టిక్ వస్తువులను వాడొద్దని పిలుపునిచ్చారు. ఈ లోక్ మంథన్ కార్యక్రమానికి ప్రజలందరూ విచ్చేయాలని పిలుపునిచ్చారు. ఇందులో దేశ వ్యాప్తంగా ఉన్న ప్రముఖం కళాకారులు, మేధావులు, ఆలోచనాపరులు, పద్మ అవార్డు గ్రహీతలు పాల్గొంటారని తెలిపారు. 2,500 మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ముగింపు కార్యక్రమంలో కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, గజేంద్ర సింగ్ షెకావత్ పాల్గొంటారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

## లగచర్ల ఘటనపై రెండు వారాల్లో నివేదిక ఇవ్వండి

**విశ్వంభర, హైదరాబాద్:** లగచర్ల ఘటనపై రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ సీఎస్, డీజీపీకి ఎన్‌హెచ్ఆర్సీ నోటీసులు జారీ చేసింది. పరిశీలన కోసం లగచర్లకు బృందాన్ని పంపాలని నిర్ణయించింది. ఔషధ(ఫార్మా) పరిశ్రమల ఏర్పాటుకు స్థలసేకరణ నిమిత్తం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో నిర్వహించ తలపెట్టిన గ్రామసభ రణరంగాన్ని తలపించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో జరిగిన ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. ఏకంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ(కడా) ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డిలపై ఆయా గ్రామాల రైతులు కర్రలు, రాళ్లతో దాడులకు యత్నించారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ త్రుటిలో తప్పించుకోగా కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. ఆయనను తప్పించేందుకు యత్నించిన డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డిపైనా దాడి జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఆర్నెళ్ల కిందట దుద్యాల మండల పరిధిలో ఔషధ పరిశ్రమల స్థాపనకు శ్రీకారం చుట్టింది. రెవెన్యూ అధికారుల సర్వేలో మొత్తం 1,314.21 ఎకరాల భూమి అవసరమవుతుందని తేల్చారు. హకీంపేట గ్రామంలో పట్టా భూములు 366.34 ఎకరాలు, పోలెపల్లిలో 130.21, లగచర్లలో 156.05 ఎకరాలు కలిపి మొత్తం 676.25 ఎకరాలు సేకరించాలని నిర్ణయించారు. మిగతా 637.36 ఎకరాలు ఎసైన్డ్ భూములుగా గుర్తించారు.

## పట్టణాల్లో పరిశ్రమలకు ప్రోత్సాహకాలు

**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థల (ఎంఎస్ఎంఈ) నూతన విధానం ద్వారా ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాల్లో ఏర్పాటు చేసే పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందిస్తామని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. శంషాబాద్ ఏరోస్పేస్ పార్క్‌లో రఘువంశీ ఏరోస్పేస్ సంస్థ కొత్త కర్మాగారం నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రూ.300 కోట్ల వ్యయంతో 2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మితమయ్యే ఈ పరిశ్రమ.. రానున్న మూడేళ్లలో 1200 మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తుందన్నారు. రఘువంశీ ఏరోస్పేస్‌కు సంబంధించిన ఆర్డర్లకు రూ.2 వేల కోట్ల విలువైన పరికరాలు ఈ నూతన విధానంలో ఉత్పత్తి అవుతాయని మంత్రి తెలిపారు. ఎయిర్ బస్, బోయింగ్‌తోపాటు పలు ప్రముఖ విమాన ఇంజిన్ల తయారీ సంస్థలకు రఘువంశీ కీలకమైన విడిభాగాలను సరఫరా చేయడం అభినందనీయమన్నారు. 2002లో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమగా ప్రారంభమైన రఘువంశీ ఏరోస్పేస్.. క్రమంగా ముఖ్యమైన పరికరాలు సరఫరా చేసే సంస్థగా ఎదిగి ఏరోస్పేస్ రంగంలో రాష్ట్ర ప్రతిష్ఠను ఇనుమడింపచేసిందని మంత్రి శ్రీధర్‌బాబు ప్రశంసించారు. డీఆర్డీఓ, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ, హిందుస్థాన్ ఏరోనాటిక్స్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్ లాంటి ప్రభుత్వరంగ సంస్థలకు పరికరాలు, విడిభాగాలను అందజేస్తోందన్నారు. ఈ ఏరోస్పేస్ సంస్థలకు రకరకాల విడిభాగాలను అందించే 1500 సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్నాయని ఆయన చెప్పారు.

# విశాఖలో 7 రెట్లు పెరిగిన వాయు కాలుష్యం

### డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**విశ్వంభర, అమరావతి:** విశాఖ తీరంలో వాయు కాలుష్య స్థాయి 7 రెట్లు పెరిగిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. విశాఖ తీరంలో వాయు కాలుష్యంపై శాసన మండలిలో ప్రశ్నోత్తరాలు నిర్వహించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమాధానమిచ్చారు. వాయు కాలుష్యం జరగకుండా పరిస్థితి మెరుగుకు చర్యలు చేపట్టామన్నారు. పారిశ్రామిక వృద్ధికి ప్రోత్సాహమందిస్తున్నట్లు చెప్పారు. విశాఖలో భారీ పెట్టుబడుల ఆకర్షణపై ప్రభుత్వం దృష్టి సారించిందని పేర్కొన్నారు.

"పర్యావరణ క్షీణత, కాలుష్య ప్రభావం తగ్గించేందుకు చర్యలు చేపట్టాం. దీనిపై పీసీబీ అధ్యయనం చేస్తోంది. 2025 జనవరిలో ఈ నివేదిక వస్తుంది. అది రాగానే విశాఖలో తగిన కార్యాచరణ చేపడతాం. గ్రీన్ ఎనర్జీని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. కంప్రెస్డ్ బయోగ్యాస్ వినియోగంతో కాలుష్యం తగ్గిస్తాం. థర్మల్ పవర్ ప్రాజెక్టుల ఫ్లైయాష్ కూడా పొల్యూషన్‌కు కారణం. సిమెంట్ తయారీకి ఫ్లైయాష్ వాడి దీన్ని కట్టడి చేస్తాం. విశాఖ, గుంటూరులో ఘన వ్యర్థాలతో విద్యుత్ తయారీ చేపడుతున్నాం. దీన్ని ఇతర ప్రాంతాలకు విస్తరిస్తాం. ఎన్జీవోల భాగస్వామ్యంతో కాలుష్య నివారణకు చర్యలు చేపడతాం. డిసెంబర్‌లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తాం. విశాఖలో కాలుష్య నివారణ చర్యలపై సమీక్షించి తగు చర్యలు తీసుకుంటాం" అని పవన్ కల్యాణ్ చెప్పారు.

**విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదు: పవన్**

విశాఖ స్టీల్‌ప్లాంట్ అంశంపై అసెంబ్లీలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడారు. ప్రైవేటీకరణ చేయబోమని స్పష్టంగా చెబుతున్నామన్నారు. ప్రైవేటీకరణ వద్దని కేంద్రమంత్రిని కలిసి కోరినట్లు చెప్పారు. గతంలో డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ప్రైవేటీకరిస్తామంటే తామే ఆపామని పేర్కొన్నారు.

# మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించడమే లక్ష్యం

### - క్లాసిక్ మిసెస్ ఆసియా ఇంటర్నేషనల్ 2024 కిరీటం కైవసం చేసుకున్న డా.విజయ శారద రెడ్డి




**విశ్వంభర, హైదరాబాద్ :** అపరిమితమైన శక్తి సామర్థ్యాలు ఉండి కూడా తాము బలహీనులము అని భావిస్తూ ఇంటికే పరిమితమవుతున్న మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించడం లక్ష్యంగా తాను ముందుకు సాగుతున్నానని ఆరుపదుల వయసులో మిస్సెస్ ఇంటర్నేషనల్ పేజెంట్ టైటిల్ను కైవసం చేసుకున్న విద్యావేత్త డాక్టర్ విజయ శారదా రెడ్డి అన్నారు.

బ్యాంకాక్‌లో జరిగిన మిస్సెస్ ఏషియా ఇంటర్నేషనల్ 2024 పోటీల్లో క్లాసిక్ మిసెస్ ఆసియా ఇంటర్నేషనల్ కిరీటం కైవసం చేసుకున్న సందర్భంగా బంజారాహిల్స్ లోని ప్రసాద్ లాబ్స్‌లో ప్రత్యేక మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేము మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లోని చిరు గ్రామంలో జన్మించిన తనకు డిగ్రీ రెండవ సంవత్సరం వివాహం జరిగిందన్నారు. భర్త ప్రోత్సాహంతో ఉన్నత విద్యను పూర్తి చేసి విద్య ద్వారానే విజ్ఞానం లభిస్తుందని బలంగా నమ్మి విద్యాసంస్థలను నెలకొల్పినట్లు చెప్పారు. అనంతరం వయస్సు కేవలం శరీరానికే మనసు కాదని ప్రతి మహిళకు వివరించే లక్ష్యంతో ఆరుపదల వయసులో అందాల పోటీలకు సిద్ధమైనట్లు చెప్పారు. భర్త కుమారులు కోడలు సైతం తన నిర్ణయాన్ని సమర్థించి ప్రోత్సహించడంతో అంతర్జాతీయ వేదికపై టైటిల్ను కైవసం చేసుకున్నట్లు చెప్పారు. ఇది కేవలం తన కోసం చేసింది కాదని చిన్న చిన్న కారణాలతో ఇంటికి పరిమితం అవుతున్న మహిళలలో అంతర్లీనంగా ఉన్న శక్తిని ప్రేరేపించే లక్ష్యంతో చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి మహిళ తనకు నచ్చిన రంగంలో అద్భుతంగా రాణించి కుటుంబానికి దేశానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు.

# సార్వత్రిక ఇమ్యూనైజేషన్‌పై శిక్షణ




**విశ్వంభర, ఉమ్మడి వరంగల్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు వరంగల్ అధ్యక్షతలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం మీటింగ్ హాల్లో నేడు వరంగల్, హనుమకొండ జిల్లాల వైద్యాధికారులకు, సూపర్వైజర్లకు, సవరించిన సార్వత్రిక ఇమినైజేషన్ పై శిక్షణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమములో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ నూతనంగా సవరించిన రొటీన్ ఇమినైజేషన్ లో వ్యాక్సిన్ ఇచ్చే రూట్స్, డోసుల కొత్త వివరాల గురించి, వ్యాక్సిన్ నిలువల గురించి, కొత్తగా వచ్చిన యూవిన్ పోర్టల్ గురించి, వ్యాక్సిన్ నిలువల కోసం ఉపయోగించే ఈ విన్ పోర్టల్ గురించి, వ్యాక్సిన్ ఇచ్చే ప్రదేశాలు ఎలా ఎంచుకోవడం ఒక మైక్రో ఆక్షన్ ప్లాన్ తయారు చేసుకోవడం ఎలానో వివరించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సేవల గురించి వివరించే హ్యాండ్ బుక్స్ రిలీజ్ చేసారు. స్టేట్ నోడల్ టీం డాక్టర్ మురహరి ,డాక్టర్ అతుల్, డాక్టర్ జోత్స్న ,దేవిడ్లు ఈ సవరించిన రోటిని ఇమినైజేషన్ పైన పిపిటి ప్రజెంటేషన్ ద్వారా వివరించినారు .ఈ కొత్త విధానము త్వరలో అమలు చేస్తామని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్ వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎండి హెచ్వోలు డాక్టర్ ప్రకాష్ ,డాక్టర్ మోహన్ సింగ్, స్టేట్ నోడల్ టీం డాక్టర్ మురారి , డాక్టర్ అతుల్, డాక్టర్ జ్యోత్స్న , దేవిడ్ వరంగల్ హనుమకొండ జిల్లాల వైద్యాధికారులు, సూపర్వైజర్స్, డెమో అశోక్ రెడ్డి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాపద్దుల కమిటీ ఛైర్మన్‌గా జనసేన ఎమ్మెల్యే రామాంజనేయులు?



**విశ్వంభర, అమరావతి:** ప్రజాపద్దుల కమిటీ ఛైర్మన్ (పీఏసీ)గా భీమవరం జనసేన ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ఎన్నిక దాదాపు ఖరారైంది. ఈయన మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. వైకాపా నామినేషన్ ఉపసంహరణ జరగకపోతే శుక్రవారం అసెంబ్లీ కమిటీహాల్‌లో పీఏసీ సభ్యత్వానికి పోలింగ్ జరగనుంది. బ్యాలెట్ పద్ధతిలో సభ జరిగే సమయంలోనే పోలింగ్ ప్రక్రియ చేపట్టనున్నారు.

తెలుగుదేశం తరపున పీఏసీ సభ్యత్వానికి జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి, తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, పత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు, ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి నామినేషన్‌లు వేశారు. జనసేన తరపున పులపర్తి రామాంజనేయులు నామినేషన్ దాఖలు చేశారు. బీజేపీ తరపున పీఏసీ సభ్యత్వానికి విష్ణు కుమార్ రాజు నామినేషన్ వేశారు. వైసీపీ నుంచి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నామినేషన్ వేశారు. వైసీపీకు తగినంత సంఖ్యాబలం లేకపోవటంతో ఎన్డీయే అభ్యర్థుల ఎన్నిక లాంఛనం కానుంది. ఎన్నిక ప్రక్రియ పూర్తయ్యాక పీఏసీ ఛైర్మన్‌గా పులపర్తి రామాంజనేయులు పేరును స్పీకర్ ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వరంగసంస్థల కమిటీ (పీయూసీ) ఛైర్మన్ గా ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్, అంచనాల కమిటీ (ఎస్టిమేట్స్) ఛైర్మన్‌గా మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావును ఎంపిక చేయనున్నట్లు సమాచారం.

### కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు
# ఏపీ శాసనసభలో తీర్మానం



**విశ్వంభర, అమరావతి:** కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్ ఏర్పాటు చేసేందుకు ఏపీ ప్రభుత్వం శాసనసభలో తీర్మానం ప్రవేశపెట్టింది. మంత్రి ఎన్ఎండీ ఫరూక్ దీన్ని ప్రవేశపెట్టారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని సుదీర్ఘకాలంగా ప్రజల నుంచి డిమాండ్ ఉంది. ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సీఎం చంద్రబాబు ప్రజలకు హామీ ఇచ్చారు. దీనిపై ఇటీవల సీఎం సమీక్ష నిర్వహించి.. బెంచ్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో సభలో ప్రభుత్వం తీర్మానం ప్రవేశపెట్టింది. దీనిపై చర్చించి ఆమోదం తెలపనున్నారు.

### మిర్యాలగూడ మున్సిపాలిటీలో
# కాంగ్రెస్ కౌన్సిలర్స్ నిరసన

**విశ్వంభర, మిర్యాలగూడ :** మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నుంచి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు బైకాట్ చేసి బయటికి వచ్చి నిరసన తెలిపారు. ప్రస్తుతం ఉన్న మున్సిపల్ చైర్మన్ గత 15 సంవత్సరాలుగా మున్సిపల్ ఖజనా దోచుకొని ఎన్నో అవినీతి పనులు చేసి డ్రామాలు ఆడుతున్నారు అంటూ విమర్శలు చేసారు. దొంగనే, దొంగ దొంగ అని అరవడం ఏంటని ప్రశ్నించారు. తానే అక్రమ కట్టడాలకు పాల్పడి తానే గత కొన్ని సంవత్సరాలుగా కమిషన్లు తింటూ ఎప్పుడు ఆర్ టి ఐ లో ఫిర్యాదు చేయడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పార్టీ కండువా మార్చి మరల దొచుకోవాలి అని చూస్తున్న చైర్మన్ కి కాంగ్రెస్ పార్టీలో బహిష్కరించడంతో కొత్త డ్రామాని తెరపైకి తెచ్చి ప్రజలను, అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.

చైర్మన్ కమిషన్లు కావాలన్న ప్రతీ సారి ఇలా మున్సిపల్ కాంప్లెక్స్ లో టెండర్స్ అంటూ షాప్స్ వారిని బ్లాక్ మెయిల్ చేసి వారి నుంచి డబ్బులు వసూలు చేయడం చైర్మన్ కు ఎన్నో సంవత్సరాల నుంచి అనుభవం అని అన్నారు. ఇలాంటి అవినీతి పరులను మా కాంగ్రెస్ పార్టీలోకి రానివ్వము అంటూ నినాదాలు చేసారు.

# విద్యార్థుల సృజనాత్మకత వెలికి తీయడానికి చెక్ ముకి పోటీ

**విశ్వంభర, మహబూబాబాద్ :** స్థానిక ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక మహబూబాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సంబరాలను మండల అధ్యక్షులు బండి నరేందర్ రెడ్డి అధ్యక్షతననిర్వహించారు. ఈ పోటీలలో అన్ని విభాగాలలో కలిపి 33 టీమ్స్ పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి, యస్ వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి చెకిముకి పరీక్షలు ఉపయోగపడతాయని, ఈ అవకాశం కల్పించిన జన విజ్ఞాన వేదిక అభినందనీయులని అన్నారు. మల్యాల సైంటిస్ట్ ప్రశాంత్ గౌరవ అతిథులుగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ... తాను 15 సంవత్సరాల క్రితం విద్యార్థిగా ఉన్నప్పుడు చెకుముకి సంబరాలలో పాల్గొని విజేతగా నిలిచిన అనుభవము, ఎన్ఐటి వరంగల్లో చెకుముకి సంబరాలలో పాల్గొని అనుభవము ఒకసారి గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాధారపు సునీత, మండల చెక్కుముఖి కన్వీనర్ చంద్రశేఖర్, కోశాధికారి వీరభద్రం, మండల సమతా కన్వీనర్ ఏ భాగ్యమ్మ, జిల్లా బాధ్యులు అధ్యక్ష, కార్యదర్శులు సాహితి శ్రీనివాస్ చొప్పరి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి సునీత మరియు రాష్ట్ర బాధ్యులు తడకమల్ల బ్రహ్మం, ఎర్రం రెడ్డి ఉమాదేవి, గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల అధ్యాపకులు హరికిషన్, గైడ్ టీచర్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.


### టీచర్ల బదిలీల్లో
# రాజకీయ జోక్యం లేకుండా ప్రత్యేక యాప్



### మంత్రి లోకేశ్

**విశ్వంభర, అమరావతి:** టీచర్ల బదిలీల్లో రాజకీయ జోక్యం లేకుండా ప్రత్యేక యాప్ తీసుకొస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. వరల్డ్ బ్యాంకు ప్రతినిధులు, విద్యాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులపై ప్రయోగాలు వద్దు.. ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని వరల్డ్ బ్యాంకు ప్రతినిధులను కోరారు. విద్యా వ్యవస్థలో సంస్కరణలు ఉండాలన్నారు. సాంకేతికతతో విద్యా వ్యవస్థలో సత్ఫలితాలకు ప్రణాళికలు రచిస్తున్నామన్నారు. విద్యార్థి సామర్థ్యాలు, నైపుణ్యాలు, విద్యాశాఖ ప్రగతి, అందిస్తున్న సౌకర్యాలను ప్రత్యేక డాష్‌బోర్డ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్టు చెప్పారు. అత్యుత్తమ విద్యా విధానాలను రాష్ట్రంతో పంచుకోవాలని కోరారు. ఏపీలో సత్ఫలితాలిస్తున్న విధానాలను ప్రపంచబ్యాంకు ముందుంచుతామన్నారు.

# సామూహిక సత్యనారాయణ వ్రతాలకు ఆహ్వానం



**విశ్వంభర, పెద్ద శంకరంపేట :** ఈ నెల 22 నుంచి 24వ తేదీన సంగారెడ్డిలో బ్రాహ్మణ సేవా సమాజం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామూహిక సత్యనారాయణ వ్రతాలు మాతాపితుల వందన కార్యక్రమానికి హాజరు కావలసిందిగా పెద్ద శంకరంపేట బ్రాహ్మణ బంధువులు బ్రాహ్మణ కుటుంబాలకు ఆహ్వానం పలికారు. గురువారం బ్రాహ్మణ సేవా సమాజం పెద్ద శంకరంపేట శాఖ సభ్యులు పట్టణంలోని బ్రాహ్మణుల ఇంటింటికి వెళ్లి ఈ కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా ఆహ్వానం పలికారు. 24వ తేదీ ఉదయం 3 గంటలకు పూజారి కార్యక్రమాలు జరుగుతాయని గణపతి హోమం, మాతా పితుల మందన కార్యక్రమం, అనంతరం సామూహిక సత్యనారాయణ వ్రతాలు, అనంతరం పేద బ్రాహ్మణ ఆశీర్వాదం ప్రముఖుల ప్రవచనాల కార్యక్రమం ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద శంకరంపేట మండల బ్రాహ్మణ సేవా సమాజ అధ్యక్షులు రామచంద్ర చారి గురుస్వామి, నియోజకవర్గ బ్రాహ్మణ సేవా సమాజం ప్రధాన కార్యదర్శి రాజేశ్వరరావు కులకర్ణి, బ్రాహ్మణ సేవా సమాజం నాయకులు మురళి పంతులు, సంతోష్ కుమార్ గిరి, గిరిధర్ శర్మ తోపాటు బ్రాహ్మణ సేవా సమాజం మహిళ అధ్యక్షురాలు వాసుకి కిరణ్మయి శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.


రిపోర్టర్స్ కావలెను V3 NEWS విశ్వంభర తెలుగు దినపత్రిక
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా
V3 న్యూస్ ఛానల్ & విశ్వంభర తెలుగు దిన పత్రికలో
పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్స్,
కెమెరామెన్స్, సబ్-ఎడిటర్లు, మార్కెటింగ్ ఎక్జిక్యూటివ్స్ కావలెను.
Wanted Reporters & Marketing Executives
Contact: 9441222429 | 8885402108



PMC By TATA PROJECTS
Marketed By South Icon Group
RICHMOND
LIVING SPACES
at ISNAPUR, (Patancheruvu)
COMING SOON....
A life worthy to be called
Your Life





Project Highlights
Grand Club House | Half Basketball Court | Tennis Court | Badminton Court
Infinity Swimming Pool | Party Lawn | Kids Play Area | Business Lounge
Spa And Saloon | Super Market | ATM Centre | Gym | Conference Rooms
Banquet Hall | Jogging Track | Cricket Net | Open Amphitheater | Traffic Free Podium
Reading Lounge | Box Cricket | Creche Area For Kids | Squash Court
Skating Rink | Guest Rooms | Pool View Sundeck
For Offers and more details Contact
9652167668

# సంగీత సరస్వతి మంగళంపల్లి బాల మురళీ కృష్ణ



**ప్రపంచ ప్రజల భాష సంగీతం. మనసును కదిలించేది, మనిషిలో చైతన్యాన్ని రగిలించేది సంగీతం. శిశుర్వేత్తి... పశుర్వేత్తి... వేత్తిగాన రసఃఫణిః అని సంగీత ప్రాధాన్యత గురించి చెప్పారు. అవధు లెరుగనిది, ఎల్లలు ఒల్లనిది, భాషాభేదాలు లేనిది. ప్రాంతీయతలు తెలియనిది సంగీతం ఒక్కటే. కర్నాటక సంగీతం అనగానే వెంటనే స్పురణకు వచ్చే పేరు మంగళంపల్లి బాల మురళీకృష్ణ. సంగీతాన్ని ఔపోసన పట్టిన మహాను భావుడు బాలమురళి. కీర్తనలు, ఎంకి పాటలు, తత్వాలు, లలిత గీతాలు, భక్తి గీతాలు ఆయన పాడింది పాట, ఆలపించింది రాగం అన్నట్లుగా ఉంటుంది.**

**వేలాది కాసెట్లు, రికార్డు విడుదల చేశారు. బాలమురళీ కేవలం గాయకుడే కాదు, వాగ్గేయకారుడు కూడా. 72 మేళ కర్తల్లో కీర్తనలు రచించిన వాగ్గేయకారుడు ఆయన.**

**లవంగి, త్రిశక్తి, మహతి లాంటి పెక్కు రాగాలు సృష్టించిన సంగీత సరస్వతి. పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ 3 జాతీయ పురస్కారాలూ పొందిన ఏకైక వ్యక్తి బాల మురళీకృష్ణ.**

మంగళంపల్లి బాలమురళీకృష్ణ (జూలై 6, 1930 – నవంబర్ 22, 2016) కర్ణాటక సంగీత గాయకుడు, వయొలిన్ విద్వాంసుడు, వాగ్గేయ కారుడు, సినీ సంగీత దర్శకుడు, నటుడు గాయకుడు. 8 సంవత్సరాల అతి చిన్న వయసులోనే కచేరీ చేయడం ద్వారా బాలమేధావి అనిపించు కున్నారు. 1939నుంచీ అతను ప్రొఫెషనల్ కచేరీలు చేశారు. వయోలిన్, మృదంగం, కంజీరా లాంటి వాయిద్యాలన్నీ బాగా వాయించగలరు . భక్తప్రహ్లాద సినిమాలో నారదుడిగా, సందెని సింధూరం అనే మలయాళం సినిమాలో నటించారు. పలు చిత్రాలకు సంగీతాన్ని అందించారు. ప్రపంచ స్థాయిలో చేవెలియర్ అఫ్ ఆర్డర్ అఫ్ ఆర్ట్స్ అండ్ లెటర్స్ గౌరవాన్ని ఫ్రాన్స్ ప్రభుత్వం నుండి అందుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 25 వేలకు పైగా ప్రదర్శనలు ఇచ్చారు.

మంగళంపల్లి బాలమురళీకృష్ణ 1930, జూలై 6న మద్రాసు రాష్ట్రం లోని, తూర్పు గోదావరి జిల్లా, రాజోలు తాలూకా శంకర గుప్తంలో పట్టాభి రామయ్య, సూర్యకాంతమ్మ దంపతులకు జన్మించారు. తండ్రి స్వగ్రామం సఖినేటిపల్లి మండలం అంతర్వేదిపాలెం. పుట్టిన 15వ రోజునే తల్లి సూర్యకాంతం మరణిం చడంతో అమ్మమ్మగారి ఊరు అయిన గుడిమెళ్ళంకలో తండ్రి ఆలనాపాలనలో పెరిగాడు. చిన్నతనంలోనే అతనిలోని సంగీత ప్రతిభను గుర్తించి ప్రోత్సహించారు. కొచ్చర్లకోట రామరాజు ఆయన మొదటి గురువు.



తరువాత తమిళనాడులో పక్షితీర్థానికి చెందిన సుబ్రహ్మణం అయ్యర్ దగ్గర కొన్నాళ్ళు శిష్యరికం చేసి, మళ్ళీ పెద్దకల్లేపల్లికి వచ్చి సుసర్ల దక్షిణామూర్తి శాస్త్రి వద్ద చేరాడు. తదనంతరం ఆయన శిష్యుడైన పారుపల్లి రామకృష్ణయ్య పంతులు దగ్గర ఉన్నత స్థాయి సంగీతం నేర్చుకుని విజయవాడలో స్థిరపడ్డారు. ఆయన ప్రముఖ సంగీత కారుడు, వేణువు, వయోలిన్, వీణ విద్వాంసుడు. వయోలిన్ టీచర్ గా శంకర గుప్తంలో సంగీత తరగతులు నిర్వహించేవారు. 1938 జూలైలో ఎనిమిదేళ్ళ ప్రాయంలో విజయ వాడలో తన గురువు పారుపల్లి రామకృష్ణయ్య, ఆయన గురువు సుసర్ల దక్షిణామూర్తి పేరున ఏర్పాటు చేసిన సద్గురు ఆరాధ నోత్సవాల సందర్భంగా మొట్ట మొదటి సారిగా కచేరి చేశారు. ఇదే కార్యక్రమంలో అతని గానానికి ముగ్ధుడైన హరికథ విద్వాంసుడు ముసునూరి సత్యనారాయణ ఆయన పేరు మురళీకృష్ణకు ముందు బాల అని చేర్చి బాలమురళీకృష్ణ అని పిలిచారు.తన చిన్నప్పుడు గురువు పారుపల్లి రామక్రిష్ణయ్య వెంట తమిళనాడు అంతా తిరిగారు. అప్పట్లో ప్రతి ఊళ్ళోనూ రసికమణి అని పేరుమోసిన ఒక ధనవంతు డైన సంగీత ప్రియుడుండేవాడు. అతని మెప్పు పొంది, వాళ్ళింటో కచేరీ చేస్తేనే యువ కళాకారులకి గౌరవం దక్కేది. చిన్నవయసులో గురువు వెంట వెళ్ళిన బాలమురళి వారందరి ముందరా గాత్రం వినిపించి బహుమతులూ, ప్రశంసలూ పొందడంతో అనేక స్థానిక అవకాశాలు లభిస్తూ ఉండేవి.

బాలమురళీకృష్ణ తన వృత్తి జీవితాన్ని చాలా చిన్న వయసులో ప్రారంభించారు. సంగీతంలోని అన్ని విభాగాలలోను విస్తారమైన పాండిత్యము, మంత్రముగ్దులను చేసే గాత్రం, బాణీ సమకూర్పులో ప్రత్యేక శైలి అతన్ని సంగీత సామ్రాజ్యంలో అత్యున్నత శిఖరాలకు చేర్చింది. హిందుస్తానీ సంగీతంలోని సంగీత కారులతో కలిసి పనిచేశాడు. జుగల్ బందీ తరహా కచేరీల రూపకల్పనకి ఆద్యుడు. ఈ తరహా కచేరీ మొట్టమొదట పండిట్ భీమ్ సేన్ జోషితో కలిసి, తర్వాత పండిట్ హరిప్రసాద్ చౌరాసియా, కిషోరీ అమోన్కర్, మొదలగు వారితో కూడా జుగల్ బందీ కచేరీలు చేశారు. ఈ కచేరీలు దేశంలో ప్రజాదరణ తీసుకు రావడమే కాక, సంగీతం ద్వారా దేశ సమైక్యతను పెంపొందించడానికి దోహద పడ్డాయి. 1957 జనవరి 12న విడుదలైన వరలక్ష్మి పిక్చర్స్ వారి సతీ సావిత్రి సినిమా ద్వారా ఆయన గాయకు డుగా, సంగీత దర్శకుడిగా చిత్రరంగానికి పరిచయమైనారు. తర్వాత ఆయన గాత్రధర్మానికి అనువైన చిత్రాల్లో సంగీత

**నేడు ఆయన వర్ధంతి**

దర్శకులు ఆయన చేత పాడించారు. 1967లో రోజా రమణి ప్రహ్లాదుడిగా, ఎస్. వి. రంగారావు హిరణ్య కశిపుడిగా నటించిన భక్త ప్రహ్లాద చిత్రంలో నారదుడిగా నటించారు. అదే సినిమాలో అతను ఆది అనాదియు నీవే దేవా, నారద సన్నుత నారాయణా, వరమొసగే వనమాలి పాటలు కూడా పాడారు. అలాగే నర్తనశాల చిత్రంలో అతను పాడిన సలలిత రాగ సుధారస సారం, శ్రీరామాంజ నేయ యుద్ధంలో మేలుకో శ్రీరామా, ముత్యాల ముగ్గు సినిమాలో శ్రీరామ జయరామ, గుప్పెడు మనసు చిత్రంలో మౌనమె నీ బాస ఓ మూగ మనసా, మేఘ సందేశం చిత్రంలో పాడనా వాణి కల్యాణిగా మొదలైన పాటలు బహుళ ప్రజాదరణ పొందాయి.

హంసగీతెలో ఆలపించిన గీతానికి 1975లో ఉత్తమ సినీ గాయకునిగా జాతీయ సినిమా పురస్కారాలు పొందారు. 1976లో ఉత్తమ నేపథ్య గాయకుడిగా మంగళంపల్లి జాతీయ అవార్డు అందుకున్నారు. కన్నడ సినిమా మధ్వాచార్యకు అందించిన సంగీతానికి గాను 1986లో ఉత్తమ సంగీత దర్శకునిగా, 1987లో ఉత్తమ సంగీత దర్శకుడిగాను జాతీయ అవార్డును సొంతం చేసుకున్నారు. 2001లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి సంగీతంలో విశిష్ట పురస్కారం అందుకున్నారు. కర్నాటక సంగీతకారులలో పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ అన్ని 3 జాతీయ పురస్కారాలూ పొందిన ఏకైక వ్యక్తి బాలమురళీకృష్ణ. జాతీయ పురస్కారాలతో పాటు ఎన్నో విశ్వవిద్యాలయాల నంచి గౌరవ డాక్టరేట్లు అందుకున్నారు. సినీ సంగీత దర్శకునిగా, సినీ గాయకునిగా జాతీయ అవార్డులు, సంగీత కళానిధి, గాన కౌస్తుభగాన, కళాభూషణ, గాన గంధర్వ, గాయక శిఖామణి, జ్ఞాన శిఖామణి, జ్ఞాన చక్రవర్తి, గాన పద్మం, నాథ జ్యోతి, సంగీత కళా సరస్వతి, నాథ మహర్షి, గంధర్వ గాన సామ్రాట్, జ్ఞాన సాగర తదితర లెక్కలేనన్ని బిరుదులు వరించాయి. ఆయన తన గాత్రంతోనే కాకుండా వయోలిన్, మృదంగం తోనూ ఖ్యాతి గడించారు. ఆయన అమెరికా, కెనడా, బ్రిటన్, ఇటలీ, ఫ్రాన్స్, రష్యా, శ్రీలంక, మలేశియా, సింగపూర్, అనేక ఇతర దేశాలలో కచేరీలు చేశారు. తెలుగులోనే కాక సంస్కృతం, కన్నడం, తమిళం, హిందీ, బెంగాలీ, పంజాబీ భాషలలో కూడా పాటలు పాడారు. అనకాపల్లిలో చివరిసారిగా కచేరీ చేశారు. ప్రపంచ వ్యాప్తంగా 25వేలకు పైగా కచేరీలు ఇచ్చిన గొప్ప గాయకుడు మంగళపల్లి బాలమురళీ కృష్ణ.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# దళిత వీరనారి ఝల్కారిబాయి

**ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంలో ఆంగ్లేయులతో వీరోచిత పోరాటం చేసిన దళిత నారి వీరాంగన ఝల్కారీ బాయి.857 సిపాయి తిరుగుబాటు సందర్భంగా జరిగిన ఝాన్సీ యుద్ధంలో ప్రముఖపాత్ర పోషించింది. ఈమె ఝాన్సీ లక్ష్మీబాయి సైన్యంలోని మహిళా విభాగంలో ఈమె సైనికురాలు.**

**నాటి వీరోచిత పోరాట ఘట్టంలో ఝాన్సీరాణి లక్ష్మీబాయికి ప్రతిరూపంగా కీలక భూమికను పోషించిన ఘనత దళిత బహుజన భూమిపుత్రిక ఝల్కారిబాయికే దక్కుతుంది. బుందేల్‌ఖండ్ ప్రాం తంలో ప్రజలు పాడుకునే జానపద బాణీల్లో ఝాన్సీలక్ష్మీబాయి సరసన ఝల్కారిబాయి సాహసాలను పాటల రూపంలో నేటికీ గుర్తుచేసుకోవడం విశేషం.**



ఝల్కారీబాయి 22 నవంబర్ 1830లో బుందేల్ ఖండ్ ఝాన్సీలోని భోజలా గ్రామంలో పుట్టింది. తల్లి దనియా, తండ్రి మాల్ చంద్ కోరి కులానికి చెందినవారు. చిన్ననాడే తల్లి చనిపోతే తండ్రి అన్నీ తానై పెంచాడు. తండ్రికి ఒక్కటే సంతానంగా ఉన్నందున అల్లారు ముద్దుగా పెంచాడు. ఝల్కారీ బాయి పశువులు కాసేందుకు అడవికి పోయేది. పన్నెండేండ్ల వయస్సులో అడివిలో పులి పశువుల మీద పడితే పశువులను కాపాడేందుకు పులితో తలపడి చంపింది. ఇంకేముంది! పన్నెండేండ్ల ఆడపిల్ల పులిని వేటాడి చంపిన వార్త ఆ చుట్టుపక్కల మారు మోగింది. ఈ వార్త ఝాన్సీరాణి లక్ష్మీబాయి దాకా చేరింది. ఆమె సైన్యంలో సైని కుడిగా ఉన్న పూరన్ కుటుంబానికీ చేరింది. అట్లాంటి వీరత్వం ఉన్న అవమ్మాంుుని కోడలుగా చేసుకోవాలి అని పూరన్ తల్లి ఇష్టపడింది.

ఝల్కారీబాయి వివాహం సైనికుడు పూరన్‌తో జరిగింది. పూరన్ కుటుంబం ఝాన్సీ కోటకు దగ్గరగా ఉన్న 'నయాపూరా' బస్తీలో నివసించేది. ఆ కుటుంబం బట్టలు నేసే పేదరిక 'కోరి' కులానికి చెందినది. పూరన్ సైన్యంలో చేరి కుస్తీ, కత్తిసాము, తుపాకీ, ఫిరంగులు పేల్చడం, గుర్రపు స్వారీ నేర్చుకున్నాడు. ఝల్కారీ అప్పుడప్పుడు సైనికుడైన భర్తతో రాజ్ మహలుకు వెళ్ళేది. ఝల్కారీ రూపురేఖలు చూసిన ఝాన్సీలక్ష్మీబాయి 'ఈమె అచ్చు నా లాగానే ఉంద'ని ఆశ్చర్యపోయింది. ఆమెను ఎట్లయినా మహిళా సైనిక దళంలో చేర్చుకోవాలనుకున్నది. భర్త పూరన్ ప్రోత్సాహం, ఆమెకు స్వతహాగా ఉన్న ఆసక్తితో ఝల్కారీ బాయి భర్త దగ్గర గుర్రపుస్వారీ, కత్తియుద్ధం, మల్లాయుద్ధం, ఫిరంగులు పేల్చడం, బాణ విద్యలు నేర్చుకున్నది. సైనికుడైన భర్త పూరన్, ఝాన్సీరాణి లక్ష్మీబాయి ప్రోత్సాహంతో యుద్ధ నైపుణ్యాలు ఒంటబట్టించుకున్న ధీర వనిత ఝల్కారీబాయి. ఒక అంటరాని 'కోరి' కులం దళిత మహిళ మహిళా సైనిక దళానికి నాయకురాలుగా ఎదగడం సాధారణ విషయం కాదు. ఝల్కారీ తో పాటు బరీషన్, మోతీబాయి జూహీ, సుందర్, ముందర్, కాశీబాయి లాంటి అనేక మంది మహిళలు ఆమెను ఆదర్శంగా చేసుకొని సైన్యంలో చేరింద్రు.

బ్రిటీష్ గవర్నరు జనరల్ ఆజ్ఞతో 1854లో (మార్చి 7) ఝాన్సీ రాజ్యం ఆంగ్లేయుల పాలనలో కలుపబడింది. అట్లా కలుపబడిన రాజ్యాన్ని తిరిగి సాధించిన కొన్నాళ్లకే మరలా బ్రిటీష్ సైన్యాలు కోటను సమీపిస్తుంటే, వారిని పారదోలడానికి మహిళా సైన్యం యుద్ధానికి సన్నద్ధమైంది. ఝాన్సీ రాణికి రక్షణ కల్పించాలంటే ఝాన్సీ రాజ్యాన్ని కాపాడుకోవాలి అని ఝల్కరీ బాయి తన తోటి మహిళా సైనికురాళ్లకు చెప్పి ఉత్తేజితుల్ని చేసింది. ఆ మహిళా సైనికులు తుపాకులున్న వాళ్ళు తుపాకుల్ని పేల్చారు, లేని వాళ్ల ఇటుకల్ని విసురుతూ తెల్ల వాళ్ళ మీద దాడి చేశారు. పూరన్, ఝల్కారీబాయి బ్రిటిష్ సైనికుల్ని శవాలుగా చేశారు. కానీ తెల్లవాళ్లు ఝాన్సీ కోటను చుట్టూ ముదుతూన్నపుడు ఝాన్సీ రాణికి నమ్మకస్థురాలు, దగ్గరి మనిషి అయిన ఝల్కారీబాయి రాణిని సురక్షిత ప్రాంతానికి పంపించే ఆలోచన చేసింది. ఎందుకంటే రాణి రక్షణ బాధ్యత మహిళా కమాండరుగా ఝల్కారి పైనే ఎక్కువ ఉంది. ఈ ఆలోచనకు ఆమె దగ్గరి మిత్రులు, స్నేహితులు సమ్మతించారు. ఒక దిక్కు బ్రిటిష్ సైన్యాలు కోట ద్వారాలను ఆక్రమించుకుంటుంటే ఝల్కారీ, పూరన్‌లు భీకర యుద్ధంలో ఉండి సైన్యాన్ని ముందుకు నడిపిస్తున్నారు. ఇంకోవైపు 1857 తిరుగుబాటు విప్లవకారుడని పుస్తకాల్లో పేరున్న తాంతియా తోపే బ్రిటీష్ సైన్యాన్ని ఎదిరించలేక పారిపోయాడు. ఝాన్సీరాణి లక్ష్మీబాయి కూడా తన దత్త పుత్రుడిని వీపున కట్టుకొని రాత్రివేళ గుర్రంపై కూర్చొని ఝాన్సీకోటకు దండంబెట్టుకొని నమ్మకమైన సైనిక పటాలంతో ఉత్తర భారతం వైపు వెళ్లిపోయింది ఏప్రిల్ 4, 1858లో ఝాన్సీ రాణి వెళ్ళిపోయేదాకా బ్రిటిషు వాళ్లను ఏమార్చడానికి, కాలయాపన వ్యూహంతో ఝల్కారి బాయి 'చర్చలకు సిద్ధమా' అనే వర్తమానం పంపింది. ఝాన్సీరాణి పేరుతో, ఝాన్సీ రాణి దుస్తులు ధరించి, ఝాన్సీరాణి రూపురేఖలున్నందువల్ల బైటవారెవరూ గుర్తు బట్టలేదు. ఝాన్సీరాణి రక్షణకు తానే ఝాన్సీరాణి అని బ్రిటిష్ వాళ్ళతో తలపడింది ఝల్కారీబాయి. ఆ యుద్ధంలో ఝల్కారీ భర్త పూరన్ వీర మరణం పొందాడు. ఝల్కారీ కత్తి విసుర్లకు, చతురతకు ఆంగ్లేయులు అబ్బురపడినారు. ఆమె వందలాది ఆంగ్లేయులను కత్తికో కండగా చంపింది. హఠాత్తుగా ఆమె గుండెల్లో ఒక దొంగ దెబ్బ దిగితే, కిందపడే లోపే ఆమె శరీరం తూటాల జల్లెడ అయింది. ఒక వీరనారిగా అమరత్వం చెందింది. భారత ప్రథమ స్వాతంత్ర సంగ్రామంలో మహిళా యోధురాలిగా ఝల్కారీబాయి బ్రిటిష్ సైన్యంతో పోరాడిన స్ఫూర్తి బుందేల్ ఖండ్ దళిత సమాజానికే కాదు, దేశంలోని మహిళా సమాజానికే గొప్ప గౌరవం.

## నది



నది నాట్య తరంగాల్లో నడయాడుతుండేది
శీతలంలో తరంగాలు కప్పుకున్న తరంగిణి వలె
వేసంగిలో దాహార్తి తీర్చే సుజల స్రవంతి వలె
వర్షాల్లో వడివడి పరుగులిడే సాగరగామిని వలె
అనంత జలభాండం దాచుకొన్న
అమృతవర్షిణి వలె
పొంగిపొర్లుతూ రెండు దరుల మధ్య
దరువేస్తున్నట్టు నడిచేది..
నరుడి దృష్టి పడ్డాక నది వైభవం నాశన
మయ్యింది
మురుగు, విషరసాయినాలు ఓ పక్క
ఆక్రమణదార్లు మరో పక్క
శ్వాస ఆడకుండా మూసేశారు
జోడించిన చేతులే విధ్వంసం చేస్తుంటే
జీవనది జీవానికే ముప్పు వాటిల్లి
చిక్కి శల్యమైంది
స్వార్థాల కురుక్షేత్రంలో నిర్లక్ష్యం శిఖండి
అడ్డుపడి భీష్ముడిలా అంపశయ్యపై ఒరిగింది
ఎముకల్లా ఇసుక తిన్నెలు తేలి క్రుంగిపోయింది
కాలుష్యగ్రహణం వీడితేనే
ఆక్రమణల పర్వం అంతమైతేనే
నది పున్నమి చంద్రుడు అవుతుంది
నది జాతి గౌరవం దాన్ని గౌరవిస్తేనే
మన గౌరవం నిలుస్తుంది
అందరికీ అన్నం పెట్టే తల్లి ఆమె
అందుకే పూజ్యభావంతో చూడాలి...!

భీమవరపు పురుషోత్తమ్
9949800253

## స్పోర్ట్స్ అథారిటీ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా దేవరకొండ అనిల్ కుమార్



**విశ్వంభర, హనుమకొండ :** జిల్లా స్పోర్ట్స్ అథారిటీ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దేవరకొండ అనిల్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాజీ కూడా డైరెక్టర్ పవర్ లిఫ్టింగ్ మాజీ జిల్లా ప్రెసిడెంట్ నన్నబోయిన రమేష్ యాదవ్, ఉమ్మడి వరంగల్ జిల్లా పవర్ లిఫ్టింగ్ కోచ్, సెక్రెటరీ సంఘాల కమల్ పూల బొకేలను అందించి అభినందనలు తెలిపారు. పవర్ లిఫ్టింగ్ స్పోర్ట్స్ గేమ్స్ ను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మన జిల్లా నుంచి బాల బాలికలను పవర్ లిఫ్టింగ్ గేమ్స్ ని తన వంతుగా కృషి చేస్తానని జిల్లా ప్రెసిడెంట్ అయిన దేవరకొండ అనిల్ కుమార్ తెలిపారు. హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, తెలంగాణ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జోసెఫ్ జేమ్స్, దేవరకొండ అనిల్ కుమార్ కి అభినందనలు తెలిపారు.

## ఘనంగా మత్స్యకారుల దినోత్సవ వేడుకలు



**విశ్వంభర, ఆత్మకూరు(ఎం) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మొరిపిరాల గ్రామంలో బెజ్జనబోయిన బాలమల్లయ్య ముదిరాజ్, ఆలేరు ముదిరాజ్ మహాసభ ఇంఛార్జ్ చామకూర నారాయణ ముదిరాజ్ ఆధ్వర్యంలో మత్స్య కార్మిక దినోత్సవం మత్స్య కార్మిక దినోత్సవం ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు బెజ్జనబోయిన బాలయ్య, మారయ్య,వెంకటేష్ ఎద్దు శంకరయ్య, బెజ్జనబోయిన నర్సింహ్మ, సురేష్, దిలీప్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య




విశ్వంభర, చేవెళ్ల : షాబాద్ మండలం సర్దార్ నగర్ మార్కెట్ యార్డులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శాసనసభ్యులు కాలే యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ దళారుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వం నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని, ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలగంటి మధుసూదన్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణా రెడ్డి, షాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, రవీంద్ర నాయక్, దేవర వెంకటరెడ్డి, ప్రతాపరెడ్డి, వీరేందర్ రెడ్డి, చింపుల, సత్యనారాయణ రెడ్డి, అమీర్పేట మాధవరెడ్డి, జంగయ్య, ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలు,రైతులు, రైతు సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తండ్రి లేని అమ్మాయి పెళ్లికి ఉప్పల ఫౌండేషన్ చేయూత



విశ్వంభర, నాగోల్: తండ్రి లేని అమ్మాయి పెళ్లి కి ఉప్పల ఫౌండేషన్ చేయూత అందించింది. ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంపు కార్యాలయంలో కర్మన్ ఘాట్ కి చెందిన బషెట్టి రాజు, రేణుక కుమార్తె శిరీష వివాహానికి పుస్తె, మెట్టెలు, చీర,గాజులు టిపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ , రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త, ఇంటర్నేషనల్వ్ ఫేడరేషన్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న దంపతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ఆడపిల్లల వివాహానికి ఉప్పల ఫౌండేషన్ ద్వారా అనేక మందికి పుస్తే మెట్టలు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భవాని తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ కలెక్టరేట్ లో ఏసీబీ దాడులు..!!



విశ్వంభర, మహబూబాబాద్: కలెక్టర్ కార్యాలయంలో జిల్లా సర్వే, భూమి రికార్డుల అధికారి కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. డ్రాఫ్ట్ మాన్ అధికారి జ్యోతిశర్మబాయి రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా ఏసిబి కి పట్టుబడ్డారు.

# సబ్సిడీ గ్యాస్ పక్కదారి

- హోటళ్లకు డొమెస్టిక్ సిలిండర్లు
- ఒక్కో బండకు రూ.100 నుంచి 200 పైనే వసూళ్లు



**విశ్వంభర, సంగారెడ్డి :** అక్రమంగా సిలిండర్లు అమ్ముకుంటున్న గ్యాస్ డెలివరీ బాయ్స్ లో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల దందా కమర్షియల్ గా సాగుతోంది. గృహావసరాలకు వినియోగించే (డొమెస్టిక్) సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు యథేచ్ఛగా పక్కదారి పడుతున్నాయి. ఈ వ్యాపారం ప్రధానంగా పటాన్ చేరు లో జోరుగా నడుస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా ఒక్కొక్క వినియోగదారుని వద్ద ఇంటి గ్యాస్ నిమిత్తం 45 రూపాయలు అదనంగా వసూలు చేయడమే కాకుండా, హోటల్ లలో, ఫాస్ట్ ఫుడ్ టిఫిన్ సెంటర్లలో ఇంటి సిలిండర్లను దొంగ చాటున విక్రయిస్తున్నారు. తద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుండడంతో పాటు కొంత మంది ఏజెన్సీ దారులకు తెర చాటున ఇదొక వ్యాపారంగా మారిపోయింది. కేంద్ర ప్రభుత్వం గృహ వినియోగదారులకు సరఫరా చేస్తున్న వంట గ్యాస్ పక్కదారి పడుతున్నది. వాణిజ్య సిలిండర్ల గ్యాస్ ధరతో పోలిస్తే గృహ వినియోగ గ్యాస్ ధర తక్కువ వుండడంతో హోటల్ లు, రెస్టారెంట్లు, టీ, కాఫీ దుకాణాలు, తదితర చిరు వ్యాపారులు వీటిని వినియోగిస్తున్నారు. గ్యాస్ సిలిండర్లు డెలివరీ బాయ్స్ ఒక్కో సిలిండర్ కు రూ.100 నుంచి 200 వరకు అదనంగా తీసుకుని సిలిండర్ ఇస్తున్నారని ఆయా వ్యాపారులు చెబుతున్నారు. అయితే డొమెస్టిక్ సిలిండర్లు దుర్వినియోగం కాకుండా నిరంతరంగా తనిఖీలు చేయాల్సిన సివిల్ సప్లయ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఇటీవల కాలంలో తనిఖీలు చేయడం మానేశారు. ఎప్పుడో ఒకసారి తూతుమంత్రంగా తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గృహేతర అవసరాలకు అంటే హోటళ్లు, రెస్టారెంట్లు, కేటరింగ్, పరిశ్రమలు, తదితర వాటికి వాణిజ్య సిలిండర్లను నీలం రంగులో ఉండే సిలిండర్ ను వినియోగించుకోవాలి. అయితే గృహ వినియోగ గ్యాస్ తో పోలిస్తే వాణిజ్య గ్యాస్ ధర ఎక్కువగా ఉంటుంది. దీంతో వ్యాపారులు దొడ్డిదారిన గృహ వినియోగ గ్యాస్ ను వినియోగిస్తున్నారు. ఇందుకు గ్యాస్ డెలివరీ బాయ్స్ సహకరిస్తున్నారు. వంట గ్యాస్ సిలిండర్ బుకింగ్ కు ఆన్లైన్ విధానాన్ని ప్రవేశపెట్టినప్పటికీ గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, గృహ వినియోగ వంట గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు సరఫరా చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. డొమెస్టిక్ గ్యాస్ వినియోగదారుల రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ నుంచి ఆన్లైన్లో గ్యాస్ బుక్ చేస్తేనే సిలిండర్ డెలివరీ చేయాలి. కానీ హోటళ్లు, రెస్టారెంట్లు, రోడ్డు పక్కన వుండే టిఫిన్ సెంటర్లు, పకోడి బండ్ల వద్ద గృహవినియోగ గ్యాస్ సిలిండర్లు బహిరంగంగానే కనిపిస్తున్నాయి. ఇటువంటి వాటిని స్వాధీనం చేసుకుని, కేసులు నమోదు చేసే అధికారం పౌరసరఫరాల శాఖల అధికారులకు వుంటుంది. కానీ ఇలాంటి వాటిపై అధికారుల పర్యవేక్షణ కరువైందని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# గురుకులాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలి

- ప్రభుత్వ పాఠశాలలో అటెండర్ పోస్టులు భర్తీ చేయాలి
- విద్యారంగ సమస్యల పరిష్కరించకపోతే త్వరలో చలో అసెంబ్లీ ముట్టడిస్తాం



**విశ్వంభర, మహబూబాబాద్ :** మరిపెడ మండల కేంద్రంలో ప్రభుత్వ పాత డిగ్రీ కళాశాల ఆవరణంలో యూఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు మాట్లాడుతూ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యూఎస్ఎఫ్ఐ మొట్టమొదటి అఖిల భారత మహాసభలు 2024 డిసెంబర్ 14 15 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడ కేంద్రంలో నిర్వహించడం జరుగుతుంది. యూఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం 1986 సంవత్సరంలో ఉస్మానియా యూనివర్సిటీ పోరాటల గడ్డమీద ఏర్పడింది. అధ్యయనం ఐక్యత పోరాటం అనే నినాదంతో ముందు సాగుతోంది. దేశంలో అందరికీ సమాన విద్య అవకాశాలు కల్పించాలని విద్యారంగా అభివృద్ధికై వాటి నుంచి నేటి వరకు కృషి చేస్తూ వస్తుందని అన్నారు. వీరబాబు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయకపోవడం వలన ప్రైవేటు విద్యార్థులను కాలేజీ యాజమాన్యాలు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ఇస్తేనే కళాశాలకు రావాలంటూ విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న యాజమాన్యాలు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో కొఠారి కమిషన్ ప్రకారం నిధులు కేటాయించాలని ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటినుండి . కేంద్ర బడ్జెట్లో విద్య యొక్క 10 శాతం నిధులు కేటాయించాలని కోరారు.

# భూపాలపల్లి జిల్లాలో కేంద్ర మంత్రి పర్యటన



విశ్వంభర, భూపాలపల్లి : రేగొండ మండలం, గడిపల్లి గ్రామంలో కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ సహాయమంత్రి నిముబెన్ జయంతిబాయ్ బంబానియా పర్యటించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్ వాడి కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రూపిరెడ్డిపల్లి రైతు సహకార సంఘాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి విద్యా, ఆరోగ్య, రైతుల ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంత్రి 8వ తరగతి విద్యార్థులచే బయాలజీ పాఠాన్ని చదివిపించి, మంచిగా చదివారని అభినందించారు. పాఠశాలకు విచ్చేసిన మంత్రికి విద్యార్థులు మేళ తాళాలతో ఘన స్వాగతం పలికారు. విద్యార్థులతో అనుబంధం పెంచుతూ వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన చర్యలను వివరించారు. అంగన్ వాడి కేంద్రంలో మంత్రి గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమాల ద్వారా మాతా శిశు ఆరోగ్యానికి, పిల్లల విద్యకు ప్రాధాన్యతనిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో మహా ముత్తారాం, పలిమెల మండలాలను నీతి ఆయోగ్ యాస్పిరేషన్ బ్లాకులుగా ప్రకటించినట్లు తెలిపారు. ఈ మండలాల్లో వ్యవసాయ, విద్యా, వైద్య, డిఆర్డీఏ, ఉద్యాన, సంక్షేమ శాఖలకు పారామీటర్లు నిర్దేశించామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి అదనపు కార్యదర్శి ఖుష్బూ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, సంక్షేమ అధికారి చిన్నయ్య, డీఈఓ రాజేందర్, సీపీఓ బాబూరావు, తహసీల్దార్ శ్వేతా, ఎంపిడిఓ వెంకటేశ్వ రరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సదుపాయాల కల్పనపై ఆదేశాలు



విశ్వంభర, భూపాలపల్లి : రేగొండ మండలంలోని రూపురెడ్డిపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతుల కోసం ఏర్పాటు చేసిన సదుపాయాలను పరిశీలించి, కొన్ని కీలక ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్నివిధమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే, వాటిని తక్షణమే పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్రాల ఇంచార్జీలదేనని ఆయన స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు వస్తే సహించబోమని, ఏమైనా లోపాలు తలెత్తితే ఇంచార్జీలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తేమ శాతం 17 వచ్చిన ధాన్యాన్ని జాప్యం లేకుండా కొనుగోలు చేయాలని సూచించారు. అలాగే, ట్యాగ్ చేసిన మిల్లులకు ధాన్యాన్ని వెంటనే తరలించాల్సిందిగా ఆదేశించారు. మిల్లులో జాప్యం జరగకుండా పర్యవేక్షణ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, డిఎస్పీ సంపత్ రావు, రైతు సహకార సంగం చైర్మన్ బుచ్చిరెడ్డి, పిఏసీఎస్ సీఈఓ జగన్మోహన్, కొనుగోలు కేంద్రం ఇంచార్జి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు నమోదుకు పత్యేక శిబిరాలు



విశ్వంభర, భూపాలపల్లి : ఓటు నమోదుకు ఈ నెల 23, 24 తేదీల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు భూపాలపల్లి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో శని, ఆదివారాల్లో రెండు రోజులు బీఎల్ఓలు అందుబాటులో ఉంటారని, వారికి నేరుగా ఓటు నమోదు కోరుతూ దరఖాస్తులు అందించవచ్చునని తెలిపారు. %వవ జశీ-వతీం.వఙఱ.స్త్రశీఙ.ఱఅ% ద్వారా దరఖాస్తు చేయవచ్చునని సూచించారు. ఓటరు ప్రత్యేక సవరణ కార్య హెల్ప్ లైన్ మొబైల్ యాప్లోనూ దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందని, ప్రత్యేక ఓటరు 2025లో భాగంగా ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఎన్నికల సంగం మరో అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఈ నెల 28 వరకు ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చునని, 1.1.2025 నాటికి 18 సంవత్సరాల వయసు నిండుతున్న వారు ఫాం-6లో ఓటు నమోదుకు ఆన్లైన్లో, ఆఫ్ లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

## శివుని గుట్టకు మట్టి రోడ్డు పనులు ప్రారంభం



**విశ్వంభర, వెల్దండ :** వెల్దండ మండల కేంద్రంలోని శివుని గుట్ట మీద వెలసిన శివయ్య స్వామి దర్శనానికి వెళ్లాలంటే సరైన రోడ్డు మార్గం లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భక్తుల విన్నపం మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ తన సొంత ఖర్చులతో రోడ్డు మార్గానికి గురువారం వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యన్నం భూపతిరెడ్డితో కలిసి వెంకటయ్య గౌడ్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత పురాతనమైన దేవాలయానికి సరైన మార్గం లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారని తన దృష్టికి తీసుకురావడంతో భక్తుల సౌకర్యార్థం వెంటనే పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రెడ్డి, మసిగుండ్ల వెంకటేష్, వెంకట్ రెడ్డి, అల్వాల్ రెడ్డి ,గుద్దటి కిష్టాల్. పురుషోత్త%శీ%చారి, మారేపెల్లి శ్రీను, కొత్తపేట శేఖర్, దాసరి మహేష్, బాదేపెల్లి రామకృష్ణ, ఉదుత పరమేష్, డేవిడ్,మట్ట శేఖర్,మట్ట శ్రీను, అన్నపు రామస్వామి,తుంగ శ్రీను, వద్దే రామస్వామి, పుట్ట శివ, విక్రమ్,గంగపురం శేఖర్, భరత్,తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో వసతులు కరువు



**విశ్వంభర, ఆమనగల్లు :** ఆమనగల్లు మండల తహశీల్దార్ కార్యాలయంలో వసతుల లేమి కొట్టొచ్చినట్టుగా కనబడుతుంది. కార్యాలయానికి వివిధ పనుల మీద వచ్చే సామాన్య ప్రజానీకానికి కార్యాలయం ఆవరణలో కూర్చోవడానికి కానీ, దరఖాస్తులు రాయడానికి కానీ ఎటువంటి వసతులు లేవు, చాలాసేపు నిలబడి తట్టుకోలేక చిన్నచిన్న రాళ్లపైన కూర్చుంటున్నారు. అధికారులు చూస్తున్న ఎవరు పట్టించుకోవడంలేదని కనీసం తాగడానికి మంచినీరు కూడా లేకపోవడంతో ప్రజలు పక్కన ఉన్న హోటళ్లను ఆశ్రయించి జేబులు ఖాళీ చేసుకుంటున్నామని తెలిపారు. ఇక మహిళలైతే కనీసం మూత్రశాలలు లేక చాలా అవస్థలు పడుతున్నారు. మండల రెవెన్యూ కార్యాలయానికి వివిధ దరఖాస్తుల ద్వారా ఆదాయం వస్తున్న కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారని బాధపడుతున్నారు మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చే రైతులు చాలా ఇబ్బంది పడుతున్నామని కార్యాలయంలో ఎవరు పట్టించుకునే వారు లేరని ఫిర్యాదులు కూడా పైరవీ కారులు, ప్రజా ప్రతినిధులు వెంట లేకపోతే పనులు జరగడం లేదని వాపోయారు. ఇకనైనా అధికారులు పట్టించుకోని వసతులు సమకూర్చాలని మండల ప్రజలు కోరుతున్నారు

## లయన్స్ క్లబ్ ఆఫ్ ఉయ్యూరు ఆధ్వర్యంలో పేద విద్యార్థికి ఆర్థిక సాయం



**విశ్వంభర, ఉయ్యూరు :** తేజ డిజిటల్స్ ఆవరణలో గురువారం ఉదయం జరిగిన కార్యక్రమంలో గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న ఉయ్యూరు పట్టణానికి చెందిన పేద విద్యార్థి పెదపాటి అభినయ్కు లయన్స్ క్లబ్ ఆఫ్ ఉయ్యూరు ఆధ్వర్యంలో చదువు అవసరాల నిమిత్తం పదివేల రూపాయలను ఆర్థిక సాయం చేశారు. ఉయ్యూరు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ నేరెళ్ల తేజ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న లయన్స్ క్లబ్ క్యాబినెట్ డిప్యూటీ సెక్రటరి నూకల వెంకట సాంబశివరావు, జోన్ చైర్మన్ యం.డి.ఇస్మాయిల్ లు విద్యార్థికి ఆర్థిక సాయం నగదును అందజేశారు. విద్యా సాయంలో తేజ ఫౌండేషన్ తరపున నేరెళ్ల వేణు 6000/- రూపాయలు, సుధీర్ టింబర్స్ నుండి నూకల వెంకట సాంబశివరావు 2000/-, యం. కె. అసోసియేట్స్ తరపున 2000/- రూపాయలు కలిపి మొత్తం 10,000 రూపాయలను పేద విద్యార్థికి అందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రెటరీ నెల్లి రాంబాబు , ట్రెజరర్ దినవహి ప్రసాద్ పాల్గొన్నారు.

## మైసమ్మ తల్లిని దర్శించుకున్న మల్లు రవి



విశ్వంభర, కడ్తాల్ : కడ్తాల్ మండల పరిధిలోని మైసిగండి మైసమ్మ బ్రహ్మోత్సవాలలో భాగంగా నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, పిసిసి కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మైసమ్మ ఆలయం బుధవారంలో శతచండీ హోమం నిర్వహించారు. హోమంలో తహసీల్దార్ జ్యోతీ అరుణ్ కుమార్ దంపతులు, రామావత్ భాస్కర్ ఆలయ నిర్వాహకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయ ట్ర స్ట్ చైర్మన్ శిరోలీ పంతూనాయక్, ఈవో స్నేహలత, ఆలయ నిర్వాహకులు భాస్కర్నాయక్, అరుణ్కుమార్, టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, ఆలయ అర్చక సిబ్బంది యాదగిరిస్వామి, రాములు, కృష్ణ, చంద్రయ్య, వెంకటేశ్, శ్రీనివాస్, హర్షవర్ధన్, విజయ్, రామకృష్ణ, మహే శ్, కుమారస్వామి, భక్తులు పాల్గొన్నారు

## అస్వస్థతకు గురైన పాత్రికేయుడికి ఎన్ఆర్ఐ మిత్రుల ఆర్థిక సహాయం

విశ్వంభర, త్రిపురారం : అస్వస్థతకు గురైన సీనియర్ పాత్రికేయులు, తెలంగాణ ఉద్యమకారుడు చల్లభట్ల వెంకట్రామ్ రెడ్డికి ఎన్నారై మిత్రులు ఆర్థిక సాయం అందజేశారు. తన తోటి పదవ తరగతి ఎన్నారై మిత్రులు మజ్జిగపు జానకిరాంరెడ్డి, 25000 వేల రూపాయలు, కామిరెడ్డి గోవర్ధన్ రెడ్డి 20వేల రుపాయలు, అజిస్ మియా 4 వేల రూపాయలు కలిపి ఆస్పత్రి వైద్య ఖర్చుల నిమిత్తం గాను ఈ ఆర్థిక సహాయాన్ని తన తోటి పదవ తరగతి మిత్రులైన అనుముల శ్రీనివాస్ రెడ్డి, అనుముల వెంకట్ రెడ్డి,పులిజాల విష్ణు కుమార్ , పోలిశెట్టి యాదగిరి ల ద్వారా అందజేశారు.

## ఎమ్మెల్యే వీరేశం ఆధ్వర్యంలో మంత్రి కోమటిరెడ్డిని కలిసిన సిరిగిరెడ్డి మల్లారెడ్డి



విశ్వంభర, రామన్నపేట: యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం ఆధ్వర్యంలో రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిసారు. రామన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి ఇటీవలే వలిగొండ-రామన్నపేట మార్కెట్ కమిటీ వైస్-చైర్మన్ గా నియామకం అయిన సందర్భంగా మంత్రి కోమటిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఖరీదైన వైద్యాన్ని నిరుపేదలకు ఉచితంగా అందజేయాలన్నదే మా తపన

### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



విశ్వంభర, ఆమనగల్లు : పేద ప్రజలకు ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందించాలన్నదే మా తాపత్రయమని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలియజేశారు. ఆయన అమనగల్లు పట్టణంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా నడుస్తుందని గురువారం 640 మందికి పైగా పరీక్షలు నిర్వహించగా దాదాపు 260 మంది వరకు కంటి అద్దాల పంపిణీ చేశామని, 36 మంది పేషంట్ల కు కంటి శుక్లాల ఆపరేషన్లకు ఎంపిక చేశామని తెలిపారు. ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నరేందర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, చంద్ర శేఖర్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పైచదువుల కోసం రూ.20 వేలు ఆర్థిక సాయం



విశ్వంభర, తుంగతుర్తి : సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలం కాసర్లపాడ్ గ్రామనికి చెందిన ఓగోటి దివ్య తండ్రి లింగయ్య, కూతురు కి పైచదువుల కొరకు 20,000/- రుపాయలు ఎమ్మెల్యే మందుల సామేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో చదువుకునే పేద విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టుతున్న ఉద్యోగ అవకాశాలు, సంక్షేమ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలోకి రావాలని కోరారు.

## ప్రభుత్వ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం చేయండి



విశ్వంభర, భూపాలపల్లి : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. ఈ నెల 19వ తేదీ నుండి వచ్చే నెల 7వ తేదీ వరకు ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన, ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి మండలం గొల్ల బుద్ధారంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు నిర్వహిస్తున్న ప్రజాపాలన కళాయాత్రలో శాసనసభ్యులు పాల్గొన్నారు. ఓనపాకల కుమార్ కళాబృందం, సభ్యులు నిర్వహిస్తున్న కళాయాత్ర ప్రజలలో ప్రభుత్వం చేపట్టిన పథకాలు, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించడానికి ప్రాముఖ్యతనిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్మల ప్రవీణ్ కుమార్, చిలుముల మధుబాబు, పులి రాధిక, జాడి సుమలత, సేగ్గం శిరీష, కాస స్వాతి, గడ్డం నాగమణి, చీకట్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సుదర్శన్ రావు సంచిక మంత్రికి అందజేత



విశ్వంభర, ఎల్బీనగర్ : ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు పెంటమ రాజు సుదర్శన్ రావు సంచిక -2024 ను తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక , పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కు ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ చైర్మన్ రామచంద్రరావు బుధవారము శిల్పకళా వేదికలో అందజేశారు. ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ సుదర్శన్ రావు సాంప్రదాయ కుటుంబంలో పుట్టిన వారు సామాజిక స్పృహత అంటరానితనం పై పోరాటం చేసి దళితులకు ఆలయ ప్రవేశం కల్పించిన సంఘ సంస్కర్తని కొనియాడారు.

## రైతులకు ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నాం..



విశ్వంభర, భూపాలపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం రోజున భూపాలపల్లి గ్రామీణ మండలంలోని కమలాపూర్, నాగారం, ఆజంనగర్, నందిగామ, దీక్షకుంట, పంబాపూర్, గొల్లబుద్ధారం, నేరేడుపల్లి, వజినేపల్లి, గొర్లవీడు, కొంపల్లి, ఎస్.ఎం కొత్తపల్లి గ్రామాలల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జీఎస్సార్ పాల్గొని కేంద్రాలను ఓపెన్ చేశారు. అనంతరం ఆయా కేంద్రాల వద్ద ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులెవరూ దళారుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వం నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని సూచించారు. ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. పేదలకు, రైతాంగానికి మేలు చేయాలని ప్రజా ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు. రైతు రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందని, దేశంలో ఏ రాష్ట్రంలో చేయనటువంటి రెండు లక్షల రుణమాఫీని చేసిందని గుర్తు చేశారు. సంక్రాంతి నుంచి పేదలకు, స్కూలు విద్యార్థులకు, హాస్టళ్లకు సన్న బియ్యం ఇవ్వబోతున్నట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. గతంలో పనిచేసిన ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి లేదని బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడు రైతాంగాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. మండలంలోని చికెన్ పల్లి గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి పున: ప్రతిష్టాపన భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ నేతలతో పాల్గొని కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేశారు.

## ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ను ప్రారంభించిన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



విశ్వంభర, హైదరాబాద్ : ప్రపంచ మత్స్యకార దినోత్సవ ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని అంబేద్కర్ గ్రౌండ్ వద్ద ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ స్టాల్స్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా ఆల్ ఇండియా ఫిషర్మెన్ కాంగ్రెస్ జాతీయ చైర్మన్ అర్మస్ట్రాంగ్ ఫెర్నాండో హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలోని పలువురు మత్స్యకారులకు ప్రముఖుల చేతుల మీదుగా ఉత్తమ సేవా పత్రాలను అందజేశారు. అలాగే రాష్ట్ర మత్స్యశాఖ ఉన్నత అధికారులకు ఉత్తమ సేవలు అందించినందుకుగాను పలువురు అతిథుల చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నేత మాజీ పీసీసీ హన్మంతరావు, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, తెలంగాణ ఇండస్ట్రీయల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం నాగరికరీ, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, పలువురు కార్పొరేషన్ చైర్మన్లు, నాయకులు పాల్గొన్నారు .

## మార్షల్ ఆర్ట్స్ సన్ పవర్ కప్ 2024

### పోస్టర్‌ను విడుదల చేసిన తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు



విశ్వంభర, ఎల్బీనగర్ : డిసెంబర్ ఒకటవ తేదీన సన్ పవర్ మార్షల్ ఆర్ట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఫౌండర్ అండ్ డైరెక్టర్ డాక్టర్ బి.చందర్ రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 23 వ రాష్ట్రస్థాయి మార్షల్ ఆర్ట్స్ చాంపియన్ షిప్ 2024 కరాటే పోటీల పోస్టర్ ను ఎల్బీనగర్ ఏబిసి హైస్కూల్ లో విడుదల చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా గంధం రాములు మాట్లాడుతూ కరాటే మార్షల్ ఆర్ట్స్ అనేది మానవ జీవితంలో చాలా ముఖ్యమైనది అని తమను తాము ఆత్మరక్షణతో రక్షించుకొనుటకు కరాటే దోహదపడుతుందని, ముఖ్యంగా బాలికలు మహిళలకు కరాటే మార్షల్ అనేది కచ్చితంగా అవసరం అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు ఉద్యోగుల సంఘం ప్రైవేట్ టీచర్స్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు అజయ్ కార్తీక్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ గౌడ్, ఏబిసి హైస్కూల్ ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ కృష్ణ, ప్రైవేట్ టీచర్స్ వింగ్ నాయకులు మల్లయ్య , రవీందర్ , ప్రసాద్ , భుజంగం, గోవింద రావు, శివ తదితరులు పాల్గొన్నారు.


## చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో చండూర్ మండలం మొదటి స్థానం

- టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ చాటిన గాంధీజీ విద్యార్థులు
- విజేతలకు ఘన సన్మానం చేసిన ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు



విశ్వంభర, చండూర్ : జనవిజ్ఞాన వేదిక తెలంగాణ ప్రతి సంవత్సరం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలు-2024 కార్యక్రమంలో భాగంగా బాలబాలికల విద్యా, విజ్ఞానం, వికాసం కోసం నిర్వహించే మండల స్థాయి టాలెంట్ పోటీ పరీక్షలలో చండూరు మండలంలోని అన్ని పాఠశాలలు పాల్గొనగా, గాంధీజీ విద్యాసంస్థలకు చెందిన పందిరి శివప్రియ (10 వ తరగతి), శిరంశెట్టి అక్షర (9వ తరగతి) , యం.ఇందు (8వ తరగతి) విజయదుందుభి మ్రోగించి మండల మొదటి స్థానం సాధించి జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. విజేతలను ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అభినందించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ నెల 28 వ తారీఖున జిల్లా కేంద్రం నల్లగొండలో జరిగే జిల్లా స్థాయి పోటీలలో విజయం సాధించి, రాష్ట్ర స్థాయిలో గాంధీజీ పాఠశాలకు కీర్తి, ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, విజయ కుమారి,యాదగిరి, విజయ్ తదీతరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దేప భాస్కర్ రెడ్డి



విశ్వంభర, మహేశ్వరం: మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ కుమార్తె శివాని, శేషు ముదిరాజ్ ల వివాహం శంషాబాద్ లో మల్లిక కన్వెన్షన్ హాల్ జరిగిన వివాహానికి హాజరై నూతన వధూవరులను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు టిపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సామిడి గోపాల్ రెడ్డి,బొక్క భూపాల్ రెడ్డి,నందిగామనరసింహ,శివగల్ల యాదయ్య,రఘుపతి, జంగయ్య,యూసుఫ్ ఖాద్రి,రాజు నాయక్,చెపంగి ప్రవీణ్,ప్రశాంత్ రెడ్డి, గల్ల శ్రీకాంత్,రాజేంద్ర, ప్రసాద్,శివ, శశికాంత్ రెడ్డి, ఫజిల్ ఖాద్రి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 28వ డివిజన్‌లో రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

### ముఖ్యఅతిథిగా విచ్చేసిన టిపిసిసి ఉపాధ్యక్షులు వజ్రేష్ యాదవ్, మేయర్ అజయ్ యాదవ్



విశ్వంభర, మేడ్చల్ : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ కార్పొరేటర్ చీరాల నరసింహ ఆధ్వర్యంలో టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ,మేయర్ అజయ్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై డివిజన్ లోని శ్రీ సాయి ఎంక్లేవ్, ఎస్సీ బస్తీలో 50 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్, సిసి రోడ్లు, డ్రైనేజీ పనుల నిర్మాణ కోసం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ లో కనీస సదుపాయాలను మెరుగుపరచడానికి ప్రభుత్వము నుండి నిధులను సమీకరించి నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు. అంతే కాకుండా డివిజన్లో ఇప్పటికే చాలావరకు రోడ్డు, డ్రైనేజీ, మంచినీటి వ్యవస్థ పనులు పూర్తయ్యాయని ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ఇంకా ఎలాంటి సమస్య ఉన్నా కానీ తన దృష్టికి తీసుకురావాలని మేయర్ కాలనీ వాసులను కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, పార్టీ అధ్యక్షులు పోగుల నరసింహారెడ్డి, విశ్వం గుప్తా, దానగల యాదగిరి, చంటి శ్రీను 28వ డివిజన్ అధ్యక్ష ,కార్యదర్శులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయండి: అందోజు రవీంద్ర చారి



విశ్వంభర, ఎల్బీనగర్ : భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీన కొత్తపేటలోని బాబు జగ్జీవన్ రావు హాల్ లో జరుగు నియోజకవర్గ జనరల్ బాడీ మీటింగ్ ను జయప్రదం చేయాలి అని సి.పి.ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి అన్నారు. బుధవారం సిపిఐ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గ కన్వీనర్ సామిడి, శేఖర్ రెడ్డి అధ్యక్షతన హయత్ నగర్ మండల పార్టీ కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశానికి సంబంధించినటువంటి కరపత్రాన్ని ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన పార్టీ ఏదైనా ఉందంటే అది భారత కమ్యూనిస్ట్ పార్టీ మాత్రమేనని, శతజయంతి ఉత్సవాలను ఎల్బీనగర్ నియోజకవర్గంలోని,అన్ని శాఖల్లో ,వాడవాడలా జరపాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పైమీద, సరూర్నగర్ మండలం కార్యదర్శి బాతరాజు నరసింహ, హయత్ నగర్ మండల సమితి కార్యదర్శి శేషరాజు పల్లి శ్రీదేవి , మగ్రి శోభన్, రాములు , సుధాకర్ , నాగరాజు, సౌజన్య , సౌజన్య,జయంత్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడకి మెడికల్ కళాశాల మంజూరు చేయాలి: మిర్యాలగూడ ఎమ్మెల్యే బి.ఎల్.ఆర్

### నూతన డయాలసిస్ మిషన్స్ ను ఏర్పాటుచేసి ప్రారంభించిన ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



విశ్వంభర, మిర్యాలగూడ: ఏరియా ఆసుపత్రిలో త్వరలోనే దాతల సహకారంతో 15లక్షలతో మౌలిక వసతుల ఏర్పాటు చేస్తామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్ తెలిపారు. మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రస్తుతం ఉన్న 5 డయాలసిస్ మిషన్స్ సరిపోక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అనిఎమ్మెల్యే కి ఫిర్యాదు చేయడంతో నూతనంగా 5 డయాలసిస్ మిషన్స్ ని నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి ,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ లు ఏర్పాటుచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రతీ పేద మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రినీ కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా తీర్చిదిద్దాలని సంకల్పించాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ , హాస్పిటల్స్ సిబ్బంది, పలువురు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా ఆరోగ్య కేంద్రం తనిఖీ

### జిల్లా ప్రోగ్రామ్ అధికారి



విశ్వంభర, మహబూబాబాద్ బీ గురువారం మెటర్నల్ చైల్డ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సారంగం, దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో థియేటర్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రికార్డులను పరిశీలించి, ఆన్లైన్ లో అప్డేట్ చేసుకోవాలని, గర్భిణీ స్త్రీలకు కావలసిన ఆరోగ్య సేవలు అందించాలని, ట్యాగ్ ఫెసిలిటీసులకు పంపించాలని, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో ఉన్న స్త్రీ వైద్య నిపుణురాలు చే పరీక్ష చేయించుకోవాలని, అవసరమైతే స్కానింగ్ కూడా తీయబడునని, గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అదేవిధంగా మందుల స్టోర్ రూమ్ ను , వార్డ్స్ ని, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ చైతన్య, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి.రాజు, మరియు వైద్య సిబ్బంది సూపర్వైజర్ సుజాత, ఫార్మసిస్ట్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## వెంటనే రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



విశ్వంభర, ఎల్బీనగర్ : బి.ఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని తెలంగాణ చౌరస్తా వద్ద తక్షణమే రోడ్డు ప్రక్కనే ఉన్న కృష్ణ వాటర్ ఛాంబర్, ట్రాన్స్ఫార్మర్స్, స్తంభాలు వెనక్కు జరిపి రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుదీర్ రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చౌరస్తా మీదుగా దాదాపు 50 కాలనీవాసులు నిత్యం రాకపోకలు సాగిస్తారు. నేపథ్యంలో ఉదయం, సాయంత్రం వేళల్లో వివాహాలు ఉన్న రోజుల్లో ప్రజలు తీవ్రమైన ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొనడం జరుగుతుంది. పనులు పూర్తి అయితే ప్రజలకు ట్రాఫిక్ సమస్యల నుంచి విముక్తి లభిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డినగర్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, సుమన్ గౌడ్, అనిల్ చౌదరి, ప్రభాకర్ రెడ్డి, పొగుల రాంబాబు, శివ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్ కేర్ ఫార్మసీ మెడికల్‌ని ప్రారంభించిన మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్




విశ్వంభర, కడ్తాల్ : మండల కేంద్రంలో ముదివెన్ గ్రామానికి చెందిన ఆర్ మహేష్ నూతనంగా ప్రారంభించిన వెల్ కేర్ ఫార్మసీ మెడికల్ అండ్ జనరల్ స్టోర్ ని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ యువత స్వయంకృషితో ఎదగాలని, ఎదిగిన వాళ్ళు నలుగురికి ఉపాధి కల్పించాలని సూచించారు. అలా యువత నలుగురు ఉపాధి కల్పించినప్పుడే దేశం అభివృద్ధి లోకి పయనిస్తుందని సూచించారు. ఈ సందర్భంగా మహేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కిషన్ జగన్ శ్రీకాంత్ రాజు నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలలో సమస్యలను వెంటనే పరిష్కరించాలి: కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




విశ్వంభర, చార్మినార్ : దారుషిఫాలోని ప్రాథమిక పాఠశాలలో గల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిహెచ్ఎంసి అధికారులకు హైదరాబాద్ జిల్లా మేజిస్ట్రేట్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు. బుధవారం హైదరాబాద్ విద్యాశాఖ అధికారి రోహిణి తో కలిసి ప్రభుత్వ అంధుల ప్రాథమిక పాఠశాల, దారుషిఫా, బహదూర్పురా మండల్ ను సందర్శించి పాఠశాలలో సమస్యలను ప్రధానోపాధ్యాయులు మందాడి వెంకట్ రెడ్డి, ఇతర ఉపాధ్యాయులు , విద్యార్థుల ద్వారా తెలుసుకొని వాటిని పరిష్కరించవలసిందిగా జిహెచ్ఎంసి అధికారులకు సూచించారు.

## చిన్నారులకు పలకల పంపిణీ



విశ్వంభర, పెద్ద శంకరంపేట: అంగన్వాడి చిన్నారులకు దివంగత ఆచూరి శేషాచారి డిసిసిబి మాజీ డైరెక్టర్ జన్మదిన సందర్భంగా పలకలు పంపిణీ చేశారు. గురువారం పెద్ద శంకరంపేటలోని తొమ్మిదవ నెంబర్ అంగన్వాడి కేంద్రంలో విద్యను అభ్యసిస్తున్న చిన్నారులకు దివంగత నేత డిసిసిబి డైరెక్టర్ ఆసురి శేషాచారి జయంతి సందర్భంగా విద్యార్థులకు పలకలను సూపర్వైజర్ పుష్పలత చేతుల మీదుగా ఆయన కుటుంబ సభ్యులు పంపిణీ చేశారు.

## ఉత్తమ మత్స్య సహకార సంఘాల ప్రతినిధులకు సన్మానం



విశ్వంభర, హైదరాబాద్ : మత్స్య దినోత్సవం సందర్భంగా నెక్లెస్ రోడ్ లో ఏర్పాటు చేసిన ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ ను తెలంగాణ స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ మత్స్య సహకార సంఘాల ప్రతినిధులకు అవార్డుతో సన్మానించారు. రాయదుర్గం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు నీలం సుధీర్ కుమార్‌ని రాష్ట్ర ఫిష్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, రాష్ట్ర విత్తనాభివృద్ధి శాఖ చైర్మన్ అన్వేష్ రెడ్డి, సుధీర్ కుమార్‌ని ఘనంగా సన్మానించారు.

# ఏరోస్పేస్‌లో యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు: మంత్రి శ్రీధర్ బాబు

- రఘువంశీ ఏరోస్పేస్ యూనిట్ తయారీ కేంద్రానికి శంకుస్థాపన
- మామిడిపల్లి హార్డ్ వేర్ పార్క్ లో వేలాదిమందికి ఉద్యోగాలు: కే ఎల్ ఆర్





విశ్వంభర, మహేశ్వరం : గత దశాబ్దన్నర కాలంలో ఏరోస్పేస్‌లో అపారమైన అవకాశాలు వచ్చాయని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఆకాశమే హద్దుగా యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు డిఫెన్స్, వైమానిక రంగాల్లో ఎదిగేందుకు అవకాశం ఉందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు మహేశ్వరం నియోజకవర్గం మామిడిపల్లి గ్రామంలోని హార్డ్ వేర్ పార్క్ లో రఘువంశీ ఏరోస్పేస్ తయారీ యూనిట్ కేంద్రానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు తో పాటు నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కే ఎల్ ఆర్ మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలో హార్డ్ వేర్ పార్క్, ప్యాబ్ సిటీ, ఫోర్త్ సిటీ అనేక అంతర్జాతీయ కంపెనీలు ఉన్నాయని అందువల్ల స్థానిక యువతీయువకులకు బోలెడన్నీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరుకుతాయన్నారు. కంపెనీలకు తగినట్లు స్కిల్స్ డెవలప్మెంట్ చేసుకోవాలని సూచించారు. రఘువంశీ ఏరోస్పేస్ ను 20 ఏళ్ల క్రితం 10 మంది ఉద్యోగులతో తన తండ్రి ప్రారంభించారని నేడు 2000 మందికి ఉపాధి కల్పించే సంస్థగా ఎదగటం గర్వంగా ఉందని ఛైర్మన్ రఘువంశీ అన్నారు. ఈకార్యక్రమంలో టిఎస్ఎల్ఎల్ సి. ఎం డి విష్ణువర్ధన్ రెడ్డి, ఏరోస్పేస్ . డిఫెన్స్ డైరెక్టర్ ప్రవీణ్, డి ఆర్ డి ఓ శాస్త్రవేత్త యు. రాజబాబు, భారత్ బయోటిక్ సి ఎల్ ఎల్. ఈ డి ఛైర్మన్ సాయి ప్రసాద్ సహా కంపెల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కొదుమూరి దయాకర్ రావుకు ఘనంగా సన్మానం



విశ్వంభర, హైదరాబాద్ : టిపిసీసీ సేవాదళ్ కార్యదర్శి కొదుమూరి దయాకర్ రావు కు కాంగ్రెస్ పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సేవాదళ్ జాతీయ అధ్యక్షులు శ్రీలాల్ జి దేశాయ్ చేతుల మీదుగా సత్కారం చేసారు. కోదుమురి దయాకర్ ౹రావు టీపిసీసీ సేవాదళ్ కార్యదర్శిగా కాంగ్రెస్ పార్టీకి సేవాదళ్ తరపున చేస్తున్న పలు సేవ కార్యక్రమాలును అభినందించారు. ఈ సందర్బంగా కోదుమురి దయాకర్ రావు మాట్లాడుతూ సేవాదళ్ బాధ్యత చాలా గొప్పదనీ, నెహ్రూ అధ్యక్షులుగా మొదలైన సేవదళ్ ప్రస్థానం అనేక గొప్ప కార్యక్రమాలు చేసిందని గుర్తు చేసారు. దేశాన్ని ఐక్యం చేసేందుకు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర నిర్వహించారు. ఆ సమయంలో సేవదళ్ ఎంతో సేవలు చేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ లో పని చేసే వారికి తప్పకుండా గౌరవం దక్కుతుంది. సేవాదల్ కార్యకర్తల పనితీరు ఆదర్శంగా ఉంటుంది. కరోనా సమయంలో దేశంలో సేవాదల్ అద్భుతమైన పనితీరు చూపించింది. సేవాదల్ కాంగ్రెస్ పార్టీ కి ఎంతో ముఖ్యమైన పాత్ర పోషించే విభాగం.. అందులో పనిచేసే వారికి చాలా గౌరవం ఉందని ఈ సందర్బంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ , తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దీప్ దాస్ మున్షి , కే కేశవరావు , వి హనుమంత రావు , ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ , సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ , నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యలకు పరిష్కారం చూపేలా వార్తా కథనాలుండాలి

### టీజేఏ ప్రెస్ క్లబ్‌ను ప్రారంభించిన ఆర్డీఓ శ్రీనివాసులు




విశ్వంభర, సూర్యాపేట : హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఇందిరా చౌక్ వద్ద తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ వ్యవస్థాపకులు ఎన్.యు.జే(ఐ) మాజీ జాతీయ అధ్యక్షుడు ఉప్పల లక్ష్మణ్, టీజేఏ రాష్ట్రఅధ్యక్షులు రమణారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్ నాథ్, టిజేఏ నల్గొండ జిల్లా అధ్యక్షుడు వాసుదేవరావుల ఆదేశాల మేరకు టీజేఏ సూర్యాపేట జిల్లా కమిటీ అధ్యక్షుడు షేక్ సైదా ఆధ్వర్యంలో గురువారం హుజూర్ నగర్ రాజ్యసభ మండలాధికారి శ్రీనివాసులు ముఖ్య అతిథి గా పాల్గొని టీజేఏ జిల్లా కమిటీ ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ప్రారంభించి కేక్ కట్ చేసి జిల్లా కమిటీ జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి జర్నలిస్టుల కార్యాలయం హుజూర్ నగర్ నియోజక వర్గంలో పెట్టడం శుభ పరిణామమని జిల్లా వ్యాప్తంగా ప్రజల సమస్యలకు పరిష్కరం చూపేలా, జిల్లాని అభివృద్ధి బాటలో నడిపేలా వార్తా కథనాలుండాలని జర్నలిస్టు మిత్రులందరికీ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా టిజేఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు షేక్ సైదా కమిటీ సభ్యులతో కలిసి ఆర్డీవోను శాలువాతో సత్కరించారు. అనంతరం అధ్యక్షుడు షేక్ సైదా మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ప్రజల సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టిజేఏ ముందుంటుందని, జర్నలిస్టుల రక్షణ, సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించా లన్నారు. ఈ కార్యక్రమంలో టీజేఏ జర్నలిస్టులు జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్ర చారి, షేక్ నవాబ్ జాని,నందిగామ నాగేందర్, మహమ్మద్ యాసిన్ బాబా,షేక్ జానిపాషా, షేక్ రహీం మౌలానా, మహమ్మద్ ఖయ్యూమ్,షేక్ నయీమ్, కొత్తపల్లి మధుసూదన్, పెందుర్తి సతీష్, కొమ్ము మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్రులకు ప్రభుత్వం అండ: ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



విశ్వంభర, జగిత్యాల : పట్టణ గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయనిధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పాల్గొని జెండా ఆవిష్కరణ చేసారు. ఎమ్మెల్యేకు చేపలును గంగా పుత్ర సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ గంగపుత్రులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అలాగే ప్రజలు మాంసం విషయంలో చేపలు ప్రధానంగా తీసుకోవాలని విటమిన్లు పుష్కలంగా ఉన్నటు వంటి చేపలను తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని అంతర్జాతీయ మత్స్యకార దినోత్సవం సందర్భంగా ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయనిధి ఫౌండేషన్ అధ్యక్షులు సముద్రాల తిరుపతి, జగిత్యాల వాణి నగర్ కౌన్సిలర్ జుంబర్తి రాజ్ కుమార్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు (జగిత్యాల జిల్లా డీఎఫ్ సీఎస్ చైర్మన్, పల్లికొండ ప్రవీణ్, చైర్మన్ ఆర్ముల పవన్ ఉపాధ్యక్షులు బద్దెల గంగ రాజ్యం జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆర్ముల ఉమేందర్, చిట్యాల నారాయణ, శ్రీనివాస్, పల్లికొండ రవి వర్మ, కోండ్రు ప్రమోద్, వెలగటూర్ ఫిషర్ మెన్ మండల అధ్యక్షులు గుమ్మల వెంకటేష్, సంఘం సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## రాచకొండను పర్యాటక కేంద్రంగా మార్చడానికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలి

### కడారు అంజిరెడ్డి



విశ్వంభర, సంస్థాన్ నారాయణ పురం: చారిత్రక రాచకొండను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచడానికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కకు రాచప్ప సమితి ప్రధాన సలహాదారులు కడారు అంజిరెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం గాంధీ భవన్ లో జరిగిన కార్యక్రమంలో వినతి పత్రం అందజేస్తూ, రాచకొండ ప్రదేశం పర్యాటకంగా ఎంతో అనువైనదని పేర్కొంటూ, గత ప్రభుత్వం ఏమాత్రం పట్టించు కోలేదని, అభివృద్ధికొరకు 100 కోట్లు నిధులు కేటాయించాలని కెసిఆర్ కు విన్నవించామన్నారు. పర్యాటక శాఖ రాచకొండ పట్ల నిర్లక్ష్యం వహించిందనీ భువననగిరి ఖిల్లా కు ఆమోదం తెల్పిందనీ తెలిపారు.రాచకొండ చారిత్రక కట్టడాలు, గుళ్ళు, గోపురాళ్లు, ఆనవాళ్లు పరిరక్షించ డానికి నిధులు కేటాయించాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాచకొండ అభివృద్ధికి చొరవ చూపుతారని ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. రాచకొండ అభివృద్ధి దిశలో అడుగు వేస్తే ఇక్కడున్న గిరిజనులకు ఉపాధి తో పాటు, పర్యాటక రంగానికి ఆదాయం వస్తోందని వారు వివరించారు.

## భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన



విశ్వంభర, వేంపేట: జగిత్యాల జిల్లా మెట్ పల్లి వేంపేట గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ బిల్డింగ్ పనులు నేడు ప్రారంభం 2 సంవత్సరాల క్రితం మంజూరు అయినాటువంటి గ్రాంట్ స్థలం లేక ఇప్పటి వరకూ నిర్మాణం చెప్పటలేదు. ఇట్టి విషయం తెలుసుకొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష్యుడు అల్లూరి మహేందర్ రెడ్డి, చోరువ తీసుకోని మాజీ సర్పంచ్ మారంపల్లి శ్రీనివాస్, గుములాపూర్ మాజీ ఎంపీటీసీ వెంకటేష్ ను ఒప్పించి వారి స్వంత భూమి 3 గుంటలు గ్రామానికి తీసుకోని అందులో ఈ సబ్ హెల్త్ సెంటర్ నిర్మించడం జరుగుతుంది. అడుగగానే భూమి ఇచ్చినా వారికీ అల్లూరి మహేందర్ రెడ్డి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ భూమి పూజ కార్యక్రమం లో మండల స్పెషల్ ఆఫీసర్, మండలవైద్య అధికారి సత్యనారాయణ గౌడ్, అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, పంచాయతీ ఇంజనీర్ అన్వర్, మాజీ సర్పంచ్ మారంపెల్లి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పల్లి శేఖర గౌడ్, మాజీ ఎంపీటీసీ లు వెంకటేష్, శేఖర గౌడ్, గ్రామ కార్యదర్శి అశోక్, కాంటాక్టర్ గంగారెడ్డి, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు

## గురు స్వామికి సన్మానం



విశ్వంభర, పెద్ద శంకరంపేట : మండల అయ్యప్ప సేవా సంఘం గురుస్వామి రామచంద్ర చారి స్వామికి అయ్యప్ప స్వాములు గురువారం సన్మానించారు. గత 32 సంవత్సరాలు గా అయ్యప్ప స్వామి దీక్ష తీసుకుంటూ అయ్యప్ప దీక్ష చేస్తున్న రామచంద్ర చారి గురుస్వామికి హైదరాబాదు నుండి మాలధారణ కోసం వచ్చిన అయ్యప్ప స్వాములు సన్మానం చేశారు. హైదరాబాదులోని బీరంగూడ ప్రాంతంలో ఉండే అయ్యప్ప స్వాములు ప్రతి సంవత్సరం పెద్ద శంకరంపేటలోని వేణుగోపాల స్వామి ఆలయంలో రామచంద్ర చారి గురుస్వామి చేతుల మీదుగా మాల ధారణ చేస్తూ వస్తున్నారు. ఆకోవలోని గురువారం మణికంఠ స్వాముల తో పాటు పలువురు స్వాములు మాలధారణ చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ స్వాములు గురు స్వామిని భక్తితో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మురళి పంతులు గురుస్వామి, రాజు గురుస్వామి, సుదీర్ గురుస్వామి, సురేంద్ర గురుస్వామి, అనిల్ స్వామి, నాగేంద్రబాబు, స్వామి తోపాటు పలువురు స్వాములు పాల్గొన్నారు.

## రైతులతో కేంద్రమంత్రి ముఖాముఖి

విశ్వంభర, భూపాలపల్లి : రేగొండ మండలం, రూపిరెడ్డిపల్లి రైతు సహకార సంగంలో కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ సహాయమంత్రి నిముబెన్ జయంతిబాయి బంబానియా రైతులతో ముఖాముఖీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, రైతులు భూసారానికి అనుగుణంగా ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేయడం ద్వారా అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. రైతుల సౌకర్యార్థం కేంద్ర ప్రభుత్వం సి డబ్ల్యూ సి (కేంద్ర సురక్షిత నిల్వ కేంద్రాలు)లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు, ముఖ్యంగా కిసాన్ సమ్మాన్ నిధి గురించి వివరించారు. ఈ పథకం ద్వారా రైతులకు సంవత్సరంలో రెండు విడతలుగా ఆర్థిక సాయం అందుతుందని ఆమె తెలిపారు. రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందని హామీ ఇచ్చారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం యాస్పిరేషనల్ బ్లాకులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. రైతులు సంఘటితంగా రైతు ఉత్పత్తి సంఘాలను ఏర్పాటు చేసుకుని వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించి ఆర్థికాభివృద్ధి సాదించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కార్యదర్శి ఖుష్బూ, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందిని సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే సబితా



విశ్వంభర, మహేశ్వరం : గొల్లూర్ గ్రామ పంచాయితీ సిబ్బంది సబితా ఇంద్రారెడ్డికి వారి బాధను చెప్తూ మాకు జీతాలు రాక దుర్భరమైన పరిస్థితులలో ఉన్నామని ఇల్లు గడవడం కష్టంగా ఉందనీ, మాకు సకాలంలో జీతాలు వచ్చేలా చెయ్యమని వాపోతూ కన్నీరుమున్నీరుగా విలపించారు. వారిని ఓదార్చి ధైర్యం చెప్పిన సబితా ఇంద్రారెడ్డి. పంచాయతీ కార్యదర్శితో మాట్లాడే ప్రయత్నం చేసినా కార్యదర్శి లైన్లోకి రాలేదు. త్వరలో మీ సమస్యల గురించి సంబంధిత అధికారులతో మాట్లాడతా అని చెప్పారు. ఈ రేవంత్ ప్రభుత్వం కాంగ్రెస్ ఏర్పడిన నాటినుండి పంచాయతీలను నిర్లక్ష్యం చేసే ప్రయత్నం చేస్తోందని, ఇది ఇలాగే కొనసాగితే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పంచాయతీ సిబ్బంది ప్రభుత్వం పై తిరగబడడం ఖాయమని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి వారితో పాటు గొల్లూర్ బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ గౌడ్ , బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రజలు టీజీఎస్ ఆర్టీసీ సేవలు వినియోగించుకోవాలి



విశ్వంభర, భూపాలపల్లి : భూపాలపల్లి జిల్లా లోని భూపాలపల్లి, కాటారం ,మహాదేవపూర్, కాళేశ్వరం ఏరియాల్లో లాజిస్టిక్స్ ఏటీఎం వి రామారావు, లాజిస్టిక్స్ కరీంనగర్ రీజనల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ జి రాజు కౌంటర్లను సందర్శించారు. హైదరాబాదులో హెూమ్ డెలివరీ గురించి ఏజెంట్లకు సూచించారు. కాళేశ్వరం ,పరిసర గ్రామాల ప్రజలు,మరియు, సరిహద్దు ప్రాంతం అయిన మహారాష్ట్ర సిరివంచ ,అంకిసా,అసరెల్లి,ప్రాంత ప్రజలు టి జి ఎస్ ఆర్ టి సి లాజిస్టిక్స్ సేవలను వినియోగించుకోవాలనీ కాళేశ్వరం లాజిస్టిక్స్ ఏజెంట్ రాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## శ్రీకృష్ణ గోశాలకు వరిగడ్డి దానం

విశ్వంభర, షాద్ నగర్: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో సోలిపూర్ శ్రీ చౌడమ్మ గుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో గల గోశాలలోని గోవుల కోసం ఒక ట్రాక్టర్ లోడ్ వరిగడ్డి దానం ఎల్లికట్ట గ్రామానికి చెందిన చంద్రయ్య తండ్రి అడువయ్య దానం చేసారు. ఆవులను పరిశీలించారు. గో సేవా మహా పుణ్యమని, ప్రతి ఒక్కరూ గోవును పూజించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ గోవుల కోసం ఇలాంటి సేవ కార్యక్రమం చేయాలని వారు కోరారు. ఆరవ వార్డు కౌన్సిలర్ లతాశ్రీ, శ్రీశైలం గౌడ్ వారిని అభినందించారు.

## సర్టిఫికెట్ల పరిశీలన



విశ్వంభర, మహబూబాబాద్ : గురువారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్, ఫోర్, ద్వారా జిల్లాకు ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జరిగింది. జిల్లా వ్యాప్తంగా (71) మంది అభ్యర్థులు రెవెన్యూ శాఖకు ఎంపిక కాగా (61) మంది అభ్యర్థులు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కు హాజరయ్యారు.

## స్కూల్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : ఎంపీడీవో శైలజ రెడ్డి



విశ్వంభర, మహేశ్వరం : మండలం కేంద్రంలోని గర్ల్స్ స్కూల్ లో పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శైలజ రెడ్డి, కార్యదర్శి సుజాత, పారిశ్యుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## బీసీ కులగణనలో సమగ్ర కార్యాచరణ అవసరం

### బీసీ కమిషన్ చైర్మన్‌కు వినతి పత్రం అందజేత



విశ్వంభర, రంగారెడ్డి : తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన బహిరంగ విచారణలో తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్ బీసీల సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి సంబంధించి వినతిపత్రం అందజేశారు. అందులో ప్రధాన అంశాలు బీసీ కుల గణన కుల గణన, సర్వే ద్వారా బీసీ కులాల ఆర్థిక, సామాజిక పరిస్థితులను అంచనా వేసి, వారికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కులవృత్తుల పునరుద్ధరణ, గ్లోబలైజేషన్ , ఇండస్ట్రియలైజేషన్ ప్రభావంతో నాశనమైన వృత్తులను పునరుద్ధరించేందుకు 100% సబ్సిడీతో ఆర్థిక సహాయం అందించాలన్నారు.బీసీ కార్పొరేషన్ల బలోపేతం సరిపడ నిధులు కేటాయించి, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న సుదగాని ఫౌండేషన్ చైర్మన్



విశ్వంభర,ఆత్మకూరు(ఎం) : హైదరబాద్, బోడుప్పల్ లో సోదర సమానులు, రాజకీయ విశ్లేషకులు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఉప్పలపహాడు గ్రామానికి చెందిన వి సుదర్శన్ రెడ్డి బోడుప్పల్ లో నూతనంగా నిర్మించిన నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో ఆత్మీయులు, నాయకులతో కలిసి హజరైన బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు, సుదగాని పౌండేషన్ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎనుగు రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జిందాషా దర్గాలో గంధం ఊరేగింపు



విశ్వంభర,కుత్బుల్లాపూర్: హజ్రత్, జిందాశ, షాపూర్ నగర్ మార్కెట్లో ఉన్న దర్గాలో చోటు బాబా ఆధ్వర్యంలో జరిగిన 16వ ఉర్సు ఉత్సవం, గంధం ఊరేగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ దర్గాలో ప్రత్యేకత ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో చోటు బాబా, చౌడ శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్, చిలుక, జగన్, ఉలిపి శ్యామ్ తదితరులు పాల్గొన్నరు.

## సదర్ సమ్మేళనం కరపత్ర ఆవిష్కరణ

విశ్వంభర, రామన్నపేట: యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో అఖిల భారత యాదవ మహాసభ మండల కమిటీ ఆధ్వర్యంలో యాదవ సోదరులు ఎంతో ఘనంగా నిర్వహించే సదర్ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని యాదవ సంఘం మండల అధ్యక్షులు తిరుగుడు మల్లికార్జున్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి జంగిలి నరసింహ యాదవ్ లు కోరారు. అందులో భాగంగా గురువారం నాడు మండలంలోని కొమ్మాయిగూడెం, జనంపెల్లి, ఇస్కిల్ల, బాచుప్పల, సూరారం, తుర్కపల్లి, కుంకుడుపాముల, ఎన్నారం గ్రామాలలో యాదవ సంఘం నాయకులతో కలిసి కరపత్రాలను యాదవ బంధుమిత్రులకు అందజేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, యాదవులంతా అధిక సంఖ్యలో తరలివచ్చి సదర్ ఉత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల యాదవ సంఘం వివిధ గ్రామాల నాయకులు పోచబోయిన మల్లేష్ యాదవ్, సంఘం అధికార ప్రతినిధి తీర్పాల మల్లయ్య యాదవ్, బెల్లి లింగస్వామి యాదవ్, రేపాక లింగస్వామి యాదవ్, జల్లెల్ల పెంటయ్య యాదవ్, గోగు వెంకటేశ్వర్లు యాదవ్, పోషబోయిన మల్లేష్ యాదవ్, బాత్క నరేష్ యాదవ్, రేఖ యాదయ్య యాదవ్, కన్నెబోయిన ఐలయ్య యాదవ్, పోచబోయిన భద్రయ్య యాదవ్, నరసింహ యాదవ్, దోమల సతీష్ యాదవ్, నాగరాజు యాదవ్, సత్తయ్య యాదవ్, సతీష్ యాదవ్, సల్ల శంకరయ్య యాదవ్, నరేందర్ యాదవ్, తీర్పాల వినయ్ యాదవ్, తుమ్మల శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి



విశ్వంభర, మహేశ్వరం : స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, మీడియా కన్వీనర్ బిబి ఆర్ వేణు రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మీడియా తో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బిబి ఆర్ వేణు మాట్లాడుతూ బీసీల ఐక్యతను చెడగొట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆయన అన్నారు. ముస్లింలకు 4% శాతం ఇవ్వడం బిజెపి పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని ముస్లింలు కూడా చాలా కులాలు ఉన్నాయని వాటిని కూడా పూర్తి సర్వే చేసి పూర్తి సమాచారాన్ని తెలియజేయాలని ఆయన కోరారు. కులగణన పారదర్శకంగా నిర్వహించే సర్వే డేటాను పబ్లిక్ డోమైన్ లో పెట్టాలని అన్నారు. రాష్ట్రంలో హిందువుల ఐక్యమత్యంగా ఉండకుండా విడగొట్టడానికి కుల గణన సర్వే పేరుతో హిందువులను మోసం చేస్తుందని ఆయన అన్నారు. సర్వే పారదర్శకంగా చేసి ప్రతి విషయాన్ని బట్టబయలు చేయాలన్నారు. ముస్లింలలో అన్ని కులాలు లేని వాటిని కూడా పూర్తి సర్వే చేసి అందరికీ తెలిసే విధంగా స్పష్టం చేయాలన్నారు. హిందువులు కులగల సర్వే పట్ల అప్రమత్తంగా ఉండాలని హిందువుల ఐక్యమత్యంగా ఉంటేనే మనం రాబోయే రోజుల్లో కలిసి మెలిసి ఉండే అవకాశం ఉంటుందని లేకపోతే హిందువులను దెబ్బతీసి మనం ఆ దేశంలో రాష్ట్రంలో బతికే పరిస్థితి లేకుండా పోతుందని ఆయన అన్నారు.

# మత్స్యకారుల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

### నీలం మధుకు ప్రతి మండల కేంద్రంలో ఘన స్వాగతం పలికిన మత్స్యకారులు..



విశ్వంభర, పఠాన్ చేరు : పెద్దకొత్తపల్లి చౌరస్తా నుండి సభా ప్రాంగణం వరకు బైక్ ర్యాలీ,డప్పు వాయిద్యాలు, పూలు చల్లుతూ, బాణాసంచాలతో స్వాగత ర్యాలీ నిర్వహించారు. మత్స్యకారుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకొని కొల్లాపూర్ నియోజక వర్గం కొల్లాపూర్ పట్టణం ఎస్ ఎమ్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సాంప్రదాయ మత్స్యకారుల 8వ మహాసభలో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పగిడీల శ్రీనివాస్ తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దకొత్తపల్లి చౌరస్తా నుండి సభా ప్రాంగణం వరకు డప్పు చప్పులతో, భారీ ర్యాలీతో నీలం మధు కు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ నీలి విప్లవంతోనే మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నిండుతాయన్న తలంపుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు వాకిటి ఆంజనేయులు, రజని,మల్లికార్జున్, కొల్లాపూర్ మత్స్యశాఖ వైస్ చైర్మన్ సొప్పరి మల్లయ్య,సోపరి వెంకటస్వామి ,నాగరాజు,మాజీ వైస్ ఎంపీపీ వెంకటస్వామి,మల్లయ్య, మత్స్యశాఖ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రైనీ కానిస్టేబుల్స్‌కు హార్దిక శుభాకాంక్షలు : డి.ఐ.జి రెమా రాజేశ్వరి



విశ్వంభర, సంగారెడ్డి : తొమ్మిది నెలల ప్రాథమిక శిక్షణను పూర్తి చేసుకున్న 5-జిల్లాలకు చెందిన ట్రైని పోలీస్ కానిస్టేబుళ్ల పాసింగ్ ఔట్, దీక్షాంత్ పరేడ్ ను గురు వారం సంగారెడ్డి జిల్లా పోలీసు శిక్షణ కేంద్రం, చిద్రుప్పలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విమెన్ సేఫ్టీ వింగ్, డిఐజి, రెమా రాజేశ్వరి ముఖ్య అతిధిగా, జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి మరియు జిల్లా ఎస్పీ రూపేష్ విశిష్ట అతిధిగా హజరై ట్రైనీ కానిస్టేబుళ్ల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. పాసింగ్ అవుట్/ దీక్షాంత్ పరేడ్ కు ట్రైనీ కానిస్టేబుల్ బాలకృష్ణ పరేడ్ కమాండర్ గా వ్యవహరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ.. సైబరాబాద్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సిపియల్- అంబర్ పేట్ మరియు రాజన్న సిరిసిల్ల మొత్తం 5- జిల్లాలకు చెందిన 224 మంది స్టైఫెండరీ కాడెడ్ ట్రైనీ ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ కానిస్టేబుల్స్ 9- నెలల శిక్షణ నిమిత్తం సంగారెడ్డి జిల్లాలోని పోలీస్ ట్రైనింగ్ సెంటర్ చిద్రుప్ప లో 21 తేదీ రోజు రిపోర్ట్ చేయడం జరిగిందని, వీరికి శిక్షణలో భాగంగా నూతన చట్టాలతో పాటు స్పెషల్ లోకల్ లాస్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్, ఇంటెలిజెన్స్ ఇంటర్నల్ సెక్యూరిటీ, పర్సనాలిటీ డెవలప్మెంట్ ఆర్మ్డ్, లాఠీ డ్రిల్ వంటివి నేర్పించడం జరిగిందన్నారు. పోలీసు శాఖ అంటేనే క్రమ శిక్షణకు మారుపేరు, అలాంటి పోలీసు శాఖలో నేటి నుండి పూర్తి స్థాయి కానిస్టేబుల్స్ గా విధులు నిర్వహిస్తూ.. మంచి ప్రవర్తనను కలిగి ప్రజలకు సేవలందించాలని సూచించారు. ఈ 9 నెలల ట్రైనింగ్ జీవితాంతం శారీరకంగా, మానసికంగా ఫిట్ గా ఉండటానికి తోడ్పడుతుందని, రోజు వ్యాయామం చేస్తూ ఈ ఫిట్నెస్ ను కొనసాగించాలని అన్నారు. నిజాయితీ, నిబ్బద్ధతతో విధులు నిర్వహిస్తూ తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. 9-నెలల ప్రాథమిక శిక్షణను పూర్తి చేసుకున్న ట్రైనీ కానిస్టేబుల్స్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నో విపత్కర పరిస్థితులలో పోలీసు శాఖ సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు అందుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, డిటిసి ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావ్, వైస్ ప్రిన్సిపల్ రమేష్ డియస్ పి ఇండోర్ మరియు ఔట్ డోర్ శిక్షకులకు, ఎస్.బి సీఐ విజయ్ కృష్ణ, జిల్లా డియస్ పి లు,సీఐ లు, ఆర్.ఐ లు ట్రైనీ కానిస్టేబుల్స్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మండల క్రియాశీల కార్యకర్తల సమావేశం



విశ్వంభర, కేశంపేట : గురువారం కేశంపేట మండల అధ్యక్షుడు రొల్లు రఘురాం గౌడ్ ఆధ్వర్యంలో శారద గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన క్రియాశీల సభ్యత్వ నమోదు వర్క్ షాప్ కి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, షాద్ నగర్ నియోజకవర్గ సభ్యత్వ ఇంచార్జ్ అందే బాబయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేశంపేట మండల సభ్యత్వ ఇంచార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రొల్లు రఘురాం గౌడ్ మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎలక్షన్లో ప్రతి గ్రామ పంచాయతీ నుంచి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పోటీ చేస్తారని న్యాయమైన ఎలక్షన్లకు కట్టుబడి ఉంటారని కేంద్ర ప్రభుత్వ సహాయంతో అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామని అదేవిధంగా నియోజకవర్గస్థాయిలో కేశంపేట మండలం సభ్యత్వ నమోదులో ముందంజలో ఉందని తెలియజేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మండల సభ్యత్వ నమోదు ఇన్చార్జి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎలక్షన్లలో ఎక్కువ స్వార్డు మెంబర్లు సర్పంచులు ఎంపీటీసీలు గెలవడానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ అందె బాబయ్య మాట్లాడుతూ బిజెపికి కార్యకర్తలే పట్టుకొమ్మలని రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ ఎక్కువ సంఖ్యలో నాయకులు తయారవ్వాలని దానికి సంబంధించి మనమందరం కలిసికట్టుగా పనిచేసి పార్టీకి జవసత్వాలు నింపాలని యువ నాయకులైన పార్టీ కార్యకర్తలు కేశంపేట లో చాలామంది పార్టీని బలోపేతం చేస్తున్నారని కేశంపేట మండల పార్టీని అభినందించారు.

## డిసెంబర్ 9న చలో హైదరాబాద్

### ఎన్పీఆర్డీ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి భుజంగారెడ్డి



విశ్వంభర, షాద్ నగర్ : వికలాంగుల పెన్షన్ 6000లకు పెంచాలని, పెండింగ్లో ఉన్న ఆసరా పెన్షన్స్ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 20నుండి డిసెంబర్ 9వరకు రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా ఉద్యమం చేస్తామని, డిసెంబర్ 9న ఛలో హైదరాబాద్ నిర్వహిస్తుమని ఎన్పీఆర్డీ జిల్లా అధ్యక్షుడు అశాన్నగారి భుజంగరేడ్డి స్పష్టం చేశారు. దీనిలో భాగంగా ఫరూఖ్ నగర్ మండలం చించోడ్ గ్రామంలో గ్రామ సెక్రటరీ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అశన్నగారి భుజంగ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ 6000లకు పెంచుతామని, వృద్ధులు, వితంతువుల పెన్షన్ 4000 లకు పెంచుతామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి 11నెలలు గడిచిన ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. వికలాంగుల సంక్షేమనికి బడ్జెట్ లో 5శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు, సదరం సర్టిఫికెట్స్ రిజెక్ట్ అయినా వారికి సర్టిఫికెట్స్ పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చేగురి శేఖర్ గౌడ్, మహమ్మద్ గౌస్, శ్రీను, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల మండల స్థాయి చెకుముకి సైన్స్ పోటీలు

విశ్వంభర, మాడుగుల : మాడుగుల మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో చెకుముకి సైన్స్ సంబరాల పోటీలను జిల్లా కన్వీనర్ పర్వతాలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలలో మాడుగుల, ఇర్విన్, కొలుకులపల్లి, అవురుపల్లి, కలకొండ, నాగిల్ల, పాఠశాల విద్యార్థులు మరియు సెయింట్ మేరీస్, నవోదయ, రెయిన్బో ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాల నుండి జడ్.పి.హెచ్.ఎస్ ఇర్విన్ పాఠశాల, తెలుగు, ఇంగ్లీష్ మీడియంలలో ప్రథమ బహుమతిని పొంది జిల్లా స్థాయి పోటీలకు ఎన్నిక అయ్యారని ప్రైవేట్ పాఠశాల నుండి సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల జిల్లా స్థాయి పోటీకి ఎన్నిక అయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సర్దార్ నాయక్ ప్రధానోపాధ్యాయులు సుదర్శన్, బాల నాగయ్య, మాడుగుల మండల టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు దేవయ్య, రామకృష్ణ, రవీందర్, జగన్, నాగార్జున, రేఖ, యాదయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి ప్రతి విద్యార్థికి, గెలుపొందిన వారికి రెయిన్బో ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ జగన్ సొంత ఖర్చుతో విద్యార్థులకు బహుమతులను అందజేశారని తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు, జరిమానా

విశ్వంభర, చింతపల్లి : వాహనాలు తనిఖీలో భాగంగా నేడు గురువారం రోజున చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులో మద్యం చేసివించి మోటార్ బైక్ పై వెళ్తుండగా ముదిగొండ గ్రామానికి చెందిన పొట్ట చెన్నయ్య, ఎర్రభాగ్య తండాకు చెందిన రత్లావత్ రాములు పట్టుబడగా దేవరకొండ స్పెషల్ జ్యూడిషియన్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ జడ్జ్ ఒకరోజు జైలు శిక్ష మరియు రెండు వేల రూపాయలు జరిమానా విధించడం జరిగినది. అలాగే నాగార్జున సాగర్ హైదరాబాద్ హైవేపై వాహనాల తనిఖీ చేయుచుండగా ఆటోలో 17 మంది ప్రయాణికులను (కూలీలను) పరిమితికి మించి ఎక్కించుకొని వస్తున్న కోండ మల్లేపల్లి మండలం ఘాజీనగర్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ అయిన బత్తుల యాదయ్య అనే వ్యక్తి ఆటోను అతివేగంగా మరియు అజాగ్రత్తగా అందులో ప్రయాణీకుల ప్రాణాలకు మరియు ఆస్తులకు నష్టం కలిగించే విధంగా ఆటో నడుపుతుండగా పట్టుబడి చేసి కేసు నమోదు చేసినట్లు చింతపల్లి ఎస్సై బి.యాదయ్య తెలిపారు.

## చిరు వ్యాపారులకు న్యాయం చేయాలి



విశ్వంభర, గడ్డి అన్నారం : పండ్ల మార్కెట్ చిరు వ్యాపారుల సమస్యలను పరిష్కరించి తగిన న్యాయం చేయాలని గురువారము గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ హాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోహం జాహి మార్కెట్ నుండి గడ్డి అన్నారం మార్కెట్లో గత 35 సంవత్సరాలుగా చిరు వ్యాపారం చేసుకుంటున్నామని తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బంది వల్ల మార్కెట్లో 2004లో మార్కెట్ అధికారులు తమ కు డి క్లాస్ దుకాణాల ముందు స్థలం కేటాయించడం జరిగిందన్నారు. 2006లో అకస్మాత్తుగా అగ్నిప్రమాదం చోటు చేసుకుందని, అంతలోనే మార్కెట్ యార్డ్ కు కొత్త కార్యదర్శి నీ నియమించడంతో అక్కడ చిరు వ్యాపారులు వ్యాపారం చేయవద్దని చెప్పడంతో 2010లో కోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు. కోర్టు ఎటువంటి ఆదేశాలు జారి చేయ ముందే మార్కెట్ అధికారులు మా దుకాణాలను కూల్చి వేశారన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం ఫ్రూట్ మార్కెట్ హాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ మోహినుద్దీన్, సెక్రటరీ కసిరెడ్డి కృష్ణయ్య, ఉపాధ్యక్షులు ఎల్ రాజు, ప్రధాన కార్యదర్శి కృష్ణ, కోశాధికారి శంషుద్దీన్, మహమ్మద్ ఇస్మాయిల్ మహ్మద్ షరీఫ్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



విశ్వంభర,అచ్చంపేట : అచ్చంపేట పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో చారకొండ మండలంలోని లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎంపీ డా. మల్లు రవి, ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. ముఖ్యంగా వ్యవసాయాన్ని పండుగ చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందులో భాగంగా రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, రైతుబీమా, పంటల బీమా పథకాలతో రైతన్నలను ఆదుకుంటుందన్నారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షుడు బలరాం గౌడ్, కట్ట సహాదేవ, కారింగ్ కృష్ణయ్య, వెంకట్ గౌడ్, నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా గుజ్జ సత్యం జన్మదిన వేడుకలు



విశ్వంభర, ఎల్బీనగర్ : బీసీ భవనంలో బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ నాయకులంతా ఏకమై చట్ట సభలలో 50శాతం రిజర్వేషన్లు సాధించాలని పిలుపునిచ్చారు. బీసీలు రాజకీయంగా బలపడినప్పుడే అనుకున్న రిజర్వే షన్లను పొందుతాం అన్నారు. అనంతరం గుజ్జసత్యం బర్త్ డే సందర్భంగా ప్రముఖ గాయకులు రూపొందించిన ఆల్బమ్ ను విడుదల చేశారు. బీసీ సంక్షేమ సంగం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, గౌరిగ మల్లేష్, వేముల రామకృష్ణ, అంజి పగిల, సతీష్ , పృధ్వి, సురేష్, సూర్యనారాయణ ఆర్య, నరేందర్, ఉదయ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక బ్రహ్మోత్సవాలకు దేప భాస్కర్ రెడ్డికి ఆహ్వానం



విశ్వంభర, మహేశ్వరం: మహే శ్వరం మండలం అమీర్ పేట గ్రామం లో 24-11-2024 వ తేదీ నుండి 26-11-2024 వరకు నిర్వహించే శ్రీ శ్రీ శ్రీ పద్మావతి గోదా సమేత వెంకటేశ్వర స్వామి 16 (షష్టర్థశ) వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేపభాస్కర్ రెడ్డి కి ఆహ్వాన పత్రికను అందించిన ఆలయ కమిటీ అధ్యక్షులు ఆవుల రమేష్. పసునూరి నారాయణ చారి కార్యనిర్వాహన కార్యదర్శి ఏ రాజేందర్ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, మద్దూరి మనోహర్,కేజే ప్రసాద్,గల్ల శ్రీకాంత్ రాజ్ కుమార్, బాలరాజ్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఏ రాజు గౌడ్, గాజుల ఆనంద్ ఎర్ర నవీన్ తదితరులు పాల్గొన్నారు

## శారీరక శ్రమ ఎంతో అవసరం: సైబర్ క్రైమ్ డి.సి.పి. అరవింద్



విశ్వంభర, సరూర్ నగర్ : విద్యార్థులకు శారీరక మానసిక శ్రమ ఎంత అవసరమని సైబర్ క్రైం రాచకొండ డీసీపీ అరవింద్ అన్నారు. ఎల్బీనగర్ నారాయణ స్కూల్, దిల్సుఖ్నగర్ జోన్ దిల్సుకు నగర్ కు చెందిన నారాయణ విద్యాసంస్థల 11 బ్రాంచ్ ల స్పోర్ట్స్ లీగ్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం లో నిర్వహించిన ప్రారంభోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా సైబర్ క్రైం రాచకొండ డీసీపీ అరవింద్ , సీఐ జలందర్ రెడ్డి , నారాయణ గ్రూప్ స్కూల్స్ జి ఏం గోపాల్ రెడ్డి , ఏ జి ఏం హేమెంబర్, ఆర్ ఐ రవి ప్రసాద్ లు హాజరై క్రీడా జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీపీ అరవింద్ విద్యార్థులను ఉదేశించి మాట్లాడుతూ యువ భారత్ వికాసానికి శారీరక, మానసిక విజ్ఞాన సామర్థ్యలను పెంపొదించాలని అన్నారు. ప్రస్తుతం సమాజం లో సోషల్ మీడియా ఇంటర్నెట్ వాడకం పెరగడం వల్ల ఉపయోగం తో పాటు సైబర్ నేరాలు కూడా అధికంగా జరుతున్నాయి. పిల్లలు పెద్దలు అందరు ఈ విషయం లో అప్రమత్తం గా ఉండాలాన్నారు. స్పోర్ట్స్ లీగ్ లో కబడ్డీ,కోకో, చెస్, క్యారామ్స్, రనింగ్ రేస్ వంటి క్రీడాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ బి నగర్ నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ హరిప్రసాద్, ఏ ఓ కరుణాకర్, పీ ఈ టి శ్రీధర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ధాన్యం తరలింపులో ఇబ్బందులు లేకుండా చర్యలు



విశ్వంభర, పెద్దశంకరంపేట : మండలంలోని ఆయా గ్రామాలలో ఐకెపి, పీఎసిఎస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తహశీల్దార్ గ్రేస్బాయి గురువారం తెలిపారు. ధాన్యం తరలింపులో మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని సూచించారు. మిల్లులలో తహశీల్దార్ ధాన్యం అన్ లోడ్ ను పరిశీలించారు. రైతుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని, ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ ఆర్ ఐ శరణప్ప తదితరులున్నారు.

# అత్యంత కాలుష్య నగరాల్లో ఢిల్లీ ఫస్ట్..

▶గ్యాస్ ఛాంబర్‌గా మారిన ఢిల్లీ..!

▶వాయు కాలుష్యంతో పెరుగుతున్న ఆరోగ్య సమస్యలు..!

▶ఉత్తర భారతదేశంలోని పలు ప్రధాన నగరాల్లో తీవ్రంగా గాలి కాలుష్యం



**ఢిల్లీ:** దేశ రాజధాని నగరం ఢిల్లీలో వాయు కాలుష్యం కొనసాగుతున్నది. ఓ వైపు కాలుష్యంతో ఇబ్బందులుపడుతుం డగా.. మరో వైపు భారీ మంచుదుప్పటి నగరాన్ని కమ్మేసింది. దాంతో జనం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కాలుష్యం నిరంతరం పెరుగుతుండడంతో ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో గురువారం వాయు నాణ్యత సూచీ 400 దాటడంతో గ్యాస్ ఛాం బర్‌గామారింది. ఫలితంగా జనంఊపిరిపీల్చుకునేందుకు తిప్పలు పడుతున్నారు. ఎక్కువగా ఆరుబయట తిరుగుతుండడంతో ఛాతి లోమంట,కళ్ల లో మంటగా ఉంటుందనివాపోతున్నారు. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ డేటా ప్రకారం.. గురువారం ఉద యం 8 గంటలకు ఆనంద్ విహార్‌లో ఏక్యూఐ 405గా రికార్డ య్యింది. ముండ్కాలో 413, బవానాలో 418, అశోక్ విహార్‌లో 414, ఐటీవోలో 355, జహంగీర్‌పురి 435, రోహిణి 407 రికా ర్డయ్యింది. నజాఫ్‌గఢ్ 366, ఆర్‌కేపురం 387, పంజాబీ బాగ్ 407, సోనియా విహార్ 394,ద్వారకా సెక్టార్-8 వద్ద 401 నమోదైంది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియోరా లజీ ప్రకారం.. నగరంలో వాయువ్య దిశ నుంచి గంటకు ఎని మిది కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని అంచనా వేసింది. శుక్ర, శనివారాల్లోనూ గాలులు కొనసాగే అవకాశం ఉందని చెప్పింది. అదే సమయంలో దట్టమైన పొగమంచు కురిసే అవకా శం ఉందని..దాంతో గాలి నాణ్యత మరింత పడిపోతుందని అధికారులు భావిస్తున్నారు.ఇదిలా ఉండగా..ఉత్తరభారతంలో రాబోయే ఐదురోజుల పాటు దట్టంగా పొగమంచు కురిసే అవకాశం ఉందని అంచనా. ప్రస్తుతం ఎన్‌సీఆర్ పరిధిలో గాలి విషపూరితంగా మారిన నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. 50శాతం మంది ఉద్యోగులకు వర్క్‌ఫ్రం హోం విధానాన్ని అమలు చేస్తున్నది. ఢిల్లీ ప్రభుత్వంలోని 80 విభా గాలు, వివిధ ఏజెన్సీలతో పాటు ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం ఉద్యోగుల సంఖ్య దాదాపు 1.40 లక్షలుగా ఉన్నది. అలాగే, గురుగ్రామ్‌లోని ఐటీ కంపెనీలు సైతం ఉద్యోగులకు ఇంటి నుంచే పని చేసే అవకాశం కల్పిస్తున్నది. గురుగ్రామ్, సోనిపట్, ఫరీదాబాద్‌తో పాటు ఎన్‌సీఆర్‌లోని పలు నగరాల్లో కాలుష్యం కారణంగా కళాశాలలు మూతపడ్డాయి.

దేశరాజధాని ఢిల్లీ సహా ఉత్తర భారతదేశంలోని పలు ప్రధాన నగరాల్లో గాలి కాలుష్యం తీవ్రంగా ఉన్న విషయం తెలి సిందే. ఢిల్లీ, యూపీ, నోయిడా, లక్నో సహా పలు ప్రధాన నగరాల్లో గాలి నాణ్యత సూచీ క్షీణించింది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఏకంగా 400కుపైనే నమోదవుతోంది.. కేంద్ర కాలుష్య నియం త్రణ మండలి డేటా ప్రకారం.. అత్యంత కాలుష్య నగరాల జాబి తాలో ఢిల్లీ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 379తో తొలి స్థానం లో నిలిచింది. రాజధానిలోని పలు ప్రాంతాల్లో ఏక్యూఐ లెవల్స్ 400 కూడా దాటాయి. ఇక ఢిల్లీ తర్వాత జైపూర్, ఛండీగఢ్ నగరాల్లో గాలి నాణ్యత పూర్ కేటగిరీలో నమోదైంది. ఇక్కడ వరుసగా ఏక్యూఐ లెవల్స్ 235, 233గా నమోదయ్యాయి. ఐజ్వాల్, గువా హటిలో అత్యల్ప కాలుష్య స్థాయిలు ఉన్నాయి. ఇక్కడ ఏక్యూఐ రీడింగ్‌లు వరుసగా 32, 42గా నమోదయ్యా యి. ఇక్కడి ప్రజలు స్వచ్ఛమైనగాలిని పీలుస్తూ..ఆరోగ్యకరంగా జీవిస్తున్నారు.

### దేశంలోని పలు ప్రధాన నగరాల్లో గాలి నాణ్యత సూచీ ఇలా ఉంది..

ఢిల్లీలో ఏక్యూఐ లెవల్స్ 379తో చాలా పేలవమైన కేటగిరీలో నమోదైంది. ఆ తర్వాత జైపూర్‌లో 235, ఛండీగఢ్‌లో 233, చెన్నైలో 223, భోపాల్‌లో 208, పాట్నా 205తో పూర్ కేటగిరీలో ఉన్నాయి. కోల్‌కతాలో 189, లక్నోలో 187, అహ్మదాబాద్‌లో 164, ముంబైలో 154, భువనేశ్వర్‌లో 150, హైదరాబాద్‌లో 122, రాయ్‌పూర్‌లో 116, బెంగళూరులో 104గా ఏక్యూఐ లెవల్స్ నమోదయ్యాయి. ఇది మితమైన గాలి నాణ్యతను సూచిస్తుంది. తిరువనంతపురంలో గాలి నాణ్యత 57తో సంతృప్తికరంగా ఉంది. ఆ తర్వాత ఐజ్వాల్‌లో గాలి నాణ్యత సూచీ 32, గువాహటిలో 42 వద్ద నమోదైంది. దీన్ని మంచి కేటగిరీ కింద భావిస్తారు.గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు. అయితే, గత కొంతకాలంగాఢిల్లీలో గాలినాణ్యత ప్రమాద కరంగా మారు తోన్న విషయం తెలిసిందే. పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలపెట్టడానికి తోడు.. మంచు రాజధానిని కమ్మేయడంతో ఈ పరిస్థితి తలెత్తుతోంది. కాలుష్య నియంత్రణకు పాలకులు ఎన్ని చర్యలు చేపట్టినా ఫలితం ఉండటం లేదు. రోజురోజుకూ గాలి నాణ్యత క్షీణిస్తోంది. ఈ కారణంగా నగర వాసులు తీవ్ర అనా రోగ్య సమస్యలకు గురికావాల్సి వస్తోంది.సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ డేటా ప్రకారం.. గురువారం ఉదయం 8 గంట లకు ఢిల్లీలోని ఆనంద్ విహార్‌లో ఏక్యూఐ405గా రికార్డయ్యింది. ముండ్కాలో 413, బవానాలో 418, అశోక్ విహార్‌లో 414, ఐటీవో లో 355, జహంగీర్‌పురి 435, రోహిణి 407 రికా ర్డయ్యింది. నజాఫ్‌గఢ్ 366, ఆర్‌కేపురం 387, పంజాబీ బాగ్ 407, సోనియా విహార్ 394, ద్వారకా సెక్టార్-8 వద్ద 401 నమోదైంది.

## అదానీని అరెస్ట్ చేయాలి..

### సెబీ చీఫ్‌ను విచారించాలి: రాహుల్ గాంధీ డిమాండ్



**ఢిల్లీ:** లంచం ఆరోపణలపై అమెరికాలో కేసు నమోదైన అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీని తక్షణమే అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. సెబీ చీఫ్ మాధభి పురీ బచ్‌పైనా విచారణ జరిపించాలన్నారు. ఈ మేరకు గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈసందర్భంగా ప్రధాని మోదీపై మరోసారి విమర్శలు ఎక్కుపెట్టారు. అమెరికా, భారత చట్టాలను అదానీ ఉల్లంఘించారనే విషయంపై ఇప్పుడు స్పష్టత వచ్చిందని రాహుల్ గాంధీ అన్నారు. మోదీ, అదానీల బంధం భారత్‌లో ఉన్నంత వరకే సురక్షితమన్నారు. తాజా ఆరోపణలపై తక్షణమే జేపీసీతో విచారణ జరిపించాలన్నారు. శీతకాల సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతామన్నారు. తన అవినీతి ద్వారా దేశ ఆస్తులన్నీ అదానీ కొల్లగొట్టారని ఆరోపించారు. ఆయనను వెంటనే అరెస్ట్ చేసి విచారిస్తే విషయాలన్నీ బయటపడతాయన్నారు. ఆయనను రక్షిస్తున్న సెబీ చీఫ్‌ను ఆ పదవి నుంచి తొలగించి ఆమె పైనా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. లంచం ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా సంబంధం లేకుండా విచారణ జరిపించాలని రాహుల్ గాంధీ కోరారు. "అదానీ అరెస్టు కాదని, ఆయనపై విచారణ జరగదని నేను గ్యారంటీ ఇస్తాను. ఎందుకంటే ఆయన్ను మోదీ కాపాడుతున్నారు" అని రాహుల్ గాంధీ ఆరోపించారు.

## తెలుగువారిపై అనుచిత వ్యాఖ్యల కేసులో నటి కస్తూరికి ఊరట



చెన్నై: తమిళనాడులోని తెలుగువారిపై అనుచిత వ్యాఖ్యల కేసులో జైలు కెళ్లిన నటి కస్తూరికి ఊరట లభించింది. చెన్నైలోని ఎగ్మోర్ కోర్టు ఆమెకు బెయిల్ మంజూరు చేసింది.కాగా, ఈ కేసులో కస్తూరిని గత శనివారం చెన్నై పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్ రాజేంద్ర నగర్‌లో ఆమెను అదుపులోకి తీసుకుని చెన్నైకు తరలించారు. ఈ కేసులో ఆమెకు చెన్నై ఎగ్మోర్ కోర్టు రిమాండ్ విధించింది. ఈ నెల 29 వరకు రిమాండ్ విధిస్తూ తీర్పునిచ్చింది. ఈ మేరకు పోలీసులు కస్తూరిని చెన్నైలోని ఎగ్మోర్ పుళల్ సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ క్రమంలో తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కస్తూరి ఎగ్మోర్ కోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయమూర్తి దయాళన్.. ఆమెకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.రీసెంట్‌గా తమిళనాడులోని రాజకీయపార్టీ 'హిందూ మక్కల్ కచ్చి' ఏర్పాటు చేసిన సభలో కస్తూరి ద్రవిడ పార్టీలనుద్దేశించి మాట్లాడుతూ.. ద్రవిడ పార్టీలు బ్రాహ్మణులను పరాయివాళ్లుగా చూడటం సరికాదంటూ.. తెలుగువారి పట్ల చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. తమిళనాడులోని రాజుల అంతఃపురంలో పని చేసేందుకు వచ్చిన తెలుగువాళ్లను తమిళనాడు స్థానికులుగా భావిస్తూ, బ్రాహ్మణులను మాత్రం పరాయి వాళ్లుగా చూడటం ఏంటని కస్తూరి ప్రశ్నించింది. ఈ వ్యాఖ్యలు వివాదాస్పదమైన నేపథ్యంలో కస్తూరి వివరణ కూడా ఇస్తూ.. ద్రవిడ పార్టీలు తన వ్యాఖ్యలను వక్రీకరించాయని అన్నారు. తెలుగు ప్రజలను అవమానించడం తన ఉద్దేశం కాదని తెలిపారు. కేవలం బ్రాహ్మణులను పరాయివాళ్లుగా చూడటం ఏంటని ప్రశ్నించానని, అంతే తప్ప తెలుగువారిని కించపర్చలేదని చెప్పుకొచ్చారు. ఈ వివాదం నేపథ్యంలో ఆమెపై పోలీస్ కంప్లైంట్ కూడా ఫైల్ అయ్యింది. దీంతో ఆమె ముందస్తు బెయిల్ కోసం చెన్నైలోని ఎగ్మోర్ కోర్టును ఆశ్రయించగా.. ఆమె పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. దీంతో నటిని పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా మరోసారి బెయిల్ కోసం పిటిషన్ వేయగా.. కోర్టు ఆమెకు రిలీఫ్ కల్పించింది.ల

## కాగ్ అధిపతిగా తెలుగు అధికారి సంజయ్‌మూర్తి ప్రమాణస్వీకారం



**ఢిల్లీ:** ప్రతిష్ఠాత్మక భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ బాధ్యతలను ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కొండ్రు సంజయ్‌మూర్తి చేపట్టారు. కాగ్ అధిపతిగా గురువారం ఆయన ప్రమాణస్వీకారం చేశారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలోప్రథమ పౌరురాలుద్రౌపదీ ముర్ము ఆయన చేత ప్రమాణం చేయించారు. ఈ పదవి చేపట్టిన తొలి తెలుగు వ్యక్తిగా సంజయ్‌మూర్తి అరుదైన ఘనత సాధించారు. అమలాపురం మాజీ ఎంపీ కేఎస్ఆర్ మూర్తి కుమారుడు సంజయ్‌మూర్తి. 1964 డిసెంబరు 24న జన్మించిన ఆయన.. మెకానికల్ విభాగంలో ఇంజినీరింగ్ చదివారు. 1989లో ఐఏఎస్ అధికారిగా హిమాచల్‌ప్రదేశ్ కేడర్‌కు ఎంపికై, ఆ తర్వాత కేంద్ర సర్వీసుల్లో పనిచేశారు. 2021 సెప్టెంబరు నుంచి జాతీయ ఉన్నత విద్యా కార్యదర్శిగా పని చేస్తూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యావిధానం అమలులో క్రియాశీలక పాత్ర పోషించారు.ఐఏఎస్ అధికారిగా వచ్చే నెలలో ఉద్యోగ విరమణ చేయాల్సిఉండగా, సంజయ్ సేవలను గుర్తించిన కేంద్రం ఈ కీలక బాధ్యతలు అప్పగించింది. ఈ స్థానంలో నియమితులైనవారు గరిష్ఠంగా ఆరేళ్లు కానీ, 65 ఏళ్ల వయసు వరకు కానీ కొనసాగడానికి వీలుంది. సంజయ్‌మూర్తితండ్రి కేఎస్ఆర్‌మూర్తి 1996లో కాంగ్రెస్ తరఫున అమలాపురం నుంచి లోకసభకు ప్రాతినిధ్యంవహించారు.అంతకు ముందు ఆయన కూడా ఐఏఎస్ అధికారిగా కేంద్ర ప్రభుత్వంలో కార్యదర్శి స్థాయిలో సేవలందించారు.

## 'కసబ్‌కు కూడా న్యాయంగా అవకాశమిచ్చాం..'

### యాసిన్ మాలిక్ కేసులో సుప్రీం వ్యాఖ్య




**ఢిల్లీ:** వేర్పాటువాది యాసిన్ మాలిక్‌ను కోర్టులో వ్యక్తిగతంగా హాజరుపర్చాలన్న ఆదేశాల మేరకు సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు గురువారం విచారణ జరిపింది. మన దేశంలో ఉగ్రవాది అజ్మల్ కసబ్ కేసు విచారణ కూడా న్యాయబద్ధంగానే జరిగిందని గుర్తుచేసింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా క్రాస్ ఎగ్జామినేషన్ ఎలా చేయగలమని ప్రశ్నించింది. 1990లో శ్రీనగర్ శివారులో నలుగురు ఎయిర్‌ఫోర్స్ సిబ్బంది హత్య కేసు, 1989లో రుబయా సయీద్ (అప్పటి హోంమంత్రి ముఫ్తీ మహమ్మద్ సయీద్ కుమార్తె) కిడ్నాప్ కేసులో వేర్పాటువాది యాసిన్ మాలిక్ ప్రధాన నిందితుడిగా ఉన్నారు. ఈ కేసుల విచారణకు మాలిక్ వ్యక్తిగతంగా హాజరు కావాలని జమ్మూ కోర్టు గతంలో ఆదేశించింది.అయితే, ఈ ఆదేశాలను సవాల్‌చేస్తూ సీబీఐ సుప్రీంకోర్టును ఆశ్రయిం చింది. దీనిపై గతంలో విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం జమ్మూ కోర్టు ఉత్తర్వులపై స్టే విధించింది. తాజాగా గురువారం మరోసారి విచారణ జరిపింది. ఈసందర్భంగా సీబీఐ తరఫున సొలిసిటర్ జన రల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ.. "భద్రతా కారణాల రీత్యా మాలిక్‌ను జమ్మూకు తీసుకెళ్ల లేం. సాక్ష్యుల భద్రత కూడా మాకు ముఖ్యమే. గతంలో ఓ సాక్షిని హత్య చేశారు. లాయర్‌ను పెట్టు కోకుండా మాలిక్ ట్రిక్స్ ఉపయోగిస్తున్నాడు. అతడు సాధారణ క్రిమినల్ కాదు.లష్కరే తోయిబా వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్‌తో అతడికి సంబంధాలున్నాయి. గతంలో చాలాసార్లు సయీద్‌ను కలిసేందుకు పాక్‌కు వెళ్లాడు. ఇలాంటి కేసుల్లో మేం కేవలం పుస్తకాల్లో ఉన్నట్లు చేయలేం" అని పేర్కొన్నారు.దీనికి ధర్మాసనం బదులిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. "కోర్టుకు తీసుకెళ్లకపోతే వీడియో కాన్ఫరెన్స్‌లో క్రాస్ ఎగ్జామినేషన్ ఎలా చేయగలం? జమ్మూలో ఇంటర్నెట్ సదుపాయం అంతంత మాత్రంగానే ఉంటుంది. మన దేశంలో ఉగ్రవాది అజ్మల్ కసబ్‌కు కూడా పారదర్శక విచారణ ఎదుర్కొనేలా అవకాశాలు కల్పించాం" అని వ్యాఖ్యానించింది. అనంతరం ఈ కేసు తదుపరి విచారణ ను వచ్చే గురువారానికి వాయిదా వేసింది.ఉగ్రవాదులకు నిధులు సమకూర్చిన కేసులో యాసిన్ మాలిక్‌కు జీవితఖైదు పడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అతడు తిహాడ్ జైలులో శిక్ష అనుభవిస్తు న్నాడు. గతేడాది జులైలో అతడు ఉన్నట్టుండి సుప్రీంకోర్టులో కన్పించడం సంచలనంగా మారింది. ఎలాంటి ఆదేశాలు లేనప్పటికీ యాసిన్ మాలిక్‌ను కోర్టుకు తీసుకురావడంపై ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. దీనిపై అప్పట్లో పలువురు తిహాడ్ జైలు అధికారులపై వేటు కూడా పడింది.

## అమెరికాలో అదానీపై కేసు.. జేపీసీ ఏర్పాటు చేయాలంటూ కాంగ్రెస్ డిమాండ్



**ఢిల్లీ:** బిలియన్ డాలర్ల లంచం, మోసానికి పాల్పడినట్లు అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీపై న్యూయార్క్‌లో కేసు నమోదు కావడంపై కాంగ్రెస్ స్పందించింది. అదానీ గ్రూప్‌పై సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయాలని మరోసారి డిమాండ్‌చేసింది. 'మోదానీ'స్కామ్స్‌పై జేపీసీ ఏర్పాటు చేయాలని 2023 జనవరి నుంచి డిమాండ్ చేస్తున్నామని పేర్కొంది. 'హమ్ అదానీ కె హై' సిరీస్‌లో ఇప్పటివరకు వందలాది ప్రశ్నలు సంధించామని, ఇంతవరకు సమాధానం రాలేదని హస్తం పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. అదానీ, దాని అనుబంధ సంస్థలు 20 ఏళ్లలో 2 బిలియన్ డాలర్ల లాభం పొందగల సౌరశక్తి సరఫరా ఒప్పందాలను పొందేందుకు భారత ప్రభుత్వ అధికారులకు సుమారు 265 మిలియన్ డాలర్లు లంచాలు ఆఫర్ చేసినట్లు ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. అనంతరం అమెరికా, అంతర్జాతీయ మదుపర్లకు తప్పుడు సమాచారం తెలియజేసి నిధులు సమీకరించేందుకు కంపెనీ ప్రయత్నించినట్లు పేర్కొంది.అదానీ గ్రీన్ ఎనర్జీలో అక్రమ మార్గాల ద్వారా.. ఆ కంపెనీ రుణదాతలు, పెట్టుబడిదారుల నుంచి 3 బిలియన్ డాలర్లకు పైగా రుణాలు, బాండ్లను సేకరించిందని ఆరోపిస్తూ న్యూయార్క్ ప్రాసిక్యూటర్లు అభి యోగాలు మోపారు. ఇప్పుడు ఈ వ్యవహారం సంచలనంగా మారింది. అదానీ సంస్థ కార్యకలాపాలపై కాంగ్రెస్ కొద్దికాలంగా ఆరోపణలు, అను మానాలు వ్యక్తంచేస్తోంది. సామాన్యులు ఇబ్బంది పడుతుంటే, పారిశ్రా మికవేత్త గౌతమ్ అదానీ ఖాతాలోకి మాత్రం డబ్బులు సునామీలా ప్రవహి స్తోందని గతంలో విమర్శలు గుప్పించింది.

## లారీని ఢీకొట్టిన డబుల్ డెక్కర్ బస్.. ఘటనలో ఐదుగురు దుర్మరణం



**అలీఘర్:** యూపీ అలీఘర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్నది. ఈ ఘటనలో ఐదుగురు సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. మరో 15 మందికిపైగా గాయపడ్డారు. వారిని ఆసుప్రతికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.వారు తెలిపిన వివరాల ప్రకారం.. అలీఘర్‌లోని తప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో యమునా ఎక్స్‌ప్రెస్ హైవేపై బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఒంటిగంట ప్రాంతంలో ట్రక్కు, డబుల్ డెక్టర్ బస్సు బస్సు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఐదుగురు ప్రయాణికులు మృతి చెందగా, 15 మంది ప్రయాణికులు గాయపడ్డారు.ప్రతాప్‌గఢ్‌కు చెందిన కృష్ణా ట్రావెల్స్‌కు చెందిన డబుల్ డెక్కర్ బస్సు ఢిల్లీ నుంచి అజాంగఢ్ వైపు వెళ్తున్న సమయంలోనే.. యమునా ఎక్స్‌ప్రెస్‌వేపై పాయింట్ నంబర్ 56కి చేరుకోగానే వెనుక నుంచి ట్రక్కును ఢీకొట్టింది. వేగంగా ఢీకొట్టడంతో బస్సు భారీగా ధ్వంసమైంది. మృతుల్లో ఓ చిన్నారితో పాటు మహిళ ఉన్నారన్నారు. బస్సు డ్రైవర్ నియంత్రణ కోల్పోయి లారీని ఢీకొట్టడంతో బస్ ముందుభాగం పూర్తిగా దెబ్బతిన్నది. ప్రమాదం అనంతరం బస్‌లోని క్షతగాత్రుల రోధనలు మిన్నంటాయి. ప్రమాదాన్ని గమనించిన పలువురు బస్ అద్దాలను పగులగొట్టి ప్రయాణికులను బయటకు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

## బీహార్‌లో పట్టాలు తప్పిన దర్భంగా ఎక్స్‌ప్రెస్.. తప్పిన ప్రమాదం



**పాట్నా:** బీహార్‌లోని బెట్టియా లో ఓ రైలు పట్టాలు తప్పింది. ఆనంద్ విహార్ నుంచి దర్భంగా వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైలు బగాహ పోలీస్ జిల్లా హరినగర్ స్టేషన్ సమీపంలో పట్టాలు తప్పింది. రైలులోని రెండు బోగీలు, ఇంజిన్ ఒక్కసారిగా పట్టాలు తప్పాయి. అయితే,ఈ ఘటనలో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం సంభవించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.బుధవారం రాత్రి 12:30 గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలిసింది. గుర్తు తెలియని వ్యక్తులు వాక్యూమ్ బ్రేక్ వేయడం వల్లే ఈ ఘటన చోటు చేసుకున్నట్లు భావిస్తున్నారు. ఈ ఘటనతో ఆ మార్గంలో రైళ్ల రాకపోకలపై ప్రభావం చూపింది. గోరఖ్‌పూర్ కాంట్ - నర్కటీయగంజ్ ప్యాసింజర్ రైలు ఏకంగా ఐదు గంటలు ఆలస్యమైంది. నార్కటియగంజ్ - గోరఖ్‌పూర్ సుమారు 10 గంటలు ఆలస్యంగా నడుస్తోంది.

## గూగుల్‌ను వాటి నుంచి వేరు చేయండి..!




ఢిల్లీ: గూగుల్ ఏకఛత్రాధిపత్యానికి గండి కొట్టేందుకు అమెరికా ప్రభుత్వం ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఈమేరకు అక్కడి డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ 23 పేజీల ప్రతిపాదనలను ముందుకు తీసుకొచ్చింది. దీనిలో క్రోమ్ బ్రౌజర్ విక్రయంతోపాటు.. ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ తన సొంత సెర్చ్‌ఇంజిన్‌కు అనుకూలంగా వ్యవహరించకుండా ఆంక్షలు విధించడం వంటివి ఉన్నాయి. "క్రోమ్ విక్రయంతో కీలకమైన సెర్చ్ పాయింట్లో గుగుల్ ఆధిపత్యానికి గండి పడుతుంది. ఇది దాని ప్రత్యర్థి సెర్చ్‌ఇంజిన్లకు కూడా బ్రౌజర్లలో స్థానం కల్పిస్తుంది. ఫలితంగా వినియోగదారులు ఇంటర్నెట్ వినియోగానికి మరిన్ని మార్గాలు లభిస్తాయి" అని జస్టిస్ డిపార్ట్‌మెంట్ న్యాయవాదులు పేర్కొన్నారు. ప్రస్తుతానికి ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్ విక్రయాన్ని కోరడం నిలిపేశామని తెలిపింది. కానీ, తప్పుడు ప్రవర్తనకు సంబంధించి దీని పర్యవేక్షక కమిటీ ఏమైనా ఆధారాలను గుర్తిస్తే మాత్రం విక్రయించాల్సి ఉంటుందని పేర్కొంది. వాషింగ్టన్ డీసీ కోర్టు ఈ కేసుకు సంబంధించి తర్వాత విచారణను వచ్చే ఏప్రిల్‌కు వాయిదా వేసిన విషయం తెలిసిందే. 'లేబర్ డే' కంటే ముందే దీనిపై తుదితీర్పు ఇవ్వాలని న్యాయమూర్తి మెహతా భావిస్తున్నారు. ఆయన కనుక ప్రభుత్వ ప్రతిపాదనలతో ఏకీభవిస్తే మాత్రం ఆరు నెలల వ్యవధిలో గూగుల్ తన క్రోమ్ బ్రౌజర్‌ను విక్రయించాల్సి ఉంటుంది. కానీ, ఈ నిర్ణయంపై కంపెనీ అప్పీల్‌కు వెళితే మాత్రం.. మరో నాలుగేళ్ల వరకు కేసు తేలే అవకాశం లేదు.వినియోగదారుల సెర్చ్‌ల ద్వారా సంపాదించే డేటాను చూసేందుకు పోటీదారులకు కూడా గూగుల్ అనుమతులు ఇవ్వాలని ప్రతిపాదించారు. దీంతోపాటు పలు ప్రతిపాదనలను వారు న్యాయస్థానం ముందు ప్రస్తావించారు. బడా టెక్ కంపెనీల ఏకఛత్రాధిపత్యానికి గండి కొట్టేందుకు బైడెన్ సర్కారు తీసుకొన్న దూకుడు నిర్ణయంగా దీనిని భావిస్తున్నారు. కానీ, ట్రంప్ 2024 ఎన్నికల్లో గెలవడం కూడా ఈ కేసుపై ప్రభావం చూపించనుందని నిపుణులు చెబుతున్నారు. పోలింగ్ రెండు నెలల ముందు ఓ సందర్భంలో ట్రంప్ మాట్లాడుతూ గూగుల్ తన విషయంలో పక్షపాత వైఖరితో వ్యవహరించిందని ఆరోపించారు. కానీ, ఒక నెల తర్వాత కంపెనీని విచ్ఛిన్నం చేయడం మంచి ఐడియా కాదా..? అంటూ ప్రశ్నించారు.

## విద్యార్థితో శృంగారం.. టీచర్‌కు 30 ఏళ్ల జైలుశిక్ష



**న్యూఢిల్లీ:** అమెరికాలోని మేరీల్యాండ్‌కు చెందిన ఓ మాజీ మహిళా టీచర్‌కు 30 ఏళ్ల జైలుశిక్ష ఖరారైంది. ఓ టీనేజ్ విద్యార్థితో పలు మార్లు శృంగారంలో పాల్గొన్న కేసులో ఈ శిక్షను విధించారు. మెలిసా కర్టిస్ అనే 32 ఏళ్ల టీచర్‌కు థార్డ్ డిగ్రీ సెక్స్ అఫెన్స్ కింద శిక్ష వేశారు. శిక్షాకాలం పూర్తి అయిన తర్వాత కర్టిస్ కు మరిన్ని ఆంక్షలు విధించారు. కేవలం తన పిల్లలు తప్ప మైనర్లకు ఆమెను దూరంగా పెట్టాలని ఆదేశించారు. 8వ గ్రేడ్ విద్యార్థికిమద్యంతో పాటు మారిజోనా మత్తుపదార్థాన్ని ఇచ్చి..ఆ కుర్రాడితో టీచర్ శృంగారంలో పాల్గొన్నది. సుమారు 20సార్లు ఆమె శృంగారంలో పాల్గొన్నట్లు విచారణలో తేలింది. స్కూల్ టైం ముగిసిన తర్వాత స్పెషల్ క్లాసు పేరుతో ఇద్దరు మాత్రమే ఉండేవారని ప్రాసిక్యూటర్ తెలిపారు. అక్టోబర్ 2023లో ఈ కేసు విచారణ మొదలైంది.




**తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం హనుమకొండ, వరంగల్**

## జిల్లాల నూతన కార్యవర్గం ఎన్నిక

**విశ్వంభర, ఉమ్మడి వరంగల్ :** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ టి జి ఓ హనుమకొండ, వరంగల్ జిల్లా శాఖల నూతన కార్యవర్గ సభ్యులను గురువారం హనుమకొండ ఐడిఓసి ప్రాంగణంలోని టీజీవో భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి టీజీవో సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, టీజీ జాక్ సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సత్యనారాయణ సహా అధ్యక్షులు బి శ్యామ్ ఉపాధ్యక్షులు,ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ ఏ జగన్మోహన్రావు, కోశాధికారి ఎం ఉపేందర్ రెడ్డి, దీపా రెడ్డి, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రెండు జిల్లాల నూతన కమిటీల ఎన్నికలు నిర్వహించుటకు ఎన్నికల అధికారులుగా ఉపేందర్ రెడ్డి, ఈగ వెంకటేశ్వర్లు, హనుమకొండ జిల్లాకు మురళీధర్ రెడ్డి, నాగ నారాయణ,వరంగల్ జిల్లాకు వ్యవహరించారు ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటీలను వారు ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన రెండు జిల్లాల కమిటీ సభ్యులను రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సంఘ బలోపేతానికి అందరూ సభ్యులు కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**ఆర్ఎస్పీ పుట్టినరోజు సందర్భంగా**

## వ్యాస రచన పోటీలు



**విశ్వంభర, ఆమనగల్లు:** ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని జిల్లా బాలుర ఉన్నత పాఠశాలలో ఆర్ఎస్పీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రపంచంలో జరుగుతున్న శాంతి సాంకేతిక విప్లవం ఏమిటి ప్రజల జీవనోపాధి ఎలా ప్రభావితం చేస్తుంది. 2050 లో మీరు ఎలా జీవిస్తారు అనే అంశంపై పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పాండు, ఫౌండేషన్ సభ్యులు కొప్పు బాలరాజు, కుప్పు మహేష్, కొప్పు గిరి గుద్దటి అయోధ్య, గుద్దటి శ్రీకాంత్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

**చెకుముకి టాలెంట్ టెస్ట్**

## విజేతలకు బహుమతుల ప్రదానం



**విశ్వంభర, త్రిపురారం :** మండల కేంద్రంలోని స్థానిక లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. మండల ప్రైవేట్ స్కూల్ విభాగంలో లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కే.నికిత సి.హెచ్. శ్రీష , ఎం.కరుణాకర్ లు ప్రథమ స్థానాన్ని సాసాధించారు. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి రవికుమార్, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వై ప్రసాద్ పాల్గొని ఈ టాలెంట్ టెస్ట్ లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాన్ని అందించారు.

ఈ కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక జిల్లా ఉపాధ్యక్షులు కట్ల మధుసూదన్, పరీక్ష పరిశీలకులు కిరణ్ కుమార్, లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ కందిమల్ల దామోదర్ , ఉపాధ్యాయులు వీరవల్లి శ్రీనివాస్, ట్రూపాల్ రెడ్డి లు పాల్గొన్నారు.

## ఏపీలో ఎన్టీపీసీ రూ.1,87,000 కోట్ల పెట్టుబడి

**చంద్రబాబు సమక్షంలో ఒప్పందం**

**విశ్వంభర, అమరావతి:** ఏపీలో ఎన్టీపీసీ భారీ పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యంతో పునరుత్పాదక రంగంలో ప్రాజెక్టులు పెట్టేందుకు సిద్ధమైంది. రూ.1,87,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా వచ్చే 25 ఏళ్లలో రాష్ట్రానికి రూ.20,620 కోట్ల ఆదాయం రానుంది. 1.06లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ మేరకు ఎన్జీఈఎల్ ఎన్ఆర్ఈడీసీఏపీ మధ్య.. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు లోకేష్, గొట్టిపాటి రవి సమక్షంలో ఒప్పందం చేసుకున్నారు. ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీతో సత్ఫలితాలు ఉంటాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.



# ఇక జన్మలో రాజకీయాల గురించి మాట్లాడను

**○ నటుడు పోసాని సంచలన ప్రకటన**

**విశ్వంభర , హైదరాబాద్:** సినీ నటుడు పోసాని కృష్ణ మురళి జన్మలో ఇక రాజకీయాల గురించి మాట్లాడను అని సంచలన ప్రకటన చేశారు. గురువారం మీడియా సమావేశంలో ఆయన ఈ ప్రకటన చేశారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్ కల్యాణ్‌తోపాటు నారా లోకేశ్‌ను అసభ్యకరంగా దూషించారన్న అభియోగాలపై వైసీపీ నేతగా ఉన్న పోసానిపై సీఐడీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఏపీలో పలు స్టేషన్‌లోనూ ఆయనపై పలు కేసులు నమోదయ్యాయి. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడిని ఏకవచనంతో సంబోధిస్తూ తిరుమల కొండపై దోపిడీ చేయడానికి వచ్చారని పోసాని కృష్ణ మురళి అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమని టీడీపీ నేతలు మండిపడ్డారు.

పోసానిపై అనంతపురం, బాపట్ల, తిరుపతి జిల్లా పుత్తూరు, పల్నాడు జిల్లా నరసరావుపేట, చిత్తూరు జిల్లా యాదమరిలో పోలీసు స్టేషన్‌ల్లో ఫిర్యాదు అందాయి. ఈ క్రమంలో పోసాని మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఈ పక్రటన చేయడం గమనార్హం. తాను రాజకీయాల గురించి మాట్లాడుతున్నప్పుడు అందర్నీ విమర్శిస్తుంటానని, నాయకుల నీతి, నిజాయతీలు, నడవడి ఆధారంగానే వ్యాఖ్యలు చేస్తుంటానని అన్నారు. కానీ తాను మంచి నాయకుడిని విమర్శించలేదని పేర్కొన్నారు. ప్రధాని తనకు ఎప్పటి నుంచో తెలుసని, ఆయన జీవితంలో అవినీతి లేదని పేర్కొన్నారు.

తప్పులు చేసిన ప్రతి ఒక్కరిని విమర్శించా : మోదీ కింది స్థాయి నుంచి ఎదిగి దేశ ప్రధాని అయ్యారని, ఆయన ఎప్పుడు నిజాయతీగా మాట్లాడతారని పోసాని తెలిపారు. ఇన్నేళ్ల కాలంలో మోదీ కోట్ల రూపాయ ఆస్తులు కూడగట్టారని ఎవరైనా అన్నారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కూడా అలాంటి విమర్శలు చేయలేదని చెప్పారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ, ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్ ఇవా ఎవరినీ తాను విమర్శించలేదని పేర్కొన్నారు. ఏపీలో చంద్రబాబు, జగన్, ఎన్టీఆర్, రాజశేఖర్‌రెడ్డి ఇలా అందరినీ వారి గుణగణాలను సపోర్ట్ చేసినట్లు వ్యాఖ్యాంచారు. తప్పులు చేసిన ప్రతి ఒక్కరిని విమర్శించినట్లు చెప్పారు.

1983 నుంచే రాజకీయాలపై మాట్లాడుతున్నానని, ఒక పార్టీని సపోర్ట్ చేస్తూ మరో పార్టీని తిట్టను అని పోసాని కృష్ణ మురళి తెలిపారు. ఆ పార్టీల్లో ఉన్న వాళ్లు తప్పు చేస్తేనే తిట్టినట్లు చెప్పారు. ఇక తాను తన జీవితంలో రాజకీయాల గురించి మాట్లాడనని ఉద్ఘాటించారు. ఏ పార్టీని పొగడనని, మద్దతు తెలపనని అన్నారు. తాను ఈ వ్యాఖ్యలు చేస్తోంది కేసులు పెడుతున్నారని కాదని, 16 ఏళ్ల పిల్లల నుంచి 70 ఏళ్ల వయసు ఉన్న వారు అసభ్యంగా తిడుతున్నారని వాపోయారు. అయినా తాను నచ్చిందే చేస్తానని వ్యాఖ్యానించారు.

ఎక్కువగా పొగిడింది ఆయననే : ఏ పార్టీని పదవి కావాలని తాను అడగలేదని పోసాని కృష్ణ మురళి తెలిపారు. తాను ఎక్కువగా పొగిడింది చంద్రబాబునాయుడినేనని తెలిపారు. ఆయన ఓడిపోయిన తర్వాత జూబ్లీహిల్స్‌లోని ఆయన ఇంటికి వెళ్లి కలిశానని గుర్తు చేశారు. అప్పుడు 'శ్రావణ మాసం' మూవీ సమయంలో ఆయనకు 100 అడుగుల కటౌట్ కట్టించి ఆయన చేత్తోనే రిబ్బన్ కట్ చేయించినట్లు తెలిపారు. తనని, తన కుమారులను ఆయన దీవించారని చెప్పారు.



# బీఆర్ఎస్ మహాధర్నాకు అనుమతి

**వెయ్యి మందితో నిర్వహించుకోవచ్చు**

**ఉత్తర్వులు జారీ చేసిన హైకోర్టు**

**విశ్వంభర, హైదరాబాద్ :** మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ చేపట్టనున్న గిరిజన రైతు మహా ధర్నాకు హైకోర్టు అనుమతించింది. ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది హైకోర్టు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ధర్నా చేపట్టేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. వెయ్యి మందితో ధర్నా చేపట్టొచ్చని న్యాయస్థానం స్పష్టం చేసింది. అయితే బీఆర్ఎస్ మాత్రం 50 వేల మందితో మహా ధర్నా చేపడతామని మొదట ప్రకటించింది. ఇప్పుడు హైకోర్టు తీర్పుతో.. తక్కువ మందితోనే ధర్నా కార్యక్రమం నిర్వహించే అవకాశం ఉంది. మహబూబాబాద్‌లో గిరిజన రైతుల మహాధర్నాకు అనుమతి కోరుతూ బీఆర్ఎస్ పార్టీ పోలీసుల అనుమతి కోరింది. కానీ, పోలీసులు ఈ ధర్నాకు అనుమతి నిరాకరించారు. తొలుత పోలీసులు ఎలాంటి నిర్ణయం ప్రకటించకపోవడంతో.. బీఆర్ఎస్ ముఖ్యనేతలంతా జిల్లా ఎస్పీ కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా చేపట్టారు. మహా ధర్నాకు అనుతి ఇచ్చే వరకు కదిలేది లేదని ప్రకటించారు. చివరకు ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో.. హైకోర్టును ఆశ్రయించారు బీఆర్ఎస్ నేతలు. వాదనలు విన్న ధర్మాసనం.. బీఆర్ఎస్ మహా ధర్నాకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. బీఆర్ఎస్ ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. సీఎం రేవంత్‌పై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్ట్ చేసిన ఆయన.. ఇదేం పాలన అంటూ సీఎం రేవంత్‌పై ఘాటు విమర్శలు చేశారు.



ఖమ్మం మార్కెట్ లో ధర్నా..

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం మార్కెట్ లో ధర్నా చేపట్టనున్నారు. ఈ ధర్నాలో మాజీ మంత్రులు పువ్వాడ అజయ్, హరీశ్ రావు, గంగుల కమలాకర్, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నేతలు పాల్గొననున్నారు. గురువారం రాత్రికే ఖమ్మం చేరుకోనున్నారు. శుక్రవారం ఉదయం 7 గంటలకు పత్తి కొనుగోలు చేయాలంటూ ధర్నా చేపట్టనున్నారు.

# ముగిసిన తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ఎన్నికలు

**హోరాహోరీగా తలపడిన ఇరువర్గాలు**

**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ (టీవోఏ) ఎన్నికలు ముగిశాయి. ఎల్బీ స్టేడియంలోని ఒలింపిక్ భవన్ వేదికగా టీవోఏ కార్యవర్గ ఎన్నికలు గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగాయి. అధ్యక్ష పదవి కోసం రాష్ట ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్‌రెడ్డి, రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు చాముండేశ్వర్‌నాథ్ పోటీపడ్డారు. ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పదవుల కోసం ఎన్నిక జరుగుతుండగా.. మిగతా స్థానాలకు సభ్యుల ఎన్నిక లాంఛనం కానుంది. ప్రధాన కార్యదర్శి పదవి కోసం బాబురావు, మల్లారెడ్డి మధ్య పోటీ ఉండగా.. కోశాధికారి కోసం సతీష్ గౌడ్, ప్రదీప్ కుమార్ రేసులో ఉన్నారు. ఇదిలా ఉంటే టీవోఏ ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించాలన్న ఉద్దేశంతో ఉన్న జితేందర్రెడ్డి, చాముండేశ్వర్‌నాథ్ వర్గాలు.. తమ ప్రయత్నాలను చివరి వరకు కొనసాగించాయి. 68 మంది సభ్యులు ఉండగా.. 59 ఓట్లు పోలయ్యాయి. హైకోర్టు తీర్పు నేపథ్యంలో.. ఎన్నికల ఫలితాలు తర్వాత ప్రకటించనున్నారు.

## రేవంత్ కట్టే కప్పానికి రాహుల్ నోరు తెరవడం లేదు


*** మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఆరోపణ**
*** కొడంగల్ రైతులను మెప్పించలేని రేవంత్.. రాష్ట్ర ప్రజలను ఎలా మెప్పిస్తాడు..?**



**విశ్వంభర, మహబూబాబాద్ :** రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లోని లగచర్లలో గిరిజన కుటుంబాలపై ప్రభుత్వం చేయించిన దాడి రాహుల్ గాంధీకి కనిపించడం లేదా అని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి కట్టే కప్పానికి రాహుల్‌గాంధీ నోరు తెరవడం లేదన్నారు. లగచర్లలో గిరిజన రైతులపై జరిగిన దాడిని దేశ రాజధాని ఢిల్లీలో వివరించినా ఇప్పటివరకు ఈ ఘటనపై రాహుల్ గాంధీ నోరు మెదపకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు.గురువారం మానుకోట పట్టణంలోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. లగచర్లలో 300 కుటుంబాలపై అర్ధరాత్రి కరెంటు తీసేసి, పిల్లలు మహిళలు అని చూడకుండా విచక్షణారహితంగా ప్రవర్తించి పోలీసులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తే దానిపై రాహుల్ గాంధీ ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు.

గురువారం పట్టణంలో నిర్వహించే మహాధర్నా కార్యక్రమానికి శాంతి భద్రతల పేరుతో పోలీసులు అనుమతి నిరాకరించారన్నారు. కేటీఆర్ పర్యటనను అడ్డుకుంటామని, అతనిపై రాళ్ల దాడి చేస్తామని జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ గిరిజన ప్రజాప్రతినిధులు మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి బహిరంగంగా ప్రెస్ మీట్ పెట్టి చెప్పినా పోలీసులు వారిపై ఎందుకు కేసు నమోదు చేయలేదన్నారు. వెంటనే కాంగ్రెస్ చెందిన ముగ్గురు ప్రజాప్రతినిధులపై సుమోటో కేసు నమోదు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కొడంగల్ నుంచి రేవంత్ రెడ్డి పతనం ప్రారంభమైందని తెలిపారు. రానున్న రోజుల్లో లగచర్ల ఘటనను జాతీయ స్థాయిలో తీసుకెళ్లి ఉద్యమిస్తామని తెలిపారు. త్వరలోనే హైకోర్టు అనుమతితో పెద్ద ఎత్తున భారీ ధర్నా నిర్వహిస్తామని సత్యవతి రాథోడ్ తెలిపారు.

## ఏసీబీ వలలో ఐలాపూర్ కార్యదర్శి సచిన్



**విశ్వంభర, సంగారెడ్డి:** సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు నియోజకవర్గం అమీన్ పూర్ మున్సిపాలిటీలో ఓ అవినీతి జలగ ఏసీబీకి చిక్కింది.అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ఐలాపూర్ గ్రామంలో కోర్టు కేసు పరిధిలో ఉన్న వివాదాస్పద భూములు గతంలో ఈ భూముల్లో పేదలు ఇల్లు నిర్మించుకుంటే అధికారులు, గత పాలకులు కూల్చివేసిన విషయం తెలిసినదే. అమీన్పూర్ మండలం ఐలాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న సచిన్ ఓ ఇంటి నంబరు కెటాయింపులో మల్లేశ్ అనే వ్యక్తి వద్ద లంచం తీసుకున్న ఆధారాలతో ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు సంగారెడ్డి జిల్లా ఐలాపూర్ గ్రామ పంచాయతీ ఇటీవలే అమీన్ పూర్ మున్సిపాలిటీలో వీలినం అయ్యింది. అయితే అదే క్రమంలో ఐలాపూర్ గ్రామానికి చెందిన తలారి మల్లేశ్ అనే వ్యక్తి ఇంటి నంబరు కోసం కార్యదర్శి సచిన్ ను ఆశ్రయించాడు. ఇంటి నంబరు కోసం 25 వేలకు ఒప్పందం చేసుకున్న కార్యదర్శి సచిన్ తొలి విడతగా రూ.10 వేలు తీసుకున్నాడు. తర్వాత రూ.15 వేలకు లంచం తీసుకుంటుండగా ఫిర్యాదు దారుడు తలారి మల్లేశ్ తీసిన వీడియోల ఆధారంగా సెప్టెంబర్ నెలలో ఏసీబీకి ఫిర్యాదు చేశారు. మల్లేశ్ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు సచిన్ ను గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకు విచారించారు. సచిన్ పదవీకాలంలో ఐలాపూర్ లో ఇచ్చిన ఇంటి నంబర్ల జాబితాను సేకరించి విచారణ చేపట్టిన ఏసీబీ అధికారులు ఐలాపూర్ కార్యదర్శి అవినీతికి పాల్పడ్డ క్రమంలో సచిన్ ను అదుపులోకి తీసుకున్నారు.

## ఇది ప్రజాపాలన ఎలా అవుతుంది?

**పోలీసుల కవాతుపై మండిపడ్డ కేటీఆర్**



**విశ్వంభర, హైదరాబాద్ :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వేలాది మంది పోలీసులు నిర్వహించిన కవాతుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. మహబూబాబాద్‌లో ఇప్పుడు ఎన్నికలే లేవు.. మరి ఈ పోలీసుల లాంగ్ మార్చ్ ఏంటి..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ నిలదీశారు. అక్కడ గొడవలు ఏం జరగలేదు.. మరి పోలీసుల హెచ్చరికలు ఎందుకు..? అని ప్రశ్నించారు. అసలు మహబూబాబాద్ జిల్లా మానుకోటలో ఏం జరుగుతోంది..? అని ఆయన అడిగారు. శాంతియుతంగా సభ నిర్వహించుకుంటామంటే అవకాశం కూడా ఇవ్వని దుస్థితి ఎందుకు వచ్చింది..? ఇది ప్రజాపాలన ఎలా అవుతుంది..? ఇది ముమ్మాటికీ నిర్బంధ పాలన, నిరంకుశ పాలన, కంచెల పాలన, కక్షల పాలన, ఆంక్షల పాలన..మొత్తంగా రాక్షస పాలన అని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఖబర్దార్ రేవంత్.. ఇది తెలంగాణ. ఎంత అణచివేస్తే అంత తిరుగుబాటు వస్తుందని కేటీఆర్ హెచ్చరించారు. నేడు జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే గిరిజన రైతు ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించారు. అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. ఇతర మండలాల నుంచి జిల్లా కేంద్రంలోకి ఎవరు రాకుండా పోలీసులు బారికేడ్లు పెట్టి వాహనాలను ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు.



**అబద్ధాలను అందంగా అల్లటంలో**

## జగన్ ఆరితేరారు: మంత్రి గొట్టిపాటి

**విశ్వంభర, అమరావతి:** అబద్ధాలను అందంగా అల్లటంలో వైసీపీ అధినేత జగన్ ఆరితేరారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దుయ్యబట్టారు. విద్యుత్ రంగం గురించి జగన్ మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆయన విమర్శించారు. 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన ఆయనకు ట్రూప్ అప్ ఛార్జీల గురించి మాట్లాడే అర్హత ఉందా? అని ప్రశ్నించారు. రూ.18 వేల కోట్ల భారం ప్రజల మీద మోపారని జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. రూ.20 వేల కోట్ల ట్రూ అప్ ఛార్జీలను ప్రజలపై మోపాలని ఈఆర్సీకి ప్రతిపాదన పంపింది వైకాపా ప్రభుత్వమేనని మంత్రి తెలిపారు. జగన్ చేసిన పాపాలే.. ప్రజలను శాపాలుగా పీడిస్తున్నాయన్నారు. విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టేందుకు సీఎం చంద్రబాబు ప్రయత్నిస్తుంటే మద్దతు ఇవ్వాల్సింది పోయి.. ఆయనపై విమర్శలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్యాలెస్‌లో అబద్ధాలు చెప్పేందుకే ప్రెస్‌మీట్లు పెడితే.. ప్రజలు శాశ్వతంగా ప్యాలెస్‌కే పరిమితం చేస్తారని మంత్రి హితవు పలికారు.

**భోగాపురం ఎయిర్‌పోర్టుకు**

## అల్లూరి సీతారామరాజు పేరు



**విశ్వంభర, అమరావతి:** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు పేరు పెడుతూ శాసనసభలో ప్రతిపాదన చేశారు. పెట్టుబడులు మౌలిక సదుపాయాల కల్పనశాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి శాసనసభలో ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన చేశారు. గిరిజనుల పక్షాన పోరాటం చేసిన అల్లూరి బ్రిటీషర్లకు ముచ్చెమటలు పట్టించారన్నారు. చింతగొంది, కృష్ణదేవి పేట, రాజవొమ్మంగి పోలీసు స్టేషన్లపై దాడి చేసి బ్రిటీషర్ల గుండెలల్లో రైళ్లు పరిగెట్టించారని తెలిపారు. మన్యం వీరుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా ఆయన 125 జయంతిని పురస్కరించుకుని కాంస్య విగ్రహాన్ని ప్రధాని ఆవిష్కరించారని గుర్తు చేశారు. దేశం కోసం పోరాడిన వీరుడిని గుర్తుచేసుకోవడం అవసరమని వెల్లడించారు. గత ఐదేళ్ల పాటు భోగాపురం ఎయిర్ పోర్టును ఆలస్యం చేశారని మండిపడ్డారు. ఏజెన్సీలో పోరాటం చేసిన అల్లూరి సీతారామరాజు పేరును విమానశ్రాయనికి పెట్టాలని శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానిస్తోందని సీఎం తెలిపారు. ఆయన స్మారక మ్యూజియంను కూడా నిర్మించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. విప్లవ వీరుడి విగ్రహం పార్లమెంటులో కూడా ఉండాలని ఆకాంక్షించారు. అవసరమైతే ఒక తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అల్లూరి పేరు పెట్టే తీర్మానానికి శాసనసభ అమోదం తెలిపింది.

## తిరుమలలో అతిథిగృహాలకు సొంత పేర్లు వద్దు: ఈవో శ్యామలరావు

**విశ్వంభర, తిరుమల:** తిరుమలలో ఆధ్యాత్మిక శైలి లేకుండా భవనాలు నిర్మించారని తితిదే ఈవో శ్యామలరావు అన్నారు. చరిత్ర ఉట్టిపడేలా నిర్మాణాలు జరగలేదని అభిప్రాయపడ్డారు. తిరుమలలోని అతిథిగృహాలకు సొంత పేర్లు ఉండకూడదన్న ఈవో.. అతిథిగృహాలకు తితిదే సూచించిన పేర్లనే పెట్టాలని స్పష్టం చేశారు. నిబంధనలు పాటించని భవనాలపై చర్యలు తీసుకుంటామన్నారు. తితిదేలో పట్టణ ప్రణాళిక విభాగం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. తిరుమలలో 25 ఏళ్లకు సంబంధించి విజన్ డాక్యుమెంటరీ, భక్తులకు ఇబ్బందుల్లేకుండా మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తామన్నారు.



ఆర్మాక్స్ పాపులర్ నటీనటుల జాబితాలో

# టాప్‌లో సమంత, ప్రభాస్





ప్రముఖ ఆర్మాక్స్ మీడియా సంస్థ ప్రతినెల హీరో, హీరోయిన్లకు సంబంధించి టాప్ 10ర్యాలను వెల్లడిస్తోంది. అందులో భాగంగానే తాజాగా అక్టోబర్ నెలకు సంబంధించి మోస్ట్ పాపులర్ హీరో, హీరోయిన్ల జాబితాను ప్రకటించింది. హీరోల జాబితాలో ప్రభాస్ టాప్ స్థానంలో నిలవగా.. హీరోయిన్ల విభాగంలో సమంత మొదటి స్థానాన్ని దక్కించుకుంది. ప్రభాస్ ప్రస్తుతం వరుసగా తన సినిమాల అప్‌డేట్స్‌తో అభిమానులకు ఉత్సాహాన్ని పంచుతున్నారు. ప్రభాస్ నటించిన పలు ప్రాజెక్టులు విడుదలకు సిద్ధంగా ఉండడంతో రాబోయే నెలల్లో కూడా ఆయన టాప్ స్థానాన్ని కొనసాగిస్తారని అభిమానులు ఆశిస్తున్నారు. హీరోల జాబితాలో రెండో స్థానంలో కోలీవుడ్ హీరో విజయ్, మూడో స్థానంలో బాలీవుడ్ కింగ్ షారూఖ్ ఖాన్ ఉన్నారు. నాల్గో స్థానంలో ఎన్టీఆర్, ఐదో స్థానంలో అజిత్ కుమార్, ఆరో స్థానంలో అల్లు అర్జున్, ఏడో స్థానంలో మహేష్ బాబు, ఎనిమిదవ స్థానంలో సూర్య, తొమ్మిదో స్థానంలో రామ్ చరణ్, పదో స్థానంలో సల్మాన్ ఖాన్ ఉన్నారు. ఇక హీరోయిన్ల లిస్ట్‌లో గత నెలలో టాప్‌లో ఉన్న సమంత.. అక్టోబర్‌లోనూ అదే ప్లేస్‌లో నిలిచిన వరుసగా రెండు నెలల పాటు పాపులర్ హీరోయిన్‌గా కొనసాగుతూ రికార్డు సృష్టించారు. ఇటీవల సమంత సిటాడెల్: హనీబన్నీ వెబ్ సిరీస్ ప్రమోషన్స్‌తో బిజీగా ఉండడం, ఆ సిరీస్‌కు సంబంధించిన ఇంటర్వ్యూలు చేయడం, విషయాలను పంచుకోవడం సమంతకు ప్రజాదారణ తీసుకొచ్చాయి. రెండవ స్థానంలో అలియా భట్ నిలిచారు. ఆమె జిగ్రా చిత్రంలో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. టాప్ 3లో నయనతార ఉండగా.. నాల్గో స్థానంలో దీపికా పదుకొణె, ఐదో స్థానంలో త్రిష, ఆరో స్థానంలో కాజల్ అగర్వాల్, ఏడో స్థానంలో శ్రద్ధా కపూర్, ఎనిమిదవ స్థానంలో సాయిపల్లవి, తొమ్మిదో స్థానంలో రష్మిక, పదో స్థానంలో కత్రినా కైఫ్ ఉన్నారు.


హిరోయిన్‌ల జాబితాలో వరుసగా..

1) సమంత, 2) అలియా భట్, 3) నయనతార, 4) దీపికా పదుకొణె, 5) త్రిష, 6) కాజల్ అగర్వాల్, 7) శ్రద్ధా కపూర్, 8) సాయి పల్లవి, 9) రష్మిక, 10) కత్రినా కైఫ్ నిలిచారు.

హిరోల జాబితాలో

1) ప్రభాస్, 2) విజయ్, 3) షారుక్ ఖాన్, 4) ఎన్టీఆర్, 5) అజిత్ కుమార్, 6) అల్లు అర్జున్, 7) మహేశ్ బాబు, 8) సూర్య, 9) రామ్‌చరణ్, 10) సల్మాన్ ఖాన్ వరుస స్థానాలు దక్కించుకున్నారు.

## ఇరవై ఏళ్ల తర్వాత కొలాబరేట్ అయిన సూపర్ స్టార్స్



మలయాళ సినిమా చరిత్రను తిరగరాయడానికి సిద్ధంగా ఉన్న ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ సూపర్ స్టార్ మోహన్ లాల్ జ్యోతి ప్రజ్వలనతో అధికారికంగా ప్రారంభమైంది. మహేష్ నారాయణన్ దర్శకత్వం వహిస్తున్న ఈ మల్టీస్టారర్ చిత్రం రెండు దశాబ్దాల తర్వాత మమ్ముట్టి, మోహన్‌లాల్‌లను స్క్రీన్స్ పైకి తీసుకువచ్చింది. ఈ లెజెండ్స్‌తో పాటు ప్రముఖ స్టార్స్ ఫహద్ ఫాసిల్, కుంచాకో బోబన్, నయనతార తదితరులు ఉన్నారు, ఇది పాన్ ఇండియా మోస్ట్ ఎవైటెడ్ ప్రాజెక్ట్‌లలో ఒకటిగా నిలిచింది. మోహన్ లాల్ అంతకుముందే శ్రీలంక చేరుకున్నారు. ఇటీవల మమ్ముట్టి, కుంచాకో బోబన్ చేరడంతో, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం దాని నిర్మాణాన్ని ప్రారంభించింది. వేడుకలను సహ నిర్మాతలు సుభాష్ జార్జ్ మాన్యువల్ స్విచ్ ఆన్ చేయగా, సి.ఆర్.సలీం తొలి క్లాప్ ఇచ్చారు. మోహన్‌లాల్‌తో పాటు, రాజేష్ కృష్ణ, సలీం షార్జా, అనురా మథాయ్, తేజస్ థంపి దీప ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్నారు.

సహ నిర్మాతలు సి.ఆర్.సలీం, సుభాష్ జార్జ్ మాన్యుయెల్‌లతో కలిసి ఆంటో జోసెఫ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి మహేష్ నారాయణన్ కథ అందించారు. రాజేష్ కృష్ణ, సి.వి. సారథి ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు. రాంజీ పనికర్, రాజీవ్ మీనన్, డానిష్ హుస్సేన్, షాహీన్ సిద్ధిక్, సనల్ అమన్, రేవతి, దర్శన రాజేంద్రన్, సెరీన్ షిహాబ్, మద్రాస్ కేఫ్, పఠాన్ సినిమాలలో అలరించిన ఆర్టిస్ట్‌డైరెక్టర్ ప్రకాష్ బెలవాడి వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రముఖ బాలీవుడ్ సినిమాటోగ్రాఫర్ మనుష్ నందన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నుంచి

## స్పెషల్ గిఫ్ట్ అందుకున్న సాయిదుర్గ తేజ్



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నుంచి స్పెషల్ గిఫ్ట్ అందుకున్నారు హీరో సాయిదుర్గ తేజ్. ఇటీవల తనను కలిసిన సాయిదుర్గ తేజ్‌కు సావర తెగలు చేసిన పెయింటింగ్ ను అందించారు పవన్ కల్యాణ్. ఈ సందర్భంగా తీసుకున్న ఫొటోను సోషల్ మీడియా ద్వారా సాయిదుర్గ తేజ్ షేర్ చేశారు. సాయిదుర్గ తేజ్ స్పందిస్తూ.. మామయ్య పవన్ కల్యాణ్ దగ్గర నుంచి అందుకునే బ్లెస్సింగ్స్ తోపాటు ఆయన ఇచ్చే ప్రతి గిఫ్ట్ ఎంతో ప్రత్యేకమైనది. ఇప్పుడు నేను అందుకున్న ఆర్ట్ వర్క్స్ సావర ట్రైబ్ ఆర్టిస్ట్స్ తయారుచేసింది. ఏపీ లేపాక్షి షోరూం నుంచి ఈ పెయింటింగ్స్ తీసుకొచ్చారు. ఏపీలోని ఉత్తరాంధ్ర ఏజెన్సీకి చెందిన ఈ సావర ట్రైబ్ నేచురల్ కలర్స్ తో ఈ పెయింటింగ్స్ గీస్తారు. శతాబ్దాల చరిత్ర ఉన్న సావర తెగల వారి కళ అంతరించిపోతోంది. వీరి ఉనికిని కాపాడాలంటే మనమంతా సావర తెగలు తయారుచేసిన పెయింటింగ్స్, ఇతర అలంకరణ వస్తువులు కొనుగోలు చేసి ప్రోత్సహించాలి. పవన్ కల్యాణ్ ఎవరికైనా బహుమతిగా కొండపల్లి, ఏటి కొప్పాక బొమ్మలతో పాటు సావర తెగల పెయింటింగ్స్ ఇస్తారు. మనమూ ఆ కృషిని, స్ఫూర్తిని కొనసాగించాలి. లేపాక్షి షోరూం సైట్ ద్వారా ఆన్ లైన్ లోనూ ఈ కళాకృతులు కొనుగోలు చేసుకోవచ్చు. అని పేర్కొన్నారు.

# జీబ్రా పెద్ద విజయం సాధిస్తుంది

హీరో సత్యదేవ్



టాలెంటెడ్ హీరో సత్య దేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ హైలీ యాంటిసిపేటెడ్ మల్టీ స్టారర్ జీబ్రా. ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పద్మజ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్ఎన్ రెడ్డి, ఎస్ పద్మజ, బాల సుందరం, దినేష్‌సుందరం నిర్మిస్తున్నారు. ప్రియా భవానీ శంకర్, జెన్నిఫర్ పిషినాటో హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ హ్యూజ్ క్రియేట్ చేశాయి. జీబ్రా నవంబర్ 22న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రీరిలీజ్ ప్రెస్ మీట్‌లో హీరో సత్య దేవ్ మాట్లాడుతూ.. జీబ్రా వెరీ యూనిక్ ఎంటర్‌టైనర్. ఇందులో బ్యాంకర్ రోల్ ప్లే చేస్తున్నాను. నా గత సినిమాలకి భిన్నంగా వుండే పాత్ర. ఓ కామన్ మ్యాన్ గ్యాంగ్ స్టర్ వరల్డ్ లో పడే హార్డిల్స్ ని చాలా ఫన్ ఫుల్ గా డీల్ చేయడం జరిగింది. ఇందులో థ్రిల్లర్, ఫన్ ని చాలా ఎంజాయ్ చేస్తారు. థ్రిల్, కామెడీ అద్భుతంగా బ్లెండ్ అయ్యింది. సిట్యువేషల్ కామెడీ అద్భుతంగా వర్క్ అవుట్ అయ్యింది. మా ప్రీరిలీజ్ ఈవెంట్‌కి అన్నయ్య చిరంజీవి రావడంతో సినిమా మరో స్థాయికి వెళ్ళిందన్నారు. ఈ సినియాని తెలుగు తమిళ్ కన్నడ హిందీలో ఏకకాలంలో రిలీజ్ చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో తనను కొత్తగా చూస్తారన్నారు. ఈశ్వర్ రాసిన కథ ఆడియన్స్ అద్భుతంగా అలరిస్తుందన్నారు.

సినిమాని ఇంత గ్రాండ్ గా నిర్మించిన నిర్మాతలకు ఋణపడి వుంటాను. వారి విజన్ ని వందశాతం ఎచీవ్ చేశారు. డైరెక్టర్ ఈశ్వర్ కార్తిక్ గొప్ప దర్శకుడు అవుతాడు. ఇందులో సందేహం లేదు. టెర్రిఫిక్ గా సినిమా తీశాడు. సినిమా కోసం ఓ బ్యాంక్ సెట్ వేశాం. అందులో ప్రతిది డిటెయిలింగ్ గా వుంటుంది. జీబ్రాపై మాకు పూర్తి నమ్మకం వుంది. నవంబర్ 22న జీబ్రా సినిమాకి రండి. తప్పకుండా ఎంజాయ్ చేస్తారు' అన్నారు.

డైరెక్టర్ ఈశ్వర్ కార్తీక్ మాట్లాడుతూ.. ఫైనాన్సియల్ క్రైమ్ చుట్టూ నడిచే కథ ఇది. కొన్ని ట్రూ ఇన్సిడెంట్స్ బేస్ చేసుకొని ఈ కథ రాశాను. డిజిటల్ క్రైమ్ ని లైమ్ లో పెట్టి సినిమా చేయడం జరిగింది. ఇందులో బ్యాంకింగ్, గ్యాంగ్ స్టర్, మనీ లాండరింగ్ ఇలా మూడు వరల్డ్స్ వుంటాయి. సత్య, ధన చాలా అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. ప్రియా భావానీ శంకర్, సునీల్, సత్యరాజ్ ఈ పాత్రలనీ కథలో కీలకంగా వుంటాయి. ఇది మ్యూజికల్ క్రైమ్ స్టోరీ. ఇందులో ఏడు పాటలు ఉన్నాయి. కథకి మ్యూజిక్ చాలా ఇంపార్టెంట్. రవి బస్రూర్ బిజిఎం అద్భుతం చేశారు. మూడు వరల్డ్స్ కి మూడు డిఫరెంట్ లేయర్ మ్యూజిక్ ఉంటుంది. జీబ్రా ఆడియన్స్ కి కొత్త ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది' అన్నారు.

నిర్మాత ఎస్ ఎన్ రెడ్డి మాట్లాడుతూ.. జీబ్రా కంటెంట్ చాలా కొత్తగా వుంటుంది. యూత్ తో పాటు అందరికీ నచ్చుతుంది. ఆడియన్స్ ఖచ్చితంగా థియేటర్స్ లో వస్తారని నమ్మకం వుంది. కథని నమ్మి చేసిన సినిమా ఇది. సత్యదేవ్, డాలీ పోటీపడి నటించారు. ప్రతి సీన్ కొత్తగా వుంటుంది. ప్రేక్షకులు ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు' అన్నారు

నిర్మాత బాల సుందరం మాట్లాడుతూ.. దర్శకుడు ఈ కథ చెప్పినపుడే కేవలం హిట్ కాదు బ్లాక్ బస్టర్ ఫిల్మ్ అనే నమ్మకం వచ్చేస్తుంది. సినిమాలో సత్య, డాలీ అద్భుతంగా నటించారు. రవి బస్రూర్ మ్యూజిక్ నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్లింది. సినిమా మ్యూజికల్ ట్రీట్ గా వుంటుంది. ఈ సినిమా రైటింగ్, డైరెక్షన్ ని సెలబ్రేట్ చేసుకునేలా వుంటుంది' అన్నారు.

ఎడిటర్ అనిల్ మాట్లాడుతూ...డైరెక్టర్ ఈశ్వర్ తో త్రీ ఇయర్స్ జర్నీ. తను అద్భుతమైన స్క్రీన్ ప్లే రాశారు. రాసినప్పుడు కట్స్ ని పేపర్ పై రాసుకున్నాం. దానికి తగ్గట్టుగానే పర్ఫెక్ట్ గా షూట్ చేశాడు. సినిమా అద్భుతంగా వచ్చింది. అందరినీ ఎంటర్ టైన్ చేస్తుంది' అన్నారు.

## నవంబర్ 29న విడుదల కానున్న కోర్టు డ్రామా 'ఉద్వేగం'


కళా సృష్టి ఇంటర్నేషనల్, మణిదీప్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్లపై జి. శంకర్, ఎల్. మధు నిర్మించిన చిత్రం ఉద్వేగం. ఈ కోర్టు డ్రామాకు మహిపాల్ రెడ్డి దర్శకత్వం వహించారు. త్రిగున్ ప్రధాన పాత్ర పోషించిన ఈ చిత్రంలో దీప్సిక కథానాయికగా నటించగా శ్రీకాంత్ భరత్, సురేష్ నాయుడు, పరుచూరి గోపాలకృష్ణ, శివకృష్ణ, అంజలి తదితరులు కీలకపాత్రలు పోషించారు. అజయ్ సినిమాటోగ్రాఫర్ గా పని చేసిన

ఈ చిత్రానికి కార్తీక్ కొడగండ్ల సంగీతాన్ని అందించారు. 2021లో వచ్చిన పవన్ కళ్యాణ్ వకీల్ సాబ్ తర్వాత కోర్టు నేపథ్యంలో వస్తున్న సినిమా ఇదే కావడం విశేషం. అలాగే త్రిగున్‌కి ఇది 25వ సినిమా కావడం మరో విశేషం.

ప్రచార చిత్రాలతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన 'ఉద్వేగం'పై మంచి అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా కోర్టు డ్రామాలను ఇష్టపడే వారు, ఈ సినిమా కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నారు. అయితే ఈ సినిమా ఒక వారం ఆలస్యంగా థియేటర్లలో అడుగు పెట్టనుంది. నవంబర్ 22న విడుదల కావాల్సిన ఈ చిత్రాన్ని, సాంకేతిక కారణాల వల్ల నవంబర్ 29న విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఈ మేరకు తాజాగా ప్రెస్ మీట్ ను నిర్వహించారు.

ఈ సందర్భంగా నిర్మాతలు శంకర్, మధు మాట్లాడుతూ.. "మా ఉద్వేగం సినిమా నవంబర్ 22న రావాల్సి ఉంది. కానీ కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఒక వారం ఆలస్యంగా విడుదల చేస్తున్నాం. నవంబర్ 29న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కాబోతుంది. తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక థియేటర్లలో విడుదల చేయబోతున్నాం. అలాగే కర్ణాటకతో పాటు, రెస్టాఫ్ ఇండియా, ఓవర్సీస్ లోనూ భారీగా విడుదల చేయనున్నాం. ఈ వారం రోజులు ప్రమోషన్స్ లోనూ దూకుడు ప్రదర్శించబోతున్నాం. సినిమాని వీలైనంత ఎక్కువ మంది ప్రేక్షకులకు చేరువ చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాము. మా సినిమా కోసం ఎదురు చూస్తున్న ప్రేక్షకులను వారం ఆలస్యంగా వస్తూ కాస్త నిరాశ కలిగించినా, కంటెంట్ పరంగా పూర్తి స్థాయిలో మెప్పిస్తాం. నవంబర్ 29న పక్కా సినిమాని విడుదల చేస్తాం. పక్కా హిట్ కొడతాం." అన్నారు.

దర్శకుడు మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. "మీతో పాటు మేము కూడా నవంబర్ 22 కోసం ఎంతగానో ఎదురుచూశాం. కానీ సాంకేతిక కారణాల వల్ల చివరి నిమిషంలో సినిమాని వాయిదా వేయాల్సి వచ్చింది. నిజానికి సమస్య చాలా చిన్నదే. కానీ కాస్త ఆలస్యంగా వచ్చినా, పర్ఫెక్ట్ అవుట్ పుట్ ఇవ్వాలన్న ఉద్దేశంతోనే వాయిదా వేయాలని నిర్ణయం తీసుకున్నాం. వారం ఆలస్యంగా వచ్చినా, సినిమా మీ అందరినీ ఖచ్చితంగా అలరిస్తుంది. నవంబర్ 29న థియేటర్లకు వచ్చి మమ్మల్ని ఆశీర్వదించండి." అన్నారు.




నటీనటులు: త్రిగున్, దీప్సిక, శ్రీకాంత్ భరత్, సురేష్ నాయుడు, పరుచూరి గోపాలకృష్ణ, శివ కృష్ణ, అంజలి తదితరులు

## పాలకొల్లులో 'భైరవం' క్యూట్ లవ్ సాంగ్ షూట్



బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ మోస్ట్ ఎవైటెడ్ క్రేజీ ప్రాజెక్ట్ 'భైరవం'. విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌పై కేకే రాధామోహన్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గదా సమర్పిస్తున్నారు.

ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా మేకర్స్ పాలకొల్లు లో సాంగ్ షూటింగ్ మొదలుపెట్టారు. హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, హీరోయిన్ అదితి శంకర్ పై క్యూట్ లవ్ సాంగ్‌ని చిత్రీకరిస్తున్నారు. విజయ్ పోలాకి మాస్టర్ ఈ సాంగ్ కి కొరియోగ్రఫీ చేస్తున్నారు. శ్రీ చరణ్ పాకాల చార్ట్ బస్టర్ ట్యూన్‌ని కంపోజ్ చేశారు. మేకర్స్ షేర్ చేసి స్టిల్స్ లో హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ లుంగీ, షేడ్స్ తో రగ్గడ్ అండ్ మ్యాసీ అవాతర్‌లో, హీరోయిన్ అదితి శంకర్ పల్లెటూరి అమ్మాయిగా ఆకట్టుకున్నారు.

ఇప్పటికే విడుదల లీడ్ యాక్టర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్స్ స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఈ మూవీలో అదితి శంకర్, దివ్యా పిళ్లై, ఆనంది హీరోయిన్స్ గా నటిస్తున్నారు.

ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ హరి కే వేదాంతం, సంగీతం శ్రీ చరణ్ పాకాల. ఛోటా కె ప్రసాద్ ఎడిటింగ్, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్. సత్యర్షి, తూమ్ వెంకట్ డైలాగ్స్ రాస్తున్నారు.

సూపర్ స్టార్ మహేష్ బాబు వాయిస్‌తో

## అదరగొట్టిన 'ముఫాసా' ఫైనల్ తెలుగు ట్రైలర్



భారీ జెంకిన్స్ డైరెక్ట్ చేస్తున్న మోస్ట్ ఎవైటెడ్ విజువల్ వండర్ ముఫాసా: ది లయన్ కింగ్ డిసెంబర్ 20, 2024న భారతదేశంలో ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు భాషలలో విడుదల కానుంది.

అల్టిమేట్ జింగిల్ కింగ్ 'ముఫాసా: ది లయన్ కింగ్' లెగసిని గొప్పగా సెలబ్రేట్ చేసుకోవడానికి సమయం ఆసన్నమైంది. 2019లో లైవ్‌యాక్షన్ ది లయన్ కింగ్ బ్లాక్ బస్టర్ విజయాన్ని కొనసాగిస్తూ, విజువల్‌గా అద్భుతమైన లైవ్ యాక్షన్ ముఫాసా: ది లయన్ కింగ్ 20 డిసెంబర్ 2024న విడుదలకు సిద్ధంగా ఉంది.

'ముఫాసా'కి సూపర్ స్టార్ మహేష్ బాబు వాయిస్ ఇస్తున్నారు.ఈ రోజు తెలుగు ఫైనల్ ట్రైలర్ రిలీజ్ చేశారు. సూపర్ స్టార్ మహేష్ బాబు వాయిస్ ఓవర్ తో ట్రైలర్ అదిరిపోయింది. విజువల్ వండర్ అనిపించిన ఈ ట్రైలర్ లో మహేష్ బాబు వాయిస్ బిగ్గెస్ట్ సెలబ్రేషన్ గా నిలిచింది. 'ముఫాసా' పాత్రకు మహేష్ బాబు చెప్పిన డైలాగ్ వైరల్ గా మారాయి. అభిమానులని విశేషంగా అలరించాయి.

టాకా పాత్రకు సత్యదేవ్ వాయిస్ ఇచ్చారు, టిమోన్ అండ్ పుంబాగా అలీ, బ్రహ్మానందం డైలాగ్స్ ఆకట్టుకున్నాయి. డిసెంబర్ 20న ప్రేక్షకులు ముందురాబోతున్న ఈ మూవీ లేటెస్ట్ ట్రైలర్ సినిమాపై మరింతగా అంచనాలు పెంచింది.

## మిసెస్ ఆసియా ఇంటర్నేషనల్ 2024లో రన్నర్‌గా నిలిచిన రత్న మెహెరా




**విశ్వంభర, హైదరాబాద్** : ప్రతిష్టాత్మక మిసెస్ ఆసియా ఇంటర్నేషనల్ 2024 పోటీలో రత్నా మెహెరా భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించారు. ఈ అంతర్జాతీయ వేదికపై మూడు టైటిళ్లను గెలుచుకోవడం ద్వారా దేశానికి గర్వకారణంగా నిలిచారు.

చైనా, జపాన్, కొరియా, సింగపూర్, మలేషియా, థాయిలాండ్, వియత్నాం, తైవాన్‌లతో సహా వివిధ ఆసియా దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 18 మంది పోటీదారులు 2024 నవంబర్ 13 నుంచి 19 వరకు థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోటి పడ్డారు.

ఈ పోటీలో స్వీయపరిచయం, జాతీయ దుస్తులు, ప్రతిభ ప్రదర్శన, ప్రశ్నజవాబు విభాగాలు, బహుళ ర్యాంప్ వాక్‌లు, మరిన్నింటితో సహా అనేక రౌండ్‌లు కొనసాగాయి. ఈ రౌండ్‌ల సమయంలో పోటీదారులను గౌరవనీయమైన జ్యూరీ వివిధ పారామితులలో కఠినంగా అంచనా వేసింది.

నేషనల్ కాస్ట్యూమ్ రౌండ్ సమయంలో, రత్న మెహెరా భారతదేశం యొక్క ఆత్మను చక్కదనం గర్వంతో మూర్తీభవించారు. నెమళ్లు, పులుల యొక్క చిత్రణలతో అలంకరించబడిన చీరను ధరించి, ఆమె భారతదేశం యొక్క గొప్పతనాన్ని చాటారు. నెమలి భారతదేశం జాతీయ పక్షి. ఇది దయ మరియు చైతన్యానికి ప్రతీక. పులి భారతీయ ఆత్మ, గుండె వద్ద బలం స్థితిస్థాపకతగుణాలను సూచిస్తుందని మెహెరా తెలిపారు. ఆమె నెమలి ఈకలతో కూడిన కిరీటం భారతదేశ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిధ్వనింపజేసింది. సాంప్రదాయ ఆభరణాలతో రూపాన్ని పూర్తి చేస్తూ, ఆమె భారతీయ స్త్రీ తత్వం యొక్క కాలాతీత అందం మరియు బలాన్ని ప్రసరింపజేసింది. తన వస్త్రధారణ వలె వైవిధ్యమైన రంగురంగుల దేశాన్ని జరుపుకుంది.

నవంబర్ 19న జరిగిన గ్రాండ్ ఫినాలేలో, రత్న మెహెరా మూడు ప్రతిష్టాత్మక టైటిల్స్‌తో కిరీటాన్ని పొందారు. మిసెస్ ఆసియా ఇంటర్నేషనల్ రన్నర్‌అప్, మిసెస్ ఎలిగాన్స్ ఆసియా ఇంటర్నేషనల్, మిసెస్ పాపులారిటీ ఆసియా ఇంటర్నేషనల్ కిరిటాలను దక్కించుకున్నారు. ఆమె అద్భుతమైన విజయాలు ప్రపంచ వేదికపై భారతదేశానికి ఎనలేని గర్వాన్ని తెచ్చిపెట్టాయి.

మెహెరా గతంలో మిసెస్ ఇండియా తెలంగాణ 2023 రన్నరప్ క్రౌన్‌ను గెలుచుకుంది. మిసెస్ ఇండియా 2024 విజేత కిరీటాన్ని పొందడం ద్వారా మరింత గొప్ప విజయాన్ని సాధించింది. ఆమె అద్భుతమైన ప్రయాణం భారతదేశానికి ప్రాతినిధ్యం వహించాలనే ఆమె అంకితభావం, కృషి,అభిరుచిని హైలైట్ చేస్తుంది.

ప్రతిష్టాత్మక వేదికలపై తన కృతజ్ఞతలు తెలియజేస్తూ మెహెరా ఇలా అన్నారు... "ఇలాంటి గౌరవనీయమైన వేదికపై నా దేశానికి ప్రాతినిధ్యం వహించడం గౌరవంగా ఉంది. ఈ టైటిళ్లను గెలవడం ఈ ప్రయాణంలో నాకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరి కృషి, పట్టుదల, మద్దతుకు నిదర్శనం" అని అన్నారు.

# సమాచార హక్కు... ఏదీ దిక్కు?




(మొదటి పేజీ తరువాయి)
ప్రజలు దీన్ని ఆశ్రయిస్తున్నారు.''అవినీతి, అవకతవకలను ఈ చట్టం వెలుగులోకి తీసుకొచ్చి,అధికారంలో ఉన్న వారిని జవాబుదారీతనానికి బాధ్యులను చేయడంలోనూ ఇది తోడ్పడాలని గొప్ప లక్ష్యంతో తీసుకువచ్చిన ఈ చట్టం ప్రభుత్వాలు, అధికారుల నిర్లక్ష్యం వల్ల నీరుగారిపోతుంది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన చట్టమని నిర్లక్ష్యం చేస్తుంటే.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ యంత్రాంగం సవరణలతో సహ చట్టానికి తూట్లు పొడిచే ప్రయత్నం చేసింది. చట్టం తీసుకొచ్చిన పార్టీ ఏలుబడిలోనే ఉన్న ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం కూడాసమాచార కమిషనర్ల నియామకాల్లో జాప్యం చేస్తుంది. అధికారులు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకొని సంవత్సరాలు గడుస్తున్నా దరఖాస్తు దారులకు సమాచారం ఇవ్వకుండా అధికారులు కార్యాలయాల చుట్టూ తిప్పుకొంటున్నారు. అమలు చేయాల్సిన అధికార యంత్రాంగం సమాచార కమిషన్ చట్టాన్ని చట్టబండలు చేయడానికి ప్రయత్నిస్తోంది. పెండింగ్ దరఖాస్తులు, అప్పీళ్లు, ఫిర్యాదులతో సామాన్యుడికి సమాచారం అందడం గగనంగా మారింది. మరోపక్క సమాచార కమిషన్ ఉదాసీన వైఖరి వల్ల చట్ట స్ఫూర్తికి భంగం వాటిల్లుతోంది.

## తెలంగాణ ఏర్పడ్డాక కమిషన్ ఏర్పాటులో
# అంతులేని జాప్యం

తెలంగాణ ఆవిర్భావం నుంచి గత కేసీఆర్ పాలనలో సమాచార హక్కు చట్టం అమలుపై మీనమేషాలు లెక్కించారు. అంతులేని నిర్లక్ష్యాన్ని గత సర్కారు ప్రదర్శించింది. సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసే కమిషన్‌నియామకంలోనే పాలకులు తాత్సారం చేశారు.2014వ సంవత్సరంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినా, ఏడాది దాకా సమాచార హక్కు చట్టం కమిషన్ ఏర్పాటే చేయలేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2017 సెప్టెంబరు 13న తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్‌ను ఏర్పాటు చేసింది. 2017వ సంవత్సరం సెప్టెంబరులో అప్పటి కేసీఆర్ సర్కారు ఇద్దరు కమిషనర్లతోనే కమిషన్ ను ఏర్పాటు చేసింది. ఆ తర్వాత మూడేళ్లకు మరో అయిదుగురు కమిషనర్లను నియమించినా ప్రధాన సమాచార కమిషనర్ పదవి విరమణ చేయడంతో ఆ పోస్టును చాలా రోజులు ఖాళీగానే ఉంచారు. గత కమిషన్ పరిష్కరించిన కేసుల సంఖ్య మాత్రం నామమాత్రంగానే ఉంది, జరిమానాలు వేశారు తప్ప ఒక్క కేసులో కూడా క్రమశిక్షణ చర్యలు తీసుకోలేదు. కమిషన్ ఏర్పడిన ఈ ఐదేండ్లలో వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో రాష్ట్రస్థాయిలో సమాచార కమిషన్ ఒక్క సమీక్ష సమావేశం కూడా నిర్వహించలేదు. చట్టం అమలుకు సంబంధించి కమిషన్ ఏటా వార్షిక నివేదిక విడుదల చేయాల్సి ఉంటుంది. ఇందులో మొత్తం కేసులు, పరిష్కరించినవి ,పెండింగ్ లో ఉన్నవి, జరిమానాలు విధించినవి, క్రమశిక్షణ చర్యలు తీసుకున్న విషయాలను ప్రస్తావించాలి. కానీ కమిషన్ ఏర్పడిన ఆ ఐదేండ్లలో ఒక్కసారి కూడా వార్షిక నివేదికను విడుదల చేయలేదు.దీంతో వేలాది అప్పీళ్లు, ఫిర్యాదులు విచారణకు నోచుకోలేదు. కమిషన్ ఖాళీ అయిన ప్రతీసారి ఆర్టీఐ కమిషనర్ల నియామకంలో పాలకులు తీవ్ర జాప్యం చేస్తూనే ఉన్నారు.

# సామాన్యులకు అందని అధికారిక సమాచారం

సామాన్యులు సమాచారం కోసం దరఖాస్తు చేసినా వారికి అధికారిక సమాచారం అందని ద్రాక్షగానే మిగిలింది. ఆర్టీఐ దరఖాస్తు చేసిన 30రోజుల్లోగా సమాచారం ఇవ్వాలి. స్వేచ్ఛకు సంబంధించిన దరఖాస్తు అయితే 48 గంటల్లోనే అందించాలి అని చట్టం చెబుతున్నా, దీన్ని అమలు పర్చే వారు లేరు. అధికారులను అడిగితే సమాచారం ఇవ్వరు, అంత...అంతా రహస్యమే...కమిషన్ కు సమాచారంపై అప్పీలు చేసినా, ఫిర్యాదు చేసినా వాటిని విచారించే కమిషనే లేదు. దీనికి తోడు కమిషన్ ఉన్నపుడు కూడా సమీక్షా సమావేశాలు సరిగా నిర్వహించలేదు. ఏటా కమిషన్ పనితీరుపై, సమాచార హక్కు చట్టం అమలు గురించి వార్షిక నివేదికలను విడుదల చేయాల్సి ఉండగా 2014వ సంవత్సరంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విడుదల చేసిన వార్షిక నివేదిక తప్ప ఎప్పుడూ విడుదల చేయలేదు. అంటే సమాచార హక్కు చట్టంపై తెలంగాణ పాలకులకు చిత్తశుద్ధి లేదని విదితమవుతుంది.

## కమిషనర్ల భర్తీ ఎప్పుడు?

తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ ఖాళీ అయింది. ప్రజలకు సమాచారాన్ని అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన తెలంగాణ సమాచార కమిషన్ లో చీఫ్ ఇన్‌ఫర్మేషన్ కమిషనర్‌తో సహా ఆరుగురు సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించాల్సి ఉండగా ప్రస్తుతం కమిషన్ ఖాళీగా ఉంది. గత కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో సమాచార హక్కు చట్టం కమిషనర్ల నియామకం చేయలేదు. తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన కమీషనర్ 2020 ఆగస్టు 24వతేదీన పదవీ విరమణ చేశారు. మిగిలిన ఐదుగురు కమీషనర్లు కూడా 2023 ఫిబ్రవరి 24వతేదీన పదవీ విరమణ చేయడంతో గత 21 నెలల నుంచి కమిషన్ ఖాళీగా ఉంది. కమిషన్ లేక పోవడడం వేలాది అప్పీళ్లు పరిష్కారానికి నోచుకోలేదు. సమాచార హక్కు కమీషనర్లు లేకపోవడంతో దాదాపు 15 వేల అప్పీళ్లు కమిషన్ కార్యాలయంలో పెండింగులో ఉన్నాయి. అదీకాక కమీషనర్లు లేనందున ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు సమాచారం కోసం వచ్చిన దరఖాస్తులను పెద్దగా పట్టించుకోవడం లేదు. కమిషన్ లేని సమాచార హక్కు చట్టం కార్యాలయంలో కేవలం కొందరు అధికారులు మాత్రమే నామమాత్రంగా పనిచేస్తున్నారు. వచ్చిన అప్పీళ్లు, ఫిర్యాదులను స్వీకరించడం తప్ప వీటిని పరిష్కరించాలంటే కమిషన్ నియామకం కోసం ఎదురుచూస్తున్నారు. కార్యదర్శి పోస్టులోనూ ఇన్‌చార్జి అధికారే కొనసాగుతున్నారు.

## సమాచారహక్కును నీరుగార్చే ప్రయత్నం చేసిన బీఆర్ఎస్ సర్కారు

గత ప్రభుత్వం 2021 అక్టోబర్‌లో విడుదల చేసిన మెమో నంబర్ 3476 ప్రకారం సహ చట్టం కింద ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చిన దరఖాస్తులకు సమాచారం ఇవ్వాలంటే సదరు ప్రజా సమాచార అధికారి వారి ప్రభుత్వ విభాగానికి సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి లేదా ముఖ్య కార్యదర్శి అనుమతి తప్పనిసరి అని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీనిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. హైకోర్టు ఆ ఉత్తర్వులను నిలిపివేసింది. దీనిపై ఉన్నత న్యాయస్థానం వివరణ కోరడంతో ప్రభుత్వం ఆ ఉత్తర్వులను రద్దు చేసి వాటి స్థానంలో నవంబర్12 న అంతర్గత ఆదేశాలను జారీ చేసింది. దీని ప్రకారం కోరిన సమాచారం తన వద్ద పూర్తిగా లేదని ప్రజా సమాచార అధికారి భావిస్తే ఉన్నతాధికారుల సహకారం తీసుకోవాలని ప్రభుత్వం పేర్కొంది. ఈ రెండు ఉత్తర్వుల్లో కొన్ని పదాలు మారినప్పటికీ ప్రభుత్వ లక్ష్యం మాత్రం ఒకటే అన్నది స్పష్టమవుతున్నది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా ప్రజల నుంచి పన్నుల రూపంలో వసూలు చేసిన ఆర్థిక వనరులను, నిధుల వివరాలను పబ్లిక్ డొమైన్ లో అప్‌లోడ్ చేయాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వం సర్కారు జీవోలను దాచి పారదర్శకతకు తిలోదకాలు ఇచ్చింది. అలాగే సమాచార హక్కు చట్టం నిబంధనల ప్రకారం ప్రతి రాష్ట్ర సమాచార కమిషన్‌లో11 నుంచి-12 మంది సమాచార కమిషనర్లు పనిచేయాలి. కానీ గత ప్రభుత్వం మన రాష్ట్ర కమిషన్ లో ప్రస్తుతం కేవలం ఆరుగురు సమాచార కమిషనర్లు మాత్రమే నియమించింది. మిగతా కమిషనర్లలను నియమించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తి చూపలేదు.

## స్వచ్ఛంద సమాచార వెల్లడి ఎక్కడ?

సమాచార హక్కు చట్టంలో సెక్షన్ 4(1)బి చట్టానికి గుండెకాయ వంటిది. ఇందులో 17 అంశాలు ఉన్నాయి. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలోని అధికారుల వివరాలు వారి విధులు, నిర్వర్తించాల్సిన బాధ్యతలు, ఆ కార్యాలయానికి వస్తున్న నిధులు, వాటి ఖర్చు వివరాలు వీటన్నిటిని సంబంధిత ప్రభుత్వ యంత్రాంగమే స్వచ్ఛందంగా ప్రజలకు తెలియజేయాలనేది నిబంధన. రాష్ట్రంలో దాఖలవుతున్న దరఖాస్తులు 60 శాతం ఈ సెక్షన్ పరిధిలో సమాచారం కోరుతూ వస్తున్నవే. కానీ చాలా ప్రభుత్వ కార్యాలయాల్లో అయిదారేండ్ల కిందటి పాత సమాచారాన్ని ఇంకా కొనసాగిస్తున్నాయి. ఈ విషయంపై ప్రభుత్వ శాఖలను ప్రశ్నించాల్సిన సమాచార కమిషన్ ప్రేక్షక పాత్ర పోషిస్తున్నది. ప్రజా సమాచార అధికారుల నిర్లక్ష్యం వల్ల తమ కార్యాలయ సమాచారాన్ని సరైన విధంగా డిజిటలైజ్ చేయలేకపోతున్నారు. అన్ని ప్రభుత్వ విభాగాలు తమ బడ్జెట్‌లో ఒక శాతాన్ని డిజిటలైజేషన్‌తో పాటు, సమాచారం మెరుగ్గా నిర్వహించడానికి వ్యయం చేయాలని మార్గదర్శకాలు ఉన్నప్పటికీ దాన్నెవరూ పట్టించుకోవడం లేదు. జాగృత జన వాహిని పిడికిలి బిగించకుంటే సమాచార హక్కుకు గ్రహణం తథ్యం.

## అధికారిక వెబ్‌సైట్‌లో సమాచారం ఏది?


ప్రభుత్వ శాఖలు తమ సమాచారాన్ని ఎప్పటికప్పుడు అధికారిక వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 4(1) (బి) చెబుతోంది. కాని ఈ చట్టాన్ని తెలంగాణలో ఏ ప్రభుత్వ శాఖ అమలు చేయడం లేదు. ఈ చట్టం అమలుపై తెలంగాణ పాలకు-లకు ఉన్న శ్రద్ధ ఏపాటిదో విదితమవుతోంది.

## ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ పిల్ దాఖలు

సమాచార హక్కు చట్టం ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని ప్రధాన కమీషనర్, కమీషనర్ల నియామకం చేయాలని కోరుతూ ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ స్వచ్ఛంద సంస్థ గత ఏడాది హైకోర్టులో పిల్ వేసింది. ఆ సందర్భంగా 'రాష్ట్ర సమాచార కమిషన్‌లో ఒక్కరంటే ఒక్క కమిషనర్ కూడా లేరా? ఒక్క కమిషనర్ కూడా లేకుంటే అప్పీళ్లను సిబ్బంది విచారిస్తారా? కమిషన్ లేకుండా విచారణ ఎలా సాగుతుందని ప్రశ్నించారు.ఇలాగైతే సమాచార హక్కు చట్టం చేసి ఏం ప్రయోజనం? కౌంటర్లు అక్కర్లేదు..ఎప్పుడు నియమిస్తారో చెప్పండి?'. పిల్ విచారణ సందర్భంగా హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ పిల్ పై నాటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ అఫిడవిట్ దాఖలు చేస్తూ ప్రధాన కమీషనర్, కమీషనర్ల నియామకం గురించి దరఖాస్తులు కోరామని తొందరలోనే నియామకం జరుగుతుందని హైకోర్టుకు తెలిపారు. కాని ఇంతవరకు కమిషన్ నియామకానికి చర్యలు తీసుకోలేదు.

## రేవంత్ సర్కారు నిర్ణయం కోసం ఎదురుచూపు

ఈ ఏడాది జూన్ 12న ప్రభుత్వం మరోసారి నోటిఫికేషన్ ఇచ్చి.. జూన్ 29వ తేదీని ఆఖరు తేదీగా ప్రకటించింది. గతంలో దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ఇది జరిగి నాలుగు నెలలు దాటుతున్నా.. ఇప్పటివరకూ దరఖాస్తుల పరిశీలనే జరగలేదు. తెలంగాణ కొత్త ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన నియామక కమిటీ సమావేశమై సమాచార హక్కు చట్టం కమిషన్ ను నియమించాల్సి ఉంది. కొత్త కమిషన్ నియామకం విషయంలో రేవంత్ సర్కారు నిర్ణయం తీసుకుంటుందని తెలంగాణ ఆర్టీఐ యాక్టివిస్టులు ఆశగా ఎదురు చూస్తున్నారు. సీఎం ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ ను సంప్రదించి వీరిని ఎంపిక చేయాలి. ఎంపిక చేసిన పేర్లను గవర్నర్‌కు సిఫార్సు చేయాలి. అప్పుడు గవర్నర్ ఆ జాబితాకు ఆమోదం తెలిపితే తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేస్తుంది. కొత్తగా నియమించనున్న కమిషన్ పదవీ కాలం మూడేళ్లపాటు ఉంటుంది.




## తమిళనాడు,మహారాష్ట్ర, కేరళ కమిషన్ల పనితీరు ఆదర్శం

కమిషన్ ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉన్నతాశయంతో మహారాష్ట్రలో ఆర్టీఐ కమిషన్ 8 ప్రాంతాల్లో ప్రత్యేక బెంచ్ లను ఏర్పాటు చేసింది. తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో ఆర్టీఐకు వచ్చిన అప్పీళ్లలో అధికారుల నిర్లక్ష్యంపై అక్కడి కమిషన్ భారీగా జరిమానాలు విధిస్తూ కొరడా ఝుళిపిస్తుండగా తెలంగాణలో మాత్రం ఈ చట్టం అసలు అమలుకే నోచుకోవడం లేదు. దీంతో ఆర్టీఐ యాక్టివిస్టులు తెలంగాణ సర్కారు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com